ప్రజాపక్షం 7th ANNIVERSARY 22nd October, 2025

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం


PRAJAPAKSHAM ★★★★

'కన్నడ'పై కేంద్రానికి నిర్లక్ష్యం 05

నవ బిహార్ నిర్మాణం : మహాఘట్‌బంధన్ సంకల్పం 06

అజారుద్దీన్ మంత్రి పదవితో కాంగ్రెస్ విజయం సాధిస్తుందా? 06

సంపుటి 08, సంచిక: 331 | ఆదివారం | 02-11-2025 | ఖమ్మం    Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar    పేజీలు: 12+8 | వెల రూ. 5.00



## బోరబండ చౌరస్తాకు పిజెఆర్ పేరు

- బిల్లా-రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారు
- తాడూబొంగరం లేని బిజెపి జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి చేస్తదట
- పిజెఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బిజెపి, బిఆర్ఎస్, ఎందుకు సహకరించలేదు?
- ఎమ్మెల్యేలు చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిందే కెసిఆర్
- బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లో కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శలు

ప్రజాపక్షం/హైదరాబాద్

కారు షెడ్డుకు పోయిందని, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అజారుద్దీన్‌ను మంత్రి చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని అన్నారు. పిజెఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బిజెపి, బిఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బిఆర్ఎస్ కాదా అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని విమర్శించారు. బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందన్నారు. పదేళ్లు బిఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించాలన్నారు. తాడు బొంగరం లేని బిజెపి ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని, ఆడబిడ్డలకు ఫ్రీ బస్సు ఇస్తే బిఆర్ఎస్‌కు కడుపు మండుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జూబ్లీ హిల్స్ ప్రజలకు ఇచ్చిన హామీని సంపూర్ణం చేశాం. సమస్యల పరిష్కారంలో మాయమాటలు చేయడాన్ని ప్రజలు నమ్మరు. రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం వంటి పేదలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది' అని సిఎం రేవంత్ రెడ్డి తరువాయి 2లో

## ఆలయంలో తొక్కిసలాట

### 9 మంది దుర్మరణం

శనివారం ఏకాదశి కావడం... భక్తులు పోటెత్తారు. దర్శనానికి క్యూలో నిలబడిన భక్తులు స్టీల్ గ్రిల్ ఊడిపోవడంతో ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట జరిగింది. ప్రమాద స్థలం వద్ద ఏడుగురు మృతి చెందగా... మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.





ఆంధ్రప్రదేశ్ పలాస కాశీబుగ్గలో పెనువిషాదం

మరో ఇద్దరి పరిస్థితి విషమం

మోదీ, ముర్ము, చంద్రబాబు దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు కేంద్రం రూ.2 లక్షలు పరిహారం

**పలాస:** ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో శనివారం ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆలయంలో తొక్కిసలాట జరిగి తొమ్మిది మంది దుర్మరణం చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 15 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారాన్ని ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీలో చిన్న తిరుపతిగా ప్రచారమవుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కార్తీక ఏకాదశి కావడంతో భక్తులు వేల సంఖ్యలో దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో ఆలయంపై మెట్లకు ఏర్పాటు చేసిన రెయిలింగ్ విరిగిపోవడంతో ఒక్కసారిగా భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో 9 మంది భక్తులు మృతి చెందారు. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు ఉండగా, 13 ఏళ్ల బాలుడు ఉన్నాడు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తరువాయి 2లో

**మృతుల వివరాలు :** ఎడూరి చిన్నమ్మి (50), రాపాక విజయ (48), మురిపింటి నీలమ్మ (60), దువ్వు రాజేశ్వరి (60), చిన్ని యశోదమ్మ (56), రూప (వయసు వివరాలు అందుబాటులో లేవు), లొట్ల నిఖిల్ (13), డొక్కర అమ్మడమ్మ (వయసు వివరాలు అందుబాటులో లేవు), బోర బందావతి (62).



## క్రియేటివిటీ హబ్‌గా హైదరాబాద్

తీర్చిదిద్దాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

విఎఫ్ఎక్స్, గేమింగ్ అభివృద్ధికి 'కో క్రియేటర్'గా ప్రభుత్వం

ఫ్యూచర్స్ ఫండ్ ఇ-స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేద్దాం

'ఇండియా జాయ్ 2025' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్‌ను కేవలం 'ఐటి రాజధాని'గా మాత్రమే కాదు, భారతదేశపు 'క్రియేటివిటీ హబ్'గానూ తీర్చిదిద్దాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ విఎఫ్ఎక్స్ యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ (టివిఎజిఎ) సంయుక్త ఆధ్వర్యంలో హైటెక్ సిటీలోని హెచ్ఐఐసిలో రెండు రోజుల పాటు 'ఇండియా జాయ్ 2025' పేరిట నిర్వహించనున్న 'ఇండియాస్ ప్రీమియర్ మీడియా అండ్ ఎంటర్‌టెయిన్‌మెంట్ కాంగ్రిగేషన్'ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సాంకేతికత, సృజనాత్మకత కలిసే చోటుగా హైదరాబాద్ పిక్సెల్, కవిత్వం, అవకాశాల నగరంగా ప్రపంచానికి మార్గ నిర్దేశం చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్రియేటివ్ రంగానికి చేయుతనిచ్చేలా క్రియేటివ్ ఫ్యూచర్స్ ఫండ ఈస్పోర్టట్స్ అకాడమీ, మహిళా క్రియేటర్ల కోసం ప్రత్యేక ప్లాట్‌ఫామ్ ను ప్రభుత్వంతో కలిసి ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సంబంధిత దిగ్గజ సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశ గేమింగ్ పరిశ్రమ విలువ 20 శాతం సీఏజీఆర్ తో 2028 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. భారతదేశ మొత్తం విఎఫ్ఎక్స్ అవుట్ పుట్ లో మన వాటా సుమారు 25 శాతం ఉండటం మనకు గర్వకారణమన్నారు. హైదరాబాద్ ఒటిటి కంటెంట్ ప్రొడక్షన్ లో 35 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఇక్కడి ఎకో సిస్టంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇమేజ్ టవర్, ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ సిటీ తరువాయి 2లో

## రైతుకు భరోసానివ్వాలి

ప్రభుత్వం ప్రకటించిన రూ.10వేల సాయం వెంటనే చెల్లించాలి

బ్రిడ్జిల నిర్మాణం, చెడిపోయిన రోడ్లకు మరమ్మతులు చేయాలి


సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో దెబ్బతిన్న పంటల పరిశీలన



ప్రజాపక్షం/చిగురుమామిడి

ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా నేలమట్టమై దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, కనీసం ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించి రైతులకు భరోసాగా ప్రభుత్వం నిలవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో దెబ్బతిన్న వరి పంటలను, రోడ్లను, లో లెవెల్ బ్రిడ్జిలను సిపిఐ నాయకులతో కలిసి చాడ వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు పడడం మూలంగా రైతుల పంటలకు అపారమైన నష్టం వాటిల్లిందని, కోతకొచ్చిన వరి పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయని, వరి కోసి వడ్లు కుప్పలు చేసిన ఆరబోసిన రైతుల ధాన్యాలు పూర్తిగా తడిచిపోయి కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రైతులు పంటలు పండిస్తే ప్రకృతి వైపరీత్యంతో తీవ్రమైన నష్టం వాటిల్లిందని, కోతకొచ్చిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతుల కళ్లల్లో కన్నీళ్లు తప్ప ఏమీ లేవని తరువాయి 2లో



### నేడు 'ఎల్‌విఎం3-ఎం5'

## బాహుబలి రాకెట్ ప్రయోగం!

దేశ చరిత్రలో ఇదే తొలిసారి!!

**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్ సిఎంఎస్-03 (జిశాట్-7ఆర్)ను నేడు ప్రయోగించనుంది. భారత నావికాదళం కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఈ మల్టీబ్యాండ్ మిలిటరీ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్‌లో శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించనున్నారు. ఈ శాటిలైట్‌ను దేశంలోనే అత్యంత తరువాయి 2లో

## తుఫాన్ నష్టం నివేదికలు పంపండి

కలెక్టర్లకు సిఎస్ రామకృష్ణారావు ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్



మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి సోమవారం లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఆయన శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తరువాయి 12లో

### బిజెపి, బిఆర్ఎస్‌లది లోపాయికారి ఒప్పందం

టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్

03

### బిహార్‌లో 'డబుల్ ఇంజిన్' లేదు

ఎన్‌డిఎవి విభజన రాజకీయాలు : ప్రియాంక

05

### ఓటరు జాబితాలో అక్రమాలు

## మహారాష్ట్ర విపక్షాల నిరసన ప్రదర్శన

**సరిదిద్దిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్**



**ముంబయి :** మహారాష్ట్రలో ఓటరు జాబితాలో అక్రమాలపై ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చి గళమెత్తాయి. అక్రమాలకు వ్యతిరేకంగా శనివారం కాంగ్రెస్, శివసేన (యుబిటి), ఎన్‌సిపి (ఎస్‌పి)లతో కూడిన మహా వికాస్ అఘాడి, మహారాష్ట్ర నవనిర్మాణ సేనతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాలు అధికార బిజెపికి సహాయపడుతున్నాయని ఆరోపించాయి. ఓటరు జాబితాలో పలుమార్లు పేర్లు ఉండడం, తప్పుడు ఓటర్లను తొలగించడం, చేర్పులు వంటి ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాలను పట్టించుకోలేదని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ లోపాలను సరిదిద్దిన తర్వాతే మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశాయి. శనివారం మధ్యాహ్నం మహానగరం దక్షిణ ప్రాంతంలోని ఫ్యాషన్ స్ట్రీట్ నుండి ప్రారంభమైన 'సత్యాచ మోర్చా' (సత్యం కోసం మార్చ్) కిలోమీటరు దూరంలో ఉన్న బిఎంసి ప్రధాన కార్యాలయం వద్ద ముగిసింది. మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్ పవార్, ఎంఎన్ఎస్ రాజ్ థాక్రే, కాంగ్రెస్ నాయకుడు బాలాసాహెబ్ థోరట్ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ ముగింపు సందర్భంగా శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే మాట్లాడుతూ తన పేరు నకిలీ మొబైల్ నుండి 'సాక్ష్యం' యాప్‌లో అప్‌లోడ్ చేయబడిందన్నారు. ఓటర్ల జాబితా నుండి తన తరువాయి 2లో



### ఈ ఏడాది రాష్ట్ర అవతరణ దినోత్సవం

## నవయుగానికి నాంది

**తీవ్ర పేదరికం నుంచి కేరళకు విముక్తి**

**ప్రత్యేక అసెంబ్లీలో సిఎం విజయన్ ప్రకటన**

**తిరువనంతపురం :** కేరళను తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా ముఖ్యమంత్రి పినరయి విజయన్ శనివారం అసెంబ్లీలో ప్రకటించారు. కేరళ ఆవిర్భావ దినోత్సవం (పిరవి) సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శాసన సభ సమావేశాల్లో విజయన్ ఈ ప్రకటన చేశారు. ఈ సంవత్సరం రాష్ట్ర అవతరణ దినోత్సవం కేరళ ప్రజలకు ఒక నవయుగానికి ప్రారంభంలాంటిదని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ప్రతిపక్షం ముఖ్యమంత్రి వ్యాఖ్యలను 'మోసం'గా అభివర్ణించింది. నిరసనగా సమావేశాన్ని బహిష్కరించింది. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ప్రారంభం తరువాయి 2లో




# ప్రపంచం
WORLD NEWS



బంగ్లాదేశ్ చిట్టగాంగ్ ఓడరేవును ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వ ప్రయత్నాలను నిరసిస్తూ శనివారం సామూహిక సమ్మెకు దిగిన పోర్ట్ కార్మికులు. ఖత్రల న్యూ మూరింగ్ కంటైనర్ టెర్మినల్ (ఎన్‌సిటి)ను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న డిపి వరల్డ్ సంస్థకు అప్పగించాలని బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనుస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. ఈ ఆలోచనను మానుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## వచ్చే ఏడాది షెన్‌జెన్‌లో 'ఎపెక్' సదస్సు

### చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్



**బీజింగ్/గ్యోంగ్జు:** చైనా వచ్చే ఏడాది నవంబర్‌లో ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఎపెక్) ఆర్థిక నాయకుల సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనున్నామని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ శనివారం ప్రకటించారు. 2026లో జరిగే ఆసియా, పసిఫిక్ రిమ్‌కు చెందిన 21 దేశాల నాయకుల సదస్సును షెన్‌జెన్ నగరంలో నిర్వహించనున్నట్లు ఆయన దక్షిణ కొరియాలోని గ్యోంగ్జులో ఈ ఏడాది సమావేశం ముగింపు సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. కాగా, గతంలో రెండు పర్యాయాలు ఎపెక్‌కు చైనా ఆతిథ్యమిచ్చింది. అక్కడ ఈ సదస్సు మూడోసారి జరుగుతుంది. కాగా, ఈ ఏడాది ఎపెక్ సదస్సు మొత్తంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, జిన్‌పింగ్ సమావేశమే ప్రధానాకర్షణ నిలిచింది. ట్రంప్ ఈ సమావేశం అనంతరం తక్షణమే అమెరికాకు వెళ్లిపోగా, జిన్‌పింగ్ మాత్రం సమావేశాలు ముగిసే వరకూ అక్కడే ఉన్నారు. ఈ సమావేశ సందర్భంగానే భేటీ అయిన ఇరువురు నేతలు, ప్రపంచంలోని అగ్ర రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతున్న టారిఫ్ యుద్ధాన్ని ముగించే విషయంపై ఒక అవగాహనకు వచ్చారు. జిన్‌పింగ్‌తో సమావేశం అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ, ఫెంటానిల్ సుంకాన్ని 20 శాతం నుండి 10 శాతానికి తగ్గిస్తానని, దీంతో చైనాపై మొత్తం సుంకం 57 శాతం నుండి 47 శాతానికి తగ్గుతుందని చెప్పిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం, మొబైల్ ఫోన్లు నుండి ఫైటర్ జెట్ల తయారీకి అవసరమైన అరుదైన ఖనిజాలపై ఉన్న ఎగుమతి నియంత్రణలను చైనా తొలగించేందుకు అంగీకరించింది. అలాగే, అమెరికా సోయాబీన్స్ దిగుమతులను అనుమతించేందుకు సిద్ధమైంది. అమెరికా కూడా సెమీకండక్టర్ చిప్‌ల ఎగుమతులపై ఉన్న పరిమితులను ఎత్తివేయడానికి అంగీకరించింది. ట్రంప్ వచ్చే ఏడాది ఏప్రిల్‌లో చైనాను సందర్శిస్తానని, అనంతరం జిన్‌పింగ్ అమెరికాను సందర్శిస్తారని తెలిపారు. అలాగే, ఆయన షెన్‌జెన్ ఏపెక్ సదస్సులో కూడా పాల్గొనవచ్చని సూచించారు. ఇలావుంటే, ఎపెక్ సదస్సు చివరి రోజున జిన్‌పింగ్ ప్రసంగిస్తూ, ఆసియా–పసిఫిక్ ప్రాంత ఆర్థిక వ్యవస్థలు పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని, కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని, కొత్త సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవాలని అన్నారు. సుస్థిరమైన, అభివృద్ధి చెందగల భవిష్యత్తును అందరూ కలిసి నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఆసియా–పసిఫిక్ దేశాలు ఓపెన్ సోర్స్ టెక్నాలజీ సహకారాన్ని మరింతగా లోతుగా చేసుకోవాలని, పోటీతత్వభరితమైన ఓపెన్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని జిన్‌పింగ్ అన్నారు. కృత్రిమ మేధస్సు (ఎఐ) అభివృద్ధి మానవ సంక్షేమ దృష్ట్యా ఆరోగ్యకరంగా, సురక్షితంగా, సమానంగా సాగాలని, అభివృద్ధి చెందిన దేశాలు నిధులు, సాంకేతికత, సామర్థ్య నిర్మాణం వంటి రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు అవసరమైన మద్దతును కొనసాగించాలని చెప్పారు.

గాంగ్జులో ఎపెక్ సదస్సు విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వంటి హేమాహేమీలు హాజరయ్యారు. కీలక నిర్ణయాలు తీసుకున్నామని, పరస్పర సహకారం, ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చామని ఒక అధికారిక ప్రకటన వెలువడింది.సదస్సులో పాల్గొన్న దేశాల నేతలు, అధికారులకు కృతజ్ఞతలు ప్రకటించింది.

## టాంజానియా అధ్యక్ష ఎన్నికలు ఏకపక్షం

### ● సామియా హసన్ ఘన విజయం ● అధికార పార్టీకి 98 శాతం ఓట్లు

**దొదోమా:** అధ్యక్ష ఎన్నికల వేళ టాంజానియా అట్టుడికిపోయింది. ఏకపక్షంగా జరిగిన ఎన్నికల ఫలితాలు ప్రకటించవద్దంటూ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలో హింస జరిగి దాదాపు 700 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అయితే శనివారం ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. సామియా సులుహు హసన్ చారిత్రక విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు. ప్రధాన ప్రతిపక్ష నేతలు పోటీలో లేకుండా చేయడం, చిన్న పార్టీల అభ్యర్థులు మాత్రమే రేసులో ఉండటంతో 98 శాతం ఓట్లు హసన్‌కు పడ్డాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రతిపక్షాలు, హక్కుల సంఘాల నుంచి వ్యతిరేకత వచ్చింది. ఇద్దరు ప్రతిపక్ష నాయకులను పోటీ చేయనివ్వకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 16 చిన్న పార్టీల అభ్యర్థులు మాత్రమే రేసులో ఉండటం, వారి నుంచి హసన్‌కు పోటీ లేకపోవడంతో ఈ ఎన్నికలు ఏకపక్షమయ్యాయి. దీంతో ప్రధాన నగరాల్లో ప్రజాందోళనలు మిన్నంటాయి. ఇదే క్రమంలో హింస జరిగింది. వందల మంది చనిపోయారని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. వాణిజ్య రాజధాని దార్ ఎస్ సలామ్‌లో 350 మంది, మ్వాజాలో 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు చాదేమా పార్టీ అధికార ప్రతినిధి జాన్ కిటోకా వెల్లడించారు. మిగతా ప్రాంతాల్లో సంభవించిన మరణాలు పరిగణనలోకి తీసుకుంటే మృతుల సంఖ్య 700కుపైగానే ఉంటుందని తెలిపారు. అయితే అధికారికంగా మృతుల సంఖ్యను అధికారులు ప్రకటించలేదు. కానీ 10 మంది చనిపోయినట్లు కొన్ని నివేదికలు వచ్చాయి. ప్రజాందోళనలు మిన్నంటిన నేపథ్యంలో పరిస్థితిని అదుపు చేసేందుకు టాంజానియా ప్రభుత్వం సైన్యాన్ని మోహరించింది. ఇంటర్నేట్ సేవలను నిలిపివేసింది. ఆందోళనల దృష్ట్యా యూనివర్సిటీల పున:ప్రారంభాన్ని నవంబరు 3వ తేదీ వరకు వాయిదా వేసింది. భద్రతా సిబ్బంది ఎక్కడికక్కడ బారికేడ్లు పెట్టి, బయటకు వచ్చిన వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేస్తుండటంతో వాణిజ్య రాజధాని దార్ ఎస్ సలామ్ వీధులు శనివారం నిర్మానుష్యమయ్యాయి. హింసలో ఎంత మంది చనిపోయారో అధికారులు ప్రకటించలేదు కానీ ఐరాస మానవ హక్కుల కార్యాలయం ప్రకారం షిన్‌యాంగా, మొరొగొరో పట్టణాలతో పాటు దార్ ఎస్ సలామ్‌లో 10 మంది మరణించినట్లు తెలిసింది. టాంజానియా పరిస్థితిపై ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ సైతం తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. అన్ని వర్గాలు సంయమనం పాటించాలని సూచించారు. బ్రిటన్, కెనడా, నార్వే విదేశాంగ శాఖలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. భద్రతా దళాలు స్పందనతో ప్రాణ నష్టం జరిగిందని, అనేక మంది గాయపడ్డారని ప్రకటన పేర్కొంది. ఇదిలావుంటే, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం అవసరమంటూ ఎన్నికల సంస్కరణల కోసం పిలుపు ఇవ్వడంతో చాడెమా ప్రతిపక్ష సంఘం నాయకుడు తుండు లిస్టుపై అక్కడి ప్రభుత్వం దేశద్రోహిగా ముద్ర వేసింది. ఆయనను జైలుకు పంపింది. కొద్ది నెలలుగా ఆయన ఖైదులోనే ఉన్నారు. మరొక ప్రతిపక్ష నాయకుడు, యాక్ట్‌వజలెండో సంఘానికి చెందిన లుహాగా పినాను పోటీలో నిలవకుండా చేసింది. రాజకీయంగా మార్పును ఆశించిన ప్రతిపక్ష నాయకులను ఎన్నికలకు దూరంగా ఉంచింది. అధికార ఛామా ఛా మపిందుజి (సీసీఎం) పార్టీ నిరంకుశత్వాన్ని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి హక్కుల సంఘాలు ఆక్షేపించాయి. ఎన్నికలకు ముందు అపహరణలు, హత్యలు, అరెస్టులు జరిగినట్లు పేర్కొన్నాయి. 2019 నుంచి కనీసం 200 మంది ఆచూకీ లేకుండా పోయారని ఐరాస మానవ హక్కుల నిపుణుల బృందం జూన్‌లో పేర్కొంది. దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ లేదని, ఎక్స్ వంటి మాధ్యమాలపై నిషేధం ఉందని, టాంజానియా డిజిటల్ మాధ్యమం జమిఫోరమ్స్‌పై ఆంక్షలు ఉన్నాయని ఇంటర్నేషన్ క్రైసిస్ గ్రూప్ అధ్యయనంలో వెల్లడైంది. అసంతృప్తివాదులను బెదిరింపులు అరెస్టులతో ప్రభుత్వం అణచివేస్తున్నట్లు నివేదిక తెలిపింది. టాంజానియాలో ఏకపార్టీ పాలన సాగుతోంది. గత ప్రభుత్వాలు ప్రతిపక్షాలను ఎదుర్కొనేవి కానీ ప్రస్తుత హసన్ ప్రభుత్వం... ప్రజాస్వామిక ఉద్యమాలను ఎక్కడికక్కడ అణచివేస్తోంది.1961లో టాంజానియాకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సీసీఎం పార్టీ మాత్రమే అధికారంలో ఉంది.

## టిఎస్ఎస్‌తో షెన్‌జౌ 21 అనుసంధానం

**జియుక్వాన్ (చైనా):** చైనా ప్రయోగించిన షెన్‌జౌ 21 విజయవంతంగా చైనాకు చెందిన తియాంజాంగ్ స్పేస్ స్టేషన్ (టిఎస్ఎస్)తో అనుసంధానమైంది. ఈ ప్రయోగం రికార్డు వేగంతో పూర్తయినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. చైనా మాన్డ్ స్పేస్ ఏజెన్సీని అనుసరించి మొత్తం డాకింగ్ (కలయిక) ప్రక్రియకు సుమారు 3.5 గంటలు మాత్రమే పట్టింది. ఇది పూర్వ మిషన్ల కంటే మూడు గంటలు తక్కువ. షెన్‌జౌ 21 అంతరిక్ష నౌక చైనా వాయవ్య ప్రాంతంలోని జియూక్వాన్ ప్రయోగ కేంద్రం నుండి ప్రయోగించిన షెన్‌జౌ 21 ద్వారా ముగ్గురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌లోని తియాన్హే కోర్ మాడ్యూల్‌లో ప్రవేశించనున్నారు. ఈ సిబ్బందిలో పైలట్, మిషన్ కమాండర్ జాంగ్ లూ కూడా ఉన్నాడు. అతను రెండు సంవత్సరాల క్రితం షెన్‌జౌ 15 మిషన్‌లో కూడా పాల్గొన్నారు. ఇతర ఇద్దరు మొదటిసారిగా అంతరిక్ష యాత్ర చేస్తున్నారు. 32 ఏళ్ల ఇంజనీర్ వూ ఫే చైనాలో ఇప్పటివరకు స్పేస్ ఫ్లైట్‌లో పాల్గొన్న అత్యంత పిన్న వయస్కుడు. జాంగ్ హోంగ్‌జాంగ్ ఒక పేలోడ్ నిపుణుడు, వ్యోమగామి కావడానికి ముందు కొత్త శక్తి , కొత్త పదార్థాలపై పరిశోధకుడిగా పనిచేశారు. కాగా తమ బృందం తియాంగాంగ్ స్పేస్ స్టేషన్‌ను ఒక యుటోపియాగా మారుస్తామని, అందులో తాయిచీ వ్యాయామాలు చేయడం, తోటపని చేయడం, కవిత్వాన్ని ఆస్వాదించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వ్యోమగాములు వ్యాఖ్యానించారు. ఇలావుంటే, మొదటిసారిగా చైనా తన స్పేస్ స్టేషన్‌కి ఎలుకలను పంపిస్తోంది. వీటిలో రెండు మగవికాగా, రెండు ఆడవి. బరువు లేమి, పరిమిత ప్రదేశం వాటి ప్రవర్తనపై ఎలా ప్రభావం చూపుతాయో అధ్యయనం చేయనున్నారు.

## పిజెఆర్ పేరు (మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేశారు. 2014లో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఐదేళ్లు మహిళా మంత్రి లేదని, తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మాగంటి గోపీనాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజా సమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్‌ను గెలిపించాలన్నారు. నవీన్ యాదవ్ మీ మధ్యలో ఉండి సమస్యలను పరిష్కరిస్తాడన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అందించడం, ప్రాంత అభివృద్ధి వంటి బాధ్యతలు అతనికి అప్పగించామన్నారు. మీరు అతనికి ఓట్లు ఇస్తే వందల కోట్లతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు బోరబండ చౌరస్తాకు పిజెఆర్ పేరు పెట్టాలని కోరుతున్నారని, ఈ సూచనను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా మన్నిస్తోందని, భవిష్యత్తులో ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టుతామన్నారు. ఈ రోడ్‌షోలో టిపిసిసి అధ్యక్షుడు అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ క్రియేటివిటీ హబ్

(మొదటి పేజీ తరువాయి)

తదితరాల అందుబాటులోకి వస్తే ఈ ఎకో సిస్టం మరింత పటిష్టం అవుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇమేజ్ టవర్ ను వచ్చే ఏడాదిలో అందుబాటులోకి తెస్తామన్నారు. క్రియేటివిటీలో సానుభూతి, వైవిధ్యం, సస్టైనబులిటీ, భారతీయ గుర్తింపు ప్రతిబింబించేలా చొరవ తీసుకోవాలని యువ క్రియేటర్స్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం నియంత్రించేదిగా కాకుండా 'కో క్రియేటర్' గా మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, యువ కథానాయకుడు తేజ సజ్జా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, టీవీఏజీఏ ప్రెసిడెంట్ రాజీవ్ చిలక, కార్యదర్శి మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విపక్షాల నిరసన ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి)

పేరును తొలగించడానికి కుట్ర జరిగినట్లు అనుమానంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బిజెపిని లక్ష్యంగా చేసుకోవడానికి షోలే నుండి ఒక డైలాగ్ చెబుతూ 'అనకొండ' అనే విమర్శను ఉపయోగించారు. 'పచీస్ కోస్ దూర్ జబ్ బచ్చా రోటా హై తో మా కెహ్తీ హై సో జావో నహీ తో గబ్బర్ ఆ జాయేగా' అనే డైలాగ్ లాగా, మీరందరూ మేల్కొని ఉండాలని చెప్పాలనుకుంటున్నాను, లేకపోతే అనకొండ వస్తుంది' అని థాక్రే అన్నారు. ప్రతిపక్షాలు పాలక కూటమిని ఓడించడానికి ఆసక్తిగా ఉన్నందున ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నాయని ఆయన అన్నారు. తన పార్టీని, పార్టీ చిహ్నాన్ని, తన తండ్రి పేరును దొంగిలించారు, ఇప్పుడు ఓట్లను కూడా తస్కరించాలని చూస్తున్నారని థాక్రే బిజెపి నేతృత్వంలోని పాలకవర్గాన్ని విమర్శించారు. ఈ సంవత్సరం జూలై 1 వరకు అప్‌లోడ్ చేయబడిన ఓటర్ల జాబితా ప్రకారం ముంబయిలో లక్షలాదిగా ద్వంద్వ ఓటర్లు ఉన్నారని రాజ్ థాక్రే ఆరోపించారు. కళ్యాణ్ గ్రామీణ అసెంబ్లీ (పొరుగున ఉన్న థానే జిల్లాలో), మలబార్ హిల్ అసెంబ్లీ (దక్షిణ ముంబైలో)లో దాదాపు 4500 మంది ఓటర్లు ఓటు వేశారు. ఈ బోగస్ ఓటర్ల జాబితాతో ఎన్నికలు అవసరం ఏమిటి? దాన్ని శుభ్రం చేసి, ఆపై ఎన్నికలు నిర్వహించండి అని ఎంఎన్ఎస్ నాయకుడు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పటికే ఐదు సంవత్సరాలుగా ఆలస్యమయ్యాయని, దానిని ఒక సంవత్సరం వెనక్కి నెట్టివేస్తే ఎటువంటి సమస్య ఉండదని ఆయన అన్నారు. ద్వంద్వ ఓటర్ల కోసం ఓటర్ల జాబితాను సూక్ష్మంగా తనిఖీ చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు. ద్వంద్వ ఓటర్లు పట్టుబడినప్పుడల్లా, వారిని కొట్టి, ఆపై పోలీసులకు అప్పగించండని సూచించారు. తాను, ఉద్ధవ్ థాక్రే కలిసి వచ్చారని పార్టీ కార్యకర్తలు అసంతృప్తి చెందవద్దని రాజ్ థాకరే కోరారు. మరాఠీ హిందువులు, మహారాష్ట్ర ప్రజల కోసం తాము చేతులు కలిపామని ఎంఎన్ఎస్ చీఫ్ స్పష్టం చేశారు. రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఈ మోర్చా బలం, ఐక్యతకు ఒక ఆదర్శప్రాయమైన ప్రదర్శన అని ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్ పవార్ అన్నారు. మహారాష్ట్ర, కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాలు ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలాసాహెబ్ థోరట్ మాట్లాడుతూ ఓటు దొంగతనం అంశాన్ని మొదట రాహుల్ గాంధీ లేవనెత్తారని, ఇప్పుడు అది దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాపై తమ అభ్యంతరాన్ని పట్టించుకోలేదని, ఓటర్ల జాబితాను సరిదిద్దిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన ఉద్ఘాటించారు. కాంగ్రెస్ నాయకులు నసీమ్ ఖాన్, సతేజ్ పాటిల్, భాయ్ జగ్తాప్, ఎన్‌సిపి (ఎస్‌పి) ఎంపి సుప్రియా సులే కూడా నిరసన మోచాలో పాల్గొన్నారు. రాజ్ థాక్రే, తన మద్దతుదారులు, పార్టీ సహోద్యోగి బాలా నందగావ్కర్‌తో కలిసి దాదర్ స్టేషన్‌లో రైలు ఎక్కి చర్చిగేట్‌కు వెళ్లారు. ఈ వారం ప్రారంభంలో ముంబయిలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ, థాక్రే ఎంఎన్ఎస్ కార్యకర్తలను వేదికకు చేరుకోవడానికి ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో ఫ్రెంచ్ ప్రతినిధిల బృందం భేటీ

**ప్రజాపక్షం/ హైదరాబాద్:** తెలంగాణలో పెట్టుబడులను విస్తరించాలని ఫ్రెంచ్ ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. హైదరాబాద్ నగరంలోని ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని బలోపేతం చేయడం ద్వారా ఇరుపక్షాల మధ్య మరింత సన్నిహిత సహకారం కొనసాగించవచ్చని సూచించారు. సిఎం రేవంత్ రెడ్డిని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా సిఎం నివాసంలో శనివారం కలిసింది. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ సంస్థల సహకారంతో అమలవుతున్న ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమావేశంలో అలయన్స్ ఫ్రాన్స్ హైదరాబాద్ డైరెక్టర్ మౌద్ మిక్వా, ఫ్రెంచ్ బ్యూరో అసిస్టెంట్ రోహిణి రెడ్డిపల్లి, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిన వెంటనే మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు పలాస చేరుకుని సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందేలా చూశారు. కాశీబుగ్గకు చెందిన హరిముకుంద పండా తన సొంత నిధులతో ఇక్కడ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించారు. నాలుగు నెలల క్రితం ఆలయానికి భక్తులు రావడం ప్రారంభమైంది. దేవాలయం నిర్మాణం జరిగిన తీరుపై సామాజిక మాధ్యమాలలో చిన్న తిరుపతిగా ప్రచారం కావడంతో భక్తుల తాకిడి అధికమైంది. గత శనివారం కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నప్పటికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. అయితే ఈ శనివారం ఏకాదశి కావడం... మహిళలకు ఉచిత బస్సు కావడంతో భక్తులు పోటెత్తారు. దర్శనానికి క్యూలో నిలబడిన భక్తులు స్టీల్ గ్రిల్ ఊడిపోవడంతో ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట జరిగింది. ప్రమాద స్థలం వద్ద ఏడుగురు మంది మృతి చెందగా...మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మత దేహాలకు స్థానిక పలాస ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో శవ పంచనామా చేసి... కుటుంబ సభ్యులకు అప్పగించారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు భక్తులు నందిగాం మండలం, రౌతుపురం గ్రామానికి చెందిన బాకి కళావతి (50), మందస మండలం బెల్లుపటియ గ్రామానికి చెందిన దువ్వు కుమారి (25)ని మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రికి తరలించారు.సమాచారం తెలిసిన వెంటనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చేరుకున్నారు. ప్రమాద ఘటనపై ఆరా తీశారు. మాజీమంత్రి, వైసీపీ నాయకులు సీదిరి అప్పలరాజు ఘటనా స్థలానికి చేరుకుని గాయాల పాలైన భక్తులకు వైద్య సేవలు అందించారు. మెరుగైన వైద్యం కోసం వివిధ ఆసుపత్రులకు పంపారు. మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కష్ణదాస్ పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. కాగా ఇక్కడి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వేల సంఖ్యలో భక్తులకు ప్రవేశం కల్పించడం వల్లే ఈ ఘటన జరిగినట్టు పరిశీలకులు అంటున్నారు. ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉందని పోలీసులకు సమాచారం అందించినా... వారు చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### విచారణకు కలెక్టర్ ఆదేశం

కాశీబుగ్గ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే నివేదిక సమర్పించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్‌కర్... ముగ్గురు అధికారులతో కూడిన విచారణ బందాన్ని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. టెక్కలి ఆర్‌డీవో ఎం.కష్ణమూర్తి, శ్రీకాకుళం ఏఎస్పీ వీ రమణ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ ఈ బందంలో ఉన్నారు. వీరు ఈ దుర్ఘటనకు సంబంధించి దర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వనున్నారు. కాగా, కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంతో దేవాదాయ శాఖకు సంబంధం లేదని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ తెలిపారు. ఇది ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, సొంత నిధులతో ఓ వ్యక్తి ఆలయం నిర్మించారని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కాగా, కాశీబుగ్గ ఘటనపై ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్ పండా స్పందించారు. సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారని, ఇంత పెద్దసంఖ్యలో వస్తారని ఊహించలేదని తెలిపారు. 'భక్తులకు ప్రసాద వితరణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఇంతమంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదు' అని అన్నారు. ఆలయంలోనే హరిముకుంద్ పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు.

## రైతుకు భరోసానివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని, తక్షణమే సంబంధిత అధికారులచే క్షేత్రస్థాయిలో సర్వే చేయించి అంచనాల నివేదికను ప్రభుత్వానికి అందించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణమే రైతులకు అందించి వారికి భరోసా కల్పించాలని కోరారు. రేకొండ నుంచి పెద్దమ్మపల్లికి వెళ్లే దారిలో 1984లో నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జి దెబ్బతిన్నదని, చెరువులోని నీరు బ్రిడ్జి నుంచి ఊరి మీదుగా వెళ్లడంతో బ్రిడ్జి పూర్తిగా చెడిపోయిందన్నారు. రేకొండ నుంచి ఎక్లాస్‌పూర్ వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి దాదాపుగా మూడు సంవత్సరాలు కావస్తుందని, అయినప్పటికీ బ్రిడ్జిపనులకు అతీగతీలేదన్నారు. రేకొండ నుంచి మొగిలిపాలెం వెళ్లే లోలెవెల్ బ్రిడ్జి సైతం నిర్మించాల్సిన అవసరముందన్నారు. తక్షణమే బ్రిడ్జిల నిర్మాణ పనులు చేయాలని, రోడ్లకు ఇరువైపులా ఉన్న మట్టి కొట్టుకుపోయి గండ్లు పడి రోడ్లు పూర్తిగా చెడిపోగా వాటిని మరమ్మత్తులు చేయాలన్నారు. వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లను పరిశీలించి వారికి తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, పశువులు సైతం చనిపోయాని వాటికి నష్టపరిహారం అందించాలన్నారు. వరద కాలువలో కల్వర్టులు పూర్తి చేయకపోవడం మూలంగా అనేక ప్రాంతాల్లో ఇసుక మేటలు ఏర్పడి పంట పొలాల్లోకి వరద నీరు వెళ్తుందని, బావుల్లో మట్టి కూరుకుపోయి రైతులకు నష్టం కలుగుతుందన్నారు. తక్షణమే అధికారులు, పాలకులు స్పందించి రైతులకు, ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయమై మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిన సర్దార్ వల్లభాయ్ పటేల్, సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, మాజీ ఎంపిటిసి పరకాల కొండయ్య, సిపిఐ పెద్దమపల్లి శాఖ కార్యదర్శి నీల వెంకన్న, నాయకులు తమ్మిశెట్టి రవీందర్, విలాసాగరం అంజయ్య, రాచర్ల రంగయ్య, బోయిని రాజు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చెంచల రవి తదితరులున్నారు.

## రాకెట్ ప్రయోగం! (మొదటి పేజీ తరువాయి)

శక్తివంతమైన ఎల్‌విఎం3 (లాంచ్ వెహికల్ మార్క్ 3) సహాయంతో అంతరిక్షంలోకి ప్రయోగించనున్నారు. ఈ సిఎంఎస్–03 4,410 కిలోల బరువు ఉంటుంది. ఇంతటి బరువైన ఉపగ్రహాన్ని భారత గడ్డ మీద నుంచి జియోస్టేషనరీ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జిటిఒ)లోకి ప్రయోగించేందుకు ప్రయత్నించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 'ఎల్‌విఎం3/సిఎంఎస్–03 మిషన్‌ను ఆదివారం ప్రయోగించనున్నాం. సిఎంఎస్–03 అనేది కమ్యూనికేషన్ శాటిలైట్. దీనిని ఎల్‌విఎం3–ఎం5 లాంచ్ వెహికల్ ద్వారా కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నాం. ఈ ఉపగ్రహం అత్యంత బరువైనది. దీని బరువు 4,410 కిలోలు. ఈ ఉపగ్రహం కమ్యూనికేషన్‌కు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం శ్రీహరికోటలో అన్ని ప్రీలాంచ్ వెరిఫికేషన్ విధానాలు జరుగుతున్నాయి. ఉపగ్రహంతో సహా మొత్తం వెహికల్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఈ శాటిలైట్‌ను రేపు సాయంత్రం సుమారు 5:26 గంటలకు ప్రయోగించనున్నాం' అని ఇస్రో చీఫ్ వి. నారాయణన్ తెలిపారు.

## నవయుగానికి నాంది

(మొదటి పేజీ తరువాయి)

కాగానే అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు వి.డి. సతీశన్ మాట్లాడుతూ రూల్ 300 ద్వారా సిఎం చేసిన ప్రకటన 'శుద్ధ మోసం' సభ నియమాలను ధిక్కరించడమేనన్నారు. తాము ఇందులో భాగస్వామ్యం కాలేమని, సమావేశాన్ని పూర్తిగా బహిష్కరిస్తున్నామని సతీశన్ అన్నారు. సిఎం చేసిన ప్రకటన 'మోసం', 'సిగ్గుచేటు' అని నినాదాలు చేస్తూ సభ నుండి వాకౌట్ చేసింది. విపక్షాల ఆరోపణలకు సిఎం విజయన్ ప్రతిస్పందిస్తూ, యుడిఎఫ్ మోసం అని పేర్కొనడం ఆ కూటమి ప్రవర్తనను సూచిస్తోందని అన్నారు. తాము అమలు చేసేదే చెబుతామని, చెప్పినది అమలు చేస్తామన్నారు. ఇదే ప్రతిపక్ష నాయకుడికి తమ సమాధానం అని విజయన్ ఉద్ఘాటించారు. రాష్ట్రం నుండి తీవ్ర పేదరికాన్ని నిర్మూలించడంతో, కేరళ, 'సంక్షేమ కార్యక్రమాల ప్రయోగశాలగా', ఇతర రాష్ట్రాలు అనుకరించగల, ప్రయోజనం పొందగల కొత్త నమూనాను దేశానికి అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం, వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థల సమన్వయ ప్రయత్నాల కారణంగా ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తయిందని ఆయన అన్నారు. సుమారు 62 లక్షల కుటుంబాలకు సంక్షేమ పెన్షన్ అందించడం, సుమారు 4.70 లక్షల నిరాశ్రయులైన కుటుంబాలకు ఇళ్ళు అందించడం, సుమారు 6,000 ప్రజారోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం, 43 లక్షల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య బీమా, నాలుగు లక్షల కుటుంబాలకు భూమి వంటి చర్యలు 'కేరళలో తీవ్ర పేదరికం యొక్క పరిధి, తీవ్రతను గణనీయంగా తగ్గించడంలో సహాయపడ్డాయని' విజయన్ అన్నారు. ప్రజలు ముందుకు వచ్చి లక్ష్య భావనతో ముందుకు సాగితే, ఏదీ అసాధ్యం కాదని ఈ విజయం నిరూపించిందన్నారు. 'కానీ ఇది ముగింపు కాదు, ఇది ఒక కొత్త ప్రారంభం. తీవ్ర పేదరికం తిరిగి తలెత్తకుండా మేము నిర్ధారిస్తాము. తీవ్ర పేదరిక రహిత స్థితిని కొనసాగించడానికి ఇప్పుడు అప్రమత్తమైన చర్యలు అవసరం. దీని కోసం, ఎప్పటికప్పుడు సరైన తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం దీని కోసం చర్యలు తీసుకుంటుంది. వివిధ స్థాయిలలో కార్యకలాపాలకు సంబంధించిన బ్లూప్రింట్ తయారు చేయబడింది' అని విజయన్ వివరించారు. తీవ్ర పేదరికంలో నివసిస్తున్న కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, సామాజిక న్యాయం, సమానత్వాన్ని నిర్ధారించడానికి రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్త వహించిందన్నారు. రాష్ట్రం నుండి తీవ్ర పేదరిక నిర్మూలనతో, ఐక్యరాజ్యసమితి ఊహించిన స్థిరమైన అభివృద్ధి సూచికలో పురోగతి సాధించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మునుపటి ప్రగతిశీల ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం అమలు చేయడం వల్ల కేరళలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభా గణనీయంగా తగ్గిందని ఆయ న అన్నారు. తీవ్ర పేదరిక నిర్మూలన ప్రక్రియ సార్వత్రిక ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేయడానికి, భూమిలేనితనం, నిరాశ్రయులను నిర్మూలించడానికి గతంలో తీసుకున్న చర్యల కొనసాగింపు అని అన్నారు. లక్ష్యాన్ని సాధించడం కష్టమే అయినప్పటికీ, ప్రజల భాగస్వామ్యంతో ఇది సమయానుకూలంగా జరిగిందని చెప్పారు. 2021లో రెండవసారి ఎల్‌డిఎఫ్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ మొదటి మంత్రివర్గంలో రాష్ట్రం నుండి తీవ్ర పేదరికాన్ని నిర్మూలించాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. విస్తృతమైన భాగస్వామ్య ప్రక్రియ ద్వారా లబ్ధిదారులను గుర్తించిన తర్వాత, ఈ ప్రాజెక్టును వడక్కంచెరి మునిసిపాలిటీలో పైలట్ ప్రాతిపదికన అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచాయతీల్లో అమలు చేశామన్నారు. తరువాత దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించామన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, 64,006 మంది లబ్ధిదారుల కుటుంబాలకు సూక్ష్మ ప్రణాళికలు రూపొందించామని, వాటిని స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక కార్యక్రమాలుగా వర్గీకరించామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం 2023–24, 2024 25 ఆర్థిక సంవత్సరాలకు ఒక్కొక్కరికి రూ. 50 కోట్లు, 2025–26 ఆర్థిక సంవత్సరాలకు రూ. 60 కోట్లు ప్రత్యేకంగా కేటాయించామని, ఈ మొత్తాలను ఆరోగ్య సంరక్షణ, గృహనిర్మాణంష జీవనోపాధి భద్రత కోసం ఉపయోగించామని ఆయన చెప్పారు. సామాజిక సంక్షేమ పథకాలు, విద్యా సౌకర్యాలు, గ్రామీణ ఉపాధి హామీ, జీవనోపాధి పంపిణీ ద్వారా, ఎక్కడా ఆకలి బాధలు లేకుండా చూసుకున్నామని ఆయన అన్నారు. 'తీవ్ర పేదరిక నిర్మూలన కోసం కేరళ రూ. 1,000 కోట్లకు పైగా ఖర్చు చేసింది' అని ఆయన నొక్కి చెప్పారు. ఇదిలా ఉండగా, అసెంబ్లీని బహిష్కరించిన తర్వాత ప్రతిపక్షం సభ వెలుపల విలేకరులతో మాట్లాడుతూ తీవ్ర పేదరిక నిర్మూలన ప్రకటన చేయడానికి మాత్రమే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి లక్షలు ఖర్చు చేశారని చెప్పారన్నారు. ఇప్పటికే వార్తా మాధ్యమాలలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రచారం చేశారని, అందుకే తాము అసెంబ్లీని బహిష్కరించామని సతీశన్ అన్నారు. తిరువనంతపురం జిల్లాలోని ఒక షెడ్‌లో ఒంటరిగా నివసించిన ఒక మహిళ ఆకలితో మరణించినట్లు వార్తలు వచ్చినందున ప్రభుత్వ ప్రకటన మోసం అని కూడా ఆయన అన్నారు. ఆమె అత్యంత పేదల జాబితాలో లేదా?' అని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రకటనను 'ప్రజా సంబంధాల' ప్రక్రియగా ఆయన అభివర్ణించారు. శబరిమల బంగారం మిస్సింగ్ అంశంపై రాష్ట్ర దేవస్థానం మంత్రి వివిఎన్ వాసవన్ రాజీనామా చేయాలని, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టిడిబి) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు నిరసన తెలుపుతుండటం సభను బహిష్కరించడానికి మరో కారణమని ఆయన అన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమితులైన పి.సుదర్శన్ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌కు మద్దతు

సిపిఐ కరపత్రం విడుదల

దోపిడీదారు బిఆర్ఎస్, మతోన్మాద బిజెపిలను ఓడించండి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికలో మతోన్మాద బిజెపి, దోపిడీదారు బిఆర్ఎస్ పార్టీలను ఓడించి సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నర్సింహ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఆదివారం నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంతో పాటు పాదయాత్రలు, బైక్ ర్యాలీలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా సిపిఐ హైదరాబాద్ సమితి రూపొందించిన కరపత్రాన్ని బషీర్‌బాగ్ దేశోద్ధారకభవన్‌లో శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్, కార్యవర్గ సభ్యురాలు ఎస్.ఛాయా దేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, మొహమ్మద్ సలీం, కంపల్లి శ్రీనివాస్ సయ్యిద్ ఒమర్ ఖాన్ తదితరులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈ.టి.నర్సింహ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నీరుగార్చే పార్టీలకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని రక్షించేందుకు పాటుపడుతున్న కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలని సిపిఐ నిర్ణయించిందన్నారు. బిఆర్ఎస్ గెలుపుకోసం బిజెపి పరోక్షంగా పనిచేస్తుందని ఆయన విమర్శించారు. నియోజకవర్గం, ప్రజల అభివృద్ధి గురించి పట్టించుకోని బిజెపి మత విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోనేందుకు ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. నవీన్ యాదవ్ రౌడీషీటర్ బిఆర్ఎస్ బిజెపి నేతలు అభివర్ణించడం గర్హనీయమన్నారు. హైదరాబాద్ సంస్కృతిలో కుస్తీ పోటీలు, రెజ్లింగ్ పోటీలు పోటాపోటీగా జరుగుతుండేవని, అలా గెలుపొందిన వారికి పహిల్వాన్ బిరుదు ఇచ్చేవారన్నారు. అలాంటి బిరుదు కలిగిన నవీన్ యాదవ్‌ను రౌడీషీటర్ అనడం దారుణమన్నారు. బయటి నుంచి హైదరాబాద్‌కు వచ్చిన నేతలు ఇక్కడి సంస్కృతి గురించి తెలుసుకోవాలని హితవు పలికారు. వి.ఎస్. బోస్ మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతిలో కూరుకుపోయిన మాజీ మంత్రులు ఇప్పుడు జూబ్లీ హిల్స్‌లో నీతులు చెప్పడం సిగ్గుచేటన్నారు. 2014లో తెలంగాణ వచ్చిన తరువాత బిఆర్ఎస్ నేతలు, బిఆర్ఎస్ మాజీ మంత్రుల ఆస్తులు ఎంత, ప్రస్తుతం వారి ఆస్తులు ఎంత పెరిగాయనేది వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం

వాకర్స్ మీట్‌లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఎర్రగడ్డ డివిజన్‌లోని బ్రిగేడ్ సిటాడెల్ అపార్ట్‌మెంట్‌లో శనివారం వాకర్స్ మీట్ నిర్వహించారు. స్పోర్ట్స్ లాంజ్‌లో అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి షటిల్, టెన్నిస్ ఆడారు. జిమ్‌లో కాసేపు ఉత్సాహంగా గడిపారు. అనంతరం వారితో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తదితర పథకాల్ని లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధి పనుల గురించి వివరించారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌అభ్యర్థి నవీన్ యాదవ్‌ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అందరి సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచి, ఈ ప్రాంతాన్ని మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతారన్నారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు మంత్రిని సత్కరించారు. కొందరు నివాసులు తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి విశ్వాసం ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జి.మధుసూదన్ రెడ్డి, కూడా చైర్మన్ వెంకట్‌రామ్ రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లది లోపాయికారీ ఒప్పందం

టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపి బిఆర్ఎస్‌లు లోపాయికారి ఒప్పందంతో నడుస్తున్నాయని, అందుకే జూబ్లీహిల్స్‌లో బిజెపి బలహీనమైన అభ్యర్థిని నిలబెట్టిందని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఎనిమిది సీట్లు గెలవడానికి కూడా బిఆర్ఎస్ సహకరించిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం యూసుఫ్‌గూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. అహ నా పెళ్ళంట మాట బిఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని ఎద్దేవా చేశారు. సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి, కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బిజెపి ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సిఎం కెసిఆర్ పాత్ర ఉందని విమర్శించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బిజెపికి కెసిఆర్ మద్దతు ఇచ్చారన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి, బిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కెటిఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కెటిఆర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సంపత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌ల అప్పులు, ఆస్తులపై నివేదిక ఇవ్వాలి

వ్యవసాయశాఖ పరిధిలోని కార్పొరేషన్స్‌పై తుమ్మల సమీక్ష



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వ్యవసాయ శాఖ పరిధిలోని అనుబంధ కార్పొరేషన్స్ స్థితిగతులపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష చేశారు. రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ పరిధిలోని అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో శనివారం జరిగిన సమావేశంలో కార్పొరేషన్‌ల పనితీరుపై చర్చించారు. వ్యవసాయశాఖకు అనుబంధముగా ఉన్న చాలా కార్పొరేషన్లు, అవి ఏర్పడినప్పుడు ఉన్న పరిస్థితులు, వాటి ఉద్దేశ్యాలు, వాటికి గల ఆర్థిక మానవ వనరులు, రైతులకు కార్పొరేషన్ల ద్వారా ఒన గురే ప్రయోజనాలతో పోల్చుకుంటే, కాలక్రమేణా జరిగిన మార్పులతోనో లేక పరిపాలన సౌలభ్యమైన కారణాలతో, కొన్ని కార్పొరేషన్ల పై పని ఒత్తిడి భారం పెరిగగా, మరి కొన్ని కార్పొరేషన్‌లు పూర్తిగా నిరర్థకం కావడం గమనించవచ్చు. చివరికి అందులో పని చేస్తున్న ఉద్యోగస్థుల జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితులలో కార్పొరేషన్‌లు చేరుకున్నాయి. అంతేగాక ఒక్కటే పనిని, 3,4 కార్పొరేషన్‌ల నిర్వహించడం, (ఉదాహరణకు ఎరువుల, విత్తనాల సరఫరా) కార్పొరేషన్ లకు సంబంధము లేని కొన్ని కార్యకలాపాలలో అవి పాలు పంచుకోవడం వంటి వాటితో కొత్త సమస్యలు రావడం జరిగింది. ఇవి అన్నీ గమనించిన మంత్రి మొదటి సంవత్సరం నుండే వాటిని గాడిలో పెట్టేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ రోజు జరిగిన సమీక్షలో వాటి పని విధానం ఎలా సాగుతుంది వారి పరిధి దాటి ఇతర పనులు చూస్తున్నారా, పనిభారం విధి విధానాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్‌ల ఆర్థిక పరిస్థితులు రుణాలు – ఆస్తులపై పూర్తి స్థాయిలో వివరాలు ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్లు రైతాంగానికి సేవలు అందించేలా సమర్థవంతంగా పని చేయాలని మంత్రి తుమ్మల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.గత కొంత కాలంగా నిరర్థకంగా మారిన అగ్రోస్ ను మళ్లీ పునరుద్ధరణ చేయాలని అందుకు తగ్గ కార్యాచరణ సిద్ధం చేయాలనీ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ పరిధిలోని కార్పొరేషన్స్ అన్ని సమర్థవంతంగా పని చేసేలా పటిష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ డైరక్టర్ గోపి, ఆయిల్ ఫెడ్ ఎం.డి యాస్మిన్ బాషా, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ భాయి, ఆగ్రోస్ ఎండి శ్రీ రాములు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నిరర్థకంగా మారిన ఆగ్రోస్‌ను పునరుద్ధరణ చేస్తాం**

వ్యవసాయ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేషన్‌లు సమర్థవంతంగా పనివేసే విధంగా ప్రభుత్వం కార్యాచరణను రూపొందించనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ఆయన శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులకు సేవలు అందించిన ఆగ్రోస్ నిరర్థకంగా మారిందని దాన్ని పునరుద్ధరణ చేసి మళ్ళీ రైతులకు సేవలు అందించే విధంగా తగిన కార్యాచరణ కోసం క్షేత్ర స్థాయిలో పర్యటన చేసినట్లు చెప్పారు. మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతుల కష్టాలు చూసారన్నారు. ప్రతి ఎకరాకు రూ.10 వేల పంట నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పత్తి రైతులు తేమ శాతం విషయంలో అప్రమత్తంగా ఉండాలని మద్దతు ధర దక్కాలంటే జాగ్రత్తగా పత్తి ఆరబెట్టుకోవాలని మంత్రి తుమ్మల రైతులకు సూచించారు.

## రిజర్వేషన్లు అమలు కావాలని ప్రార్థనలు



**ప్రజాపక్ష/హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలని కోరుతూ తెలంగాణ బిసి కమిషన్ ఆధ్వర్యంలో శనివారం బాపుఘాట్ లోని గాంధీజీ సమాధి వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా బాపు ఘాట్ ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహానికి, సమాధికి నేతలు పుష్పాంజలి ఘటించి రాష్ట్ర శాసన సభ ఆమోదించిన 4 బిల్లులను గాంధీజీ సమాధి వద్ద ఉంచి, వందేమాతర గీతాలాపనతో ప్రార్థనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షులు, ఎంఎల్‌సి బి.మహేష్ కుమార్ గౌడ్, మాజి ఎంపి వి.హనుమంతరావు, బిసి కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి రంగు, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, బిసి నేతలు జాజుల శ్రీనివాస్, పలువురు కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్వేత, చింతామణి, రాజ్‌గోపాల చారి, రవికాంత్‌లు పలు గాంధీజీ స్మృతి భజనలను ఆలపించారు.

# పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

తేమ ఆంక్షలు పెట్టకుండా వరి, పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి: సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/వేములపల్లి:** ఇటీవల కురిసిన మొంథా తుఫాన్‌తో పంటలు నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం వెంటనే అందించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలో తుఫాన్ వలన దెబ్బతిన్న శంకరయ్య అనే రైతు పంట పొలాలను సిపిఐ, తెలంగాణ రైతు సంఘం నాయకులతో కలసి పరిశీలించి, రైతును పరామర్శించారు. ఈసందర్భంగా ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జిల్లా తెలుగు రాష్ట్రాలలో మొంథా తుఫాన్ వల్లన వరి, పత్తి పంటలు పూర్తిగా దెబ్బతినిపోయా అని పేర్కొన్నారు. రైతన్నలు లక్షలాది రూపాయలను అప్పులుగా తీసుకొచ్చి వ్యవసాయం సాగు చేసి పంటలు చేతికి అందే సమయంలో తుపాన్ రూపంలో పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను పరిశీలించి అంచనా వేసి నష్టపరిహారం అందించాలని కోరారు. పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఇస్తున్న కేవలం రూ.పది వేలు ఏమేరకు సరిపోవని కనీసం వరికి రూ.40వేలు, పత్తి కి 60వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వరి, పత్తిని కొనుగోలు చేయడానికి అధికారులు కొనుగోలు కేంద్రాలు అక్కడాక్కడ ప్రారంభించినప్పటికి తేమ శాతం ఆంక్షలు పెట్టడం వల్ల రైతులు కేంద్రాలకు తీసుకొచ్చిన పంటను అమ్ముకోలేకపోయారని దీనివల్ల తుపాన్ వలన పూర్తిగా తడిసిపోయింది అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ చూసినా మొలకలు వచ్చిన వరి ధాన్యం, తడిసిన పత్తి కనబడుతుంది, ఇంకా వరి,పత్తి వర్షం నీటిలో మునిగి చేతికొచ్చే పరిస్థితి లేకపోయిందని పేర్కొన్నారు పత్తి రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని నిబంధనలు అన్ని పక్కన పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజాల రామచంద్రం, సహాయ కార్యదర్శి జిల్లా కనకయ్య, సిపిఐ మండల కార్యదర్శిలు జిల్లా యాదగిరి, రామలింగం, ఉదయ్, ఏఐటీయూసీ. జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి దీరావతలింగ నాయక్, డిహెచ్‌పిఎస్ నాయకులు వల్లంపట్ల వెంకన్న, జగన్, గువ్వల మటయ్యలు ఉన్నారు.

## రిజర్వేషన్లతోనే సమానత్వం



బిసిల 42శాతం రిజర్వేషన్లకు ఐక్య పోరాటాలు

టిజెఎస్ సదస్సులో పలువురు వక్తలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సమాజంలో రిజర్వేషన్ల ద్వారానే సమానత్వం వస్తుందని, ఈ క్రమంలో బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఐక్యంగా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణ నిర్మాణానికి బిసి రిజర్వేషన్లు ఒక కీలక అడుగు అని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ లోని దేశోద్ధారకభవన్‌లో శనివారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో పెట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జన సమితి (టిజెఎస్) ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ప్రొఫెసర్ మురళీ మనోహర్ హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దనేది సుప్రీంకోర్టు తీర్పు కాదని, 1931 బిసి గణన, 1961 గణన, 1979 మండల్ కమిషన్ రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని అప్పటి పరిస్థితులలో కోర్టు ఆ అభిప్రాయం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. రిజర్వేషన్లు సవరించుకోవచ్చని మండల్ కమిషన్ రిపోర్టులోనే ఉన్నదన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రిజర్వేషన్లకు బిజెపి మొదటి నుండి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, మనుస్మృతి పేరుతో అణగారిన వర్గాలను విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలకు దూరం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరిస్తూ ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ బిసిలు ఐక్యంగా పోరాడి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలన్నారు. ప్రొఫెసర్ ఎం.కోదండరాం మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల అమలుకు టిజెఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాలలో సదస్సులు, డిసెంబర్‌లో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. జనవరిలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచుతామని వివరించారు. సదస్సులో టిజెఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సయ్య, టిజెఎస్ రాష్ట్ర నేతలు అంబటి శ్రీనివాస్, గోపగాని శంకర్‌రావు, పల్లె వినయ్ కుమార్, నిజ్జన రమేష్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల బంద్‌కు
# ఎఐఎస్‌ఎఫ్ మద్దతు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3వ తేదీ నుంచి ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు చేస్తున్న నిరవధిక బంద్‌కు ఎఐఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతును ప్రకటించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదలపై నిర్లక్ష్యం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఎఐఎస్‌ఎఫ్ విమర్శించింది. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చాక వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్నా ఫీజు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో కళాశాలల వారు బంద్ చేస్తే దసరా, దీపావళి లోపు రూ.1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మాట తప్పి కేవలం రూ.300 కోట్లు విడుదల చేశారని తెలిపారు. నవంబర్ 3వ తేదీ నుండి కళాశాలలు బంద్ చేస్తామని యాజమాన్యాలు ప్రకటించి పది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం వారితో చర్చించకుండా వారికి బకాయిలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసి విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ యాజమాన్యాలకు ఇవ్వాల్సిన బాకాయలు ఇవ్వకుండా పెండింగ్ బకాయిలు అడిగినందుకు విజిలెన్స్ తనిఖీల పేరిట ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.8000 వేల కోట్ల ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని వారు ప్రశ్నించారు. ఫీజు బకాయిల విడుదల లేక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు అప్పులు చేసి మరి ఫీజులు కట్టే పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థుల చదువులకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం వెంటనే కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి బంద్ విరమింపజేసి పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని వారు కోరారు. లునట్లయితే కళాశాలల బంద్ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.

# కెటిఆర్‌పై ఎన్నికల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయాలి


మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో జూబ్లీహిల్స్ ఓటర్లను కొనుగోలు చేసే పద్ధతిలో ఓటుకి 5 వేలు అడుక్కోండి అని కెటిఆర్ చెప్తున్న మాట అక్షేపణీయం.. ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ పక్షాన పిర్యాదు చేసామని హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌రావు తెలిపారు. ఓటుకు 5 వేల చొప్పున ప్రస్తావన తెచ్చిన అంశాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకొని కెటిఆర్‌పై కేసు పెట్టాలని పేర్కొన్నారు. చరిత్రలో అందరికీ తెలుసు హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కెటిఆర్‌దే అని అన్నారు. ప్రజల అభిమానంతో అభివృద్ధి చేస్తూ.. మరింత అభివృద్ధి చేస్తామని విశ్వాసం కలిగిస్తూ ఓట్లు అడుగుతున్నాం అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరి కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు. తాము 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,వడ్డీలేని రుణాలు, నూతనంగా ఉద్యోగాలు ఇచ్చాం, హైదరాబాద్ అభివృద్ధి చేస్తూ డ్రింకింగ్ వాటర్ ,డ్రైనేజీ, రోడ్లు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాం అందుకే తమ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను ప్రజలు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.

## కొన్నిరోజుల్లో.. అధికారంలోకి బిఆర్ఎస్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేవలం ఐదేళ్ల కోసమే రేవంత్ రెడ్డిని గెలిపించారని, సరిగ్గా పాలించకపోతే బుద్ధి చెప్పి ఇంటికి పంపిస్తారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శనివారం రాత్రి రహమత్‌నగర్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా కెటిఆర్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేవలం 500 రోజుల సమయమే ఉందన్నారు. 500 రోజుల తర్వాత బిఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని, కెసిఆర్ తిరిగి సిఎం కాబోతున్నారని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఓటు వేయకపోతే పథకాలను రద్దు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి ధమ్కీలు ఇస్తున్నాడని ఆరోపించారు. ఎగిరెగిరి పడితే ప్రజలు పెట్టే వాతలకు నీ ప్రభుత్వమే ఆగమయ్యే రోజు దగ్గరలోనే ఉందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలంటే మాగంటి గోపీనాథ్‌కు ఎంతో అభిమానం ఉండేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు పెట్టే వాతలకు రేవంత్ రెడ్డికి బుద్ధి రావాలన్నారు. ఎన్‌టిఆర్ హిల్స్‌లో బ్రహ్మాండమైన స్టేడియం కట్టి మాగంటి గోపీనాథ్ పేరు పెడతామని తెలిపారు.




**మొయినాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం**
రంగారెడ్డి జిల్లా

క్రింది అంశాల కోసం కొటేషన్లు కోరబడుచున్నవి:
1. మున్సిపల్ కార్యాలయం మరియు వార్డు కార్యాలయాల్లో సిసిటివి నెట్‌వర్క్, టివి మరియు ఇతర సంబంధిత ఉపకరణాలు ఏర్పాటు.
2. మొయినాబాద్ మున్సిపాలిటీలోని అన్ని విభాగాలకు స్టేషనరీ మరియు కంప్యూటర్ల కొనుగోలు.
3. మొయినాబాద్ మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనుల కోసం డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) తయారీ చేయుటకు ప్రతిపాదన (RFP) కోసం అభ్యర్థన. రూ.10,000/- (పది వేల రూపాయలు) విలువైన DDని కమిషనర్, మొయినాబాద్ మున్సిపాలిటీ పేరుతో జతపరచాలి. టెండర్‌ను 03.11.2025 తేదీ మధ్యాహ్నం 2.00 గంటల లోపు షెడ్యూల్ చేయాలి. టెండర్లను స్వీకరించడానికి చివరి తేదీ 05.11.2025 సాయంత్రం 4.00 గంటల వరకు. (రూ.10,000/- DD తిరిగి ఇవ్వబడదు)
4. మొయినాబాద్ మున్సిపాలిటీలో ఇతర అభివృద్ధి పనులు, K2 టెండర్ పనులు మరియు ఇతర పనులు.

**కొటేషన్లు సమర్పించడానికి చివరి తేదీ: 05.11.2025 సాయంత్రం 4.00 గంటల వరకు.**

జతపరిచినది: టెండర్ నోటీసు — సం/- కమిషనర్, మొయినాబాద్ మున్సిపాలిటీ

DIPR R.O. No. : 10110-PP/CL/ADVT/1/2025-26, Date: 01-11-2025

**కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం**
ఇ-మెయిల్: knrcmnr@rediffmail.com

ప్రతిపాదన కోసం అభ్యర్థన (RFP)

నెం. E1/DB/MCK/8201/RFP-Biogas/MCK/2025-26, తేదీ: 01.11.2025

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద టర్న్ కీ ప్రాతిపదికన & రెండు (2) సంవత్సరాల పాటు ప్లాంట్ ఆపరేటింగ్ & నిర్వహించడం మరియు 3 TDP వేరు చేయబడిన మున్సిపల్ వ్యర్థాల సేంద్రీయ భిన్నాన్ని ఉపయోగించి వంట ఇంధనం మరియు విద్యుత్ ఉత్పత్తి కోసం బయోగ్యాస్ ఉత్పత్తి కోసం (గ్రిడ్/ఆఫ్ గ్రిడ్‌కు, ఆచరణాత్మక అమలు కోసం తక్కువ ఖర్చుతో సాధ్యమయ్యేది) CSIR- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (CSIT-IICT), అనారోబిక్ గ్యాస్ లిఫ్ట్ రియాక్టర్ (AGR) టెక్నాలజీ ఆధారంగా బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదన కోసం అభ్యర్థన (RFP).

ఆర్‌ఎఫ్‌పి సమర్పణకు ప్రారంభ తేదీ & సమయం : 03.11.2025న సా.04.00గం.లకు.
ఆర్‌ఎఫ్‌పి సమర్పణకు ఆఖరి తేదీ & సమయం : 11.11.2025న సా.04.00గం.ల వరకు.

మరిన్ని వివరాలకు www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సం/- కమిషనర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్.

DIPR R.O. No. : 10054-PP/CL/ADVT/1/2025-26, Date: 01-11-2025

## ఆటో పల్టీ... విద్యార్థులకు గాయాలు

ప్రజాపక్షం/నూతనకల్ : ఆటో పల్టీ కొట్టి ముగ్గురు విద్యార్థులకు గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మద్దిరాల మండలం చౌళ్ళతండ నుంచి విద్యార్థులను మండల కేంద్రంలోని విజయమేరి పాఠశాలకు తీసుకొని వస్తూ ఉండగా మండల కేంద్రంలో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఎదురుగా వచ్చిన వ్యక్తిని తప్పించబోయి ఆటో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి లావుడ్య యశ్వంత్, 5వ తరగతి విద్యార్థి మనీషాతో పాటు మరో విద్యార్థికి గాయాలయ్యాయి. గాయపడిన విద్యార్థులకు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం పాఠశాల యాజమాన్యం 108 వాహనంలో సూర్యాపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/ కోదాడ: ప్రజాసంక్షమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో కల్యాణలక్ష్మి, షాధిమూబారక్ చెక్కుల పంపిణీ ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజవర్గ వ్యాప్తంగా 192 మంది లబ్దిదారులకు ఒక కోటి, 93 లక్షల రుపాయల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. అనంతగిరి మండలం 28 మందికి, చిలుకూరు మండలానికి 22 మంది, కోదాడ మండలానికి 72 మందికి, మునగాల మండలానికి 16 మందికి, నడిగూడెం మండలానికి 43 మం దికి, మోతే మండలానికి 11 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.





## తడిసిన పత్తిని కొనుగోలు చేయాలి

ప్రజాపక్షం/చిట్యాల: మొంతా తుఫాను సమయంలో తడిసిన, రంగు మారిన పత్తిని సిసిఐ అధికారులు కొనుగోలు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. పత్తి కొనుగోలు విషయంపై స్థానిక సిసిఐ అధికారులకు పార్టీ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కొనుగోలు నిభందనలను సడలించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. నాణ్యత, తేమ శాతం పేరుతో పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం చేసి వారికి ఆర్థిక నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆరుగాలం కష్టపడి పంటను పండించిన రైతు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని శ్రవణ్ కుమార్ కోరారు. వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి ఎండి అక్బర్, పట్టణ కార్యదర్శి షేక్ షరీఫ్, అంజయ్య పాల్గొన్నారు.

## జూదం ఆడిన ఐదుగురు అరెస్ట్

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్కటపల్లి గ్రామం శివారులో జూదం ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయంలో చోటుచేసుకుంది. అదే రోజు రాత్రి 9 గంటలకు కేసు నమోదు చేసినట్లు వలిగొండ ఎస్ఐ వి.యుగేందర్ తెలిపారు. పోలీసుల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు పబ్బు శంకరయ్య అనే రైతు భూమిలోని గూడెంలో ఐదుగురు వ్యక్తులు డబ్బులు పెట్టి కార్డులు ఆడుతూ జూదంలో పాల్గొంటున్నట్లు గుర్తించారు. అరెస్టైన వారు అకుల మహేందర్(37), ఎర్పుల శ్రీశైలం (36), మీసాల శేఖర్ (30), రాసని దేవ (39), మీసాల ప్రసాద్ (29) వీరంతా వర్కటపల్లి గ్రామానికి చెందినవారని పోలీసులు తెలిపారు. పోలీసులు అక్కడ నుంచి రూ.2,430 నగదు, ఒక సెటు ప్లేయింగ్ కార్డులు, ఐదు మొబైల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుండి స్వీకరించిన ఒప్పంద ప్రకటనలు (Confessions) మరియు స్వాధీనం చేసిన వస్తువుల ఆధారంగా, పోలీసులు క్రైమ్ నంబర్ 336/2025 కింద సెక్షన్ 3 & 4, తెలంగాణ గేమింగ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.

## ప్రజలకు అందుబాటులో పోలీసులు

నేరేడుగొమ్ము పోలీస్‌స్టేషన్ సందర్శించిన ఎఎస్‌పి మౌనిక



ప్రజాపక్షం/చందంపేట: చందంపేట మండలం నేరడుగొమ్ము పోలీస్ స్టేషన్‌ను శనివారం ఏఎస్పి మౌనిక సందర్శించారు. ఈసందర్భంగా ఆమె పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి, త్వరితగతిన కేసులను పరిష్కరించాలని సూచించారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి వినాయక నిమజ్జనం సందర్భంగా బందోబస్తులో పాల్గొన్న పోలీస్ వాలంటీర్లను అభినందించి ప్రశంసా పత్రాలు, షిల్డ్‌లను అందజేసి వారిని ఉత్తేజ పరిచారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామాలలో ఎక్కడ సమస్య అని తెలిసిన వెంటనే వాటిని పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని, గంజాయి వంటి మత్తు పదార్థాలను ఎవరైన రవాణా చేస్తూ తమకు సమాచారం అందించాలని తెలిపారు. వైజాగ్‌కాలనీ వెళ్ళే పర్యటకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అవసరం ఉన్న చోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి, ప్రమాదాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐ బీసన్న, ఎస్ఐ నాగేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రిప్ సేద్యానికి 90శాతం సబ్సిడీ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పండ్ల తోటల సాగుకు డ్రిప్ సేద్యానికి 90శాతం సబ్సిడి ఉద్యానవన శాఖ ఇవ్వనున్నట్లు ఆ శాఖ డివిజన్ అధికారి నసీమామెహరిన్ తెలిపారు. శనివారం మండలంలోని నందిపాడు వినత్తనాభివృద్ధి సంస్థ క్షేత్రం, ఐలాపురం గ్రామాల్లో నిమ్మ తోట సాగుకు ధరఖాస్తు చేసుకున్న వారి భూములను సాగుకు అనుకూలంగా ఉన్నాయా లేవా అని పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ నందిపాడు ఫారంలోని రెండు ఎకరాల్లో, ఐలాపురం గ్రామంలో గాదె వాగ్దేవి ఆరు ఎకరాల్లో నిమ్మతోట వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని ఆయా క్షేత్రాల్లో భూముల సారం, నీటి లభ్యత పరిశీలించామన్నారు. మొక్కలు నాటేందుకు గుంతలు తీయాలని కోరారు. ఎరువులు వాడే విధానం, మొక్కలు నాటే పద్ధతి రైతుకు వివరించామన్నారు. నందిపాడు సీడ్ ఫారంలో 20 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి సలహాలు చేశామన్నారు.

## గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

ప్రజాపక్షం/చండూరు : రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటవ తేదీన ప్రారంభించ గాంధీజీ ఫౌండేషన్ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు 23వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చండూరు మండల విద్యాధికారి ఊట్కూరి సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భగవంతుడు ఎవ్వరికి ప్రత్యక్షంగా కనబడడని ,సహాయం చేసే వ్యక్తులలోనే భగవంతుడు ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్ ,పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్ ,గోపి తదితరులు పాల్గొన్నారు.



# శిశు విక్రయాలు, బాలికలపై లైంగిక దాడులు సిగ్గుచేటు

శిశు విక్రయాలు జరిగితే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తప్పవు

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: ఎక్కడైనా శిశు విక్రయాలు జరిగితే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.ఆడబిడ్డను కాపాడుకోవడంలో భాగంగా జిల్లాలో శిశువిక్రయాలు, బాల్య వివాహాలు, బాలికలపై లైంగిక దాడుల వంటివి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని సంక్షేమ శాఖల అధికారులు ఆర్‌సిఓలు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లాలో ఎక్కడ శిశు విక్రయాలు జరగకుండా, అలాగే బాల్య వివాహాలు,హాస్టల్ విద్యార్థులపై లైంగిక దాడులు వంటివి జరగకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో ఇటీవల శిశువిక్రయాలు,బాల్య విద్యార్థులపై లైంగిక దాడులు, బాల్యవివాహాలు, తదితర సంఘటనల నేపథ్యంలో శనివారం ఆమె తన చాంబర్లో సంక్షేమ అధికారులు, ఆర్‌సిఓలతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి చెందిన సమాజంలో ఇంకా శిశు విక్రయాలు, బాలికలపై లైంగిక దాడుల వంటివి జరగడం సిగ్గుచేటని అన్నారు. అన్ని శాఖలు ఈ విశయాలపై క్షేత్ర స్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, బిడ్డలను కన్న ఏ తల్లి దండ్రులు శిశువులను అమ్మడం ,దత్తత ఇవ్వడం వంటివి చేయకుండా ఉండాలని కోరారు. వచ్చేవారం సిడిపిఓలు,సూపర్‌వైజర్లతో ఈ విషయంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండలాలలో అన్ని పాఠశాలలు ,కేజీబీవీలు,రెసిడెన్షియల్ స్కూళ్లను తిరిగి ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమాధికారి కృష్ణవేణి, గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్,సాంఘిక సంక్షేమ డిడి శశికళ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, జిల్లా ఉప వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు ఉన్నారు.

**సెట్విన్ ఆధ్వర్యంలో శిక్షణ :** సెట్విన్ ఆధ్వర్యంలో చదువుకున్న యువత, విద్యార్థులకు వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ప్రత్యేకించి విద్యార్థినులకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్య పూర్తయిన తర్వాత వెంటనే ఉద్యోగ అవకాశాలు లభించేలా ఒక ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. శనివారం ఈ విషయంపై సెట్విన్ ప్రతినిధులు, జిల్లా అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు.అంతకుముందు సెట్విన్ ప్రతినిది రేణుక మాట్లాడుతూ చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సాంకేతిక నైపుణ్యం ఉంటే జీవితంలో రాణించడానికి అవకాశం ఉందని,సెట్విన్ ద్వారా సుమారు 30 కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, తమ శిక్షణ కాలం కేవలం మూడు నుండి ఆరు నెలలు మాత్రమే ఉంటుందని, దీని ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి డిప్లమా సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

ప్రజాపక్షం/ఆలేరు : భారత కమ్యూనిస్టు పార్టీ పున్నబోయిన రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ అకాల వర్షాలతో తుపానుతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని పంటను అంచనా వేయాలని అదేవిధంగా పత్తి, వరి నష్టమైన పంటలను కొనుగోలు చేసి రైతులకు ఆదుకోవాలని పిలుపునిచారు. ఈ నెల 6న ఆలేరు మండలంలో యాదాద్రి భువనగిరి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే కౌన్సిల్ సమావేశానికి సభ్యులు హాజరు కావాలని పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, సిపిఐ టౌన్ కార్యదర్శి పొట్టి పౌన శ్రీనివాసరాజు, ఏఐటియుసి సివిల్ సప్లై జిల్లా అధ్యక్షులు హమాలి సంఘం అధ్యక్షుడు పల్లె శీను, సామి, నర్సింహులు పాల్గొన్నారు.



## తూకంలో మోసం జరిగితే సహించేదిలేదు

తేమశాతంతో పరిమితి లేకుండా వడ్లను కొనుగోలు చేయాలి

సిపిఐ, రైతు సంఘం నేతల డిమాండ్



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ, రైతు సంఘం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో జరుగుతున్న మోసాలను సిపిఐ నాయకులు గుర్తించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక్కో బస్తా 40 కిలోల 600 గ్రాములు తూకం వేయాల్సి ఉండగా 41 కిలోల పైగా తూకం వేయడం పట్ల వారు ఆగ్రహించారు. తూకంలో రైతులను మోసం చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ అధికారిని పావని వచ్చి తూకంలో తేడాలను సవరించాలని ఆదేశించారు. ఉన్నత అధికారుల సమాచారం తెలుసుకున్న తర్వాత తేమ శాతం ఉన్న ధాన్యాలను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, రైతు సంఘం సీనియర్ నాయకుడు తోకల రాంరెడ్డి, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పల్లె మల్లారెడ్డి, నల్లవెల్లి ముత్యాలు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సిపిఐ మండల కార్య వర్గ సభ్యులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, మంచాల జంగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, పట్టణ సిపిఐ సహాయ కార్యదర్శి పందుల యాదగిరి, పల్లె గోపాల్ రెడ్డి, పబ్బు మారయ్య, పల్లె రాములు పాల్గొన్నారు.



## రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ : ప్రభుత్వం చేతకాని తనం ఓ వైపు, ప్రకృతి ప్రకోపం ఓ వైపు తో అన్నదాతలు బలైయ్యారని మాజీమంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.శనివారం నల్లగొండ మండల పరిధిలోని ఆర్జాలబావిలో గల ఐకెపి కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధాన్యాన్ని పరిశీలించి, రైతులను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా మంత్రులు కమిషన్లు, సంపదన మీదనే దృష్టి సారించారని అదేవిధంగా విదేశీ టూర్ల ల్లో జల్సాలు చేస్తున్నారని ఆరోపించారు. వారి దృష్టి అంత దోచుకోవడం మీదనే ఉన్నదని రైస్ మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు లంచాలు మింగి వారికి సాగిల పడ్డారన్నారు. మంత్రులు, మిల్లర్లు రైతులను పిక్కు తింటున్నారని ఎక్కడ చూసినా మొలకలు వచ్చిన డాన్యం కనబడుతుందని పత్తి రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ జెడ్పిటిసిలు తండు సైదులు గౌడ్,తుమ్మల లింగస్వామి,మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న ఉన్నారు.

## సంక్షేమ బోర్డు పరిరక్షణకు ఉద్యమం : ఎఐటియుసి

ప్రజాపక్షం/డిండి: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం కార్మికులు ఉద్యమాలను తీవ్రతరం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ఖానాపూర్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశానికి ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో ప్రమాదవశాత్తు, సహజ మరణం చెందిన క్లైమ్‌లను ఇన్సూరెన్స్ కంపెనీలకు తాకట్టుపెట్టిన ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేయడం బాధాకరమన్నారు. లేబర్ డిపార్ట్‌మెంట్ గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకి బీమా పేరుతో 250 కోట్లు అప్పజెప్పడం దుర్మార్గం అని ఆరోపించారు. రాష్ట్రంలో 15లక్షలకు పైగా భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో నమోదు అయి ఉన్నారని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు క్లైమ్‌లు, బీమా కంపెనీల అగ్రిమెంట్‌లు వెంటనే రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. వివాహ కానుక, ప్రసూతికి రూ. 50వేలు, సహజ మరణానికి రూ. 2లక్షలు, ప్రమాదవాశాత్తు మరణానికి రూ. 10లక్షల కు పెంచి ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కాకుండా పాత పద్దతిలోనే ఇవ్వాలని, తంబు విధానాన్ని రద్దు చేసి పాత పద్దతినే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి దేవయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్, జైపాల్ పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా తాటికొండ శ్రీను, ఉపాధ్యక్షులుగా శ్రీను, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, సహాయ కార్యదర్శులుగా సైదమ్మ, దుర్గమ్మ, కోశాధికారిగా సైదులు, 12 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.




## నేత్రదానం మానవత్వానికి చిహ్నం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ప్రతి ఒక్క నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటిచూపును అందిస్తుందని నేత్రదానానికి వయస్సుతో సంబంధం లేదని కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు బీపీ షుగర్ థైరాయిడ్ మొదలకు సమస్యలతో బాధపడుతున్న వారు కూడా నేత్రదానం చేయించవచ్చని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు. పట్టణంలోని పెద్ద బండ ప్రాంతానికి చెందిన చింతల మారమ్మ,శాంతినగర్ ప్రాంతానికి చెందిన బోధనపు వెంకట్ రెడ్డి,వేములపల్లి మండలం, ఎరుకల గుట్ట గ్రామానికి చెందిన పల్లా సైదయ్య వేరు వేరుగా స్వర్గస్తులైనారు. వీరి బంధువులు,కుటుంబ సభ్యుల సహకారంతో ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు ఆధ్వర్యంలో టెక్నీషియన్ రమేష్‌చే నేత్రదాన సేకరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : రోడ్డు ప్రమాదాలు ఏ సమయంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎలాంటి సందర్భాల్లో జరుగుతున్నాయని అధ్యయనం చేసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి కె నరసింహ పోలీస్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా శనివారం జాతీయ రహదారి 65పై గల, ఖమ్మం జాతీయ రహదారిపై మలుపు, రాయిని గూడెం, పిల్లలమర్రి జంక్షన్, కొత్తమార్కెట్ రోడ్డు జంక్షన్, ఎఫ్‌సిఐ గోదాం వద్ద రోడ్డు ప్రమాద స్థలాలు, బ్లాక్ స్పాట్స్‌ను సంబంధిత అధికారులతో కలిసి ఎస్‌పి పరిశీలించారు. రోడ్డు అథారిటి అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ ప్రమాద స్థలాలను నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్‌స్పాట్స్ వద్ద, మూలల వద్ద, గ్రామాల వద్ద హెచ్చరిక బోర్డులను, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగడానికి గల కారణాలను అధ్యయనం చేసి ఇంజనీరింగ్ లోపాలను సవరించాలని, లైటింగ్ ఏర్పాటు చేయడం, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం, వేగ నియంత్రణ పాటించడం, పొదలు తొలగించడం, డ్రింకింగ్ లైట్స్ పెట్టించడం లాంటి చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కమిటిలు ప్రమాదాల నివారణకు పటిష్టంగా కృషి చేయాలని ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్నకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, రూరల్ సిఐ రాజశేఖర్, పట్టణ సిఐ వెంకటయ్య, ఎస్ఐలు బాలు నాయక్, శివతేజ, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహనదారుల అవస్థలు

వర్షం నీటితో రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు మునక

నాలుగు రోజులుగా చిట్యాలలో ట్రాఫిక్ జామ్




ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై గత నాలుగు రోజులుగా వాహనదారులు ఒక వైపు, ట్రాఫిక్ సమస్యతో పట్టణ ప్రజలు మరో వైపు తీవ్ర అవస్థలకు గురౌతున్నారు. పట్టణంలో జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ పనులతో ఇరువైపుల రోడ్లు ఇరుకుగా మారి నిత్యం ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, గత నాలుగు రోజుల క్రితం కురిసిన మొంథా తుఫానుతో పట్టణంలోని పోతురాజు కుంటకు సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి కిందికి వరద నీరు చేరి మోకాలు లోతు నిల్వ ఉంటుండటంతో రహదారిపై హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళే ప్రయాణం చేసే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. బ్రిడ్జి క్రిందకు కుంట నుండి నీరు వరద రూపంలో చేరుతుండటంతో వాహనాలు అతి నెమ్మదిగా కదులుతున్నాయి. దీంతో జాతీయ రహదారిపై సుమారు 6 కిలోమీటర్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. పట్టణంలో ఫ్లైఓవర్ పనుల కారణంగా మామూలుగానే పట్టణ ప్రజలు అనేక ట్రాఫిక్ సమస్యలతో సతమతమౌతుండగా రైల్వే బ్రిడ్జి కింది నుండి వాహన రవాణ వ్యవస్థ స్థంబించిపోతుండటంతో వారి కష్టాలు రెట్టింపయ్యాయి. అధికారులు ట్రాఫిక్ సమస్యలపై వెంట వెంటనే స్పందిస్తే కొంత మేరకైన వాహనదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలిగిపోయే అవకాశాలుంటాయి. తమకు ఎదురౌతున్న సమస్యలను తొలిగించే చర్యలు వెంటనే చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.

## రాజయోగ శిక్షణతో విద్యా వ్యవస్థలో అద్భుతాలు

బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో విద్యావేత్తల సదస్సు

ప్రజాపక్షం/బీబీనగర్ : సమాజానికి మూల స్తంభం అయినటువంటి విద్యా వ్యవస్థలో నైతిక విలువలు, రాజయోగ శిక్షణ ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని సైలెన్స్ రీ ట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి కే రాజకుమారి బికే సునీత పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మహదేవ్పూర్ గ్రామంలో గల బ్రహ్మకుమారి సైలెంట్ రీ ట్రీట్ సెంటర్‌లో వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సర్ విద్యావేత్తల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి సైలెన్స్ ట్రీట్ సెంటర్ నిర్వాహకులు మాట్లాడుతూ పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి కారణంగా అనేక రుగ్మతలు తలెత్తుతున్నాయని, దీనిని నివారించేందుకు ధ్యాన సాధన, నైతిక విలువలపై శిక్షణ చక్కని పరిష్కార మార్గాలు అవుతాయని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. బ్రహ్మ కుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్‌లో రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల నుంచి ప్రొఫెసర్లు, అధ్యాపకులు ఇందులో పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తిని, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమంలో ప్రాక్టికల్ యాక్టివిటీల ద్వారా మెలకువలు నేర్పించారు. ఈ సదస్సులో మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఉస్మానియా వర్సిటీ మాజీ వీసీ టి.తిరుపతి రావు, ఉస్మానియా, అనురాగ్ వర్సిటీల మాజీ వీసీ ఎస్.రామచంద్రం,'రాజయోగ థాట్ ల్యాబ్'శిక్షకులు బి.కె.మూఖేష్, బి.కె.చిత్ర, బి.కె.సుప్రియ, వివిధ కాలేజీల డీన్‌లు, లెక్చరర్లు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.





# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## సిఎం లేదా నేను చెబితేనే... నాయకత్వ మార్పుపై డికె

**బెంగళూరు:** కర్నాటకలో కొంతకాలంగా ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల తన తండ్రి రాజకీయ భవిష్యత్తుపై సీఎం సిద్ధరామయ్య కొడుకు చేసిన వ్యాఖ్యలతో ఈ వార్తలు మళ్లీ తెరపైకి వచ్చాయి. నవంబరులో సీఎంమార్పు ఉండొచ్చన్నప్రచారం జోరందుకుంది. కథనాలను ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి కొట్టిపడేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని నేతలందరూ ఐక్యతతో ఉన్నారని, ప్రస్తుతానికి తమకు మరో నాయకుడిని వెతకాల్సిన అవసరం లేదన్నారు.ఏ విషయమైనా సీఎం లేదా తాను చెబితేనే నమ్మాలని,మరెవరిమాటలనుపట్టించుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రస్తుతం తమ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపైనే దృష్టి పెట్టిందని, తప్పుడు వార్తలపై కాదని డికె హితవు పలికారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో తన అనుబంధం ముందులాగానే కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో సీఎం మార్పు విషయంలో వినిపిస్తున్న ఊహాగానాలకు తెరపడినట్లు అయింది.

## అక్టోబరులో యుపిఐ లావాదేవీలు 20.70 బిలియన్లు




**న్యూఢిల్లీ:** పండుగ సీజన్ కావడంతో అక్టోబరులో డిజిటల్ చెల్లింపులు సరికొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా పెరిగి నూతన రికార్డులను నెలకొల్పింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం... అక్టోబరులో యూపీఐ ద్వారా జరిగిన లావాదేవీలు 20.70 బిలియన్లుగా నమోదైంది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 25 శాతం వద్ధి నమోదైంది. విలువ పరంగా చూస్తే అక్టోబరులో రూ.27.28 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. ఇక రోజువారీ లావాదేవీల విలువ సగటున రూ.87,993 కోట్లు. ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం అధికం. 2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. 2017 జూన్‌లో లావాదేవీలు రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా... ఈ ఏడాది సరికొత్త రికార్డుకు చేరాయి.

## బిహార్‌లో 'డబుల్ ఇంజిన్' లేదు

### ఎన్‌డిఎది విభజన రాజకీయాలు : ప్రియాంక

**ప్రతీది ఢిల్లీ నుంచి నియంత్రించబడుతుంది**

**బెగుసరాయ్ :** ఎన్‌డిఎ ప్రభుత్వం విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, నిజమైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు నకిలీ జాతీయ వాదాన్ని ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. బిహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రియాంకా, రాష్ట్రంలో నిరుద్యోగం, వలస సమస్యలను ఎన్‌డిఎ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. 'ప్రజలను బిజెపి ప్రభుత్వం బలహీనపరచింది. వారు ఇరవై ఏళ్లుగా అధికారంలో ఉన్న ఈ ప్రభుత్వం బలహీనంగా మారింది. వారు మీ ఓటును ప్రమాదంలో పడేశారు. వారు విభజన రాజకీయాలను అనుసరిస్తున్నారు. తద్వారా మతాల మధ్య, కులాల మధ్య శత్రుత్వం ఏర్పడుతుంది. మిమ్మల్ని దృష్టి మరల్చడానికి, వారు ఏదో ఒక అంశాన్ని లేవనెత్తుతున్నారు. ఓటు హక్కు భారత రాజ్యాంగం ఇచ్చిన వరం. ఎన్‌డీఏ ప్రభుత్వం ఆ హక్కును, ఇసితో కలిసి బలహీనపరిచిందని అన్నారు. రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించారు. మీ హక్కులు తగ్గిస్తున్నారు. మీరు పొందుతున్న అన్ని ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలను బలహీనపరుస్తున్నారు. దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు, పరిశ్రమలను నెలకల్పింది కాంగ్రెసే. ఎన్‌డిఎ హయాంలో దేశంలో ప్రైవేటీకరణ తీవ్రమైంది' అని ప్రియాంక అన్నారు. 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుస్తోందని మోదీ చెబుతున్నారు. డబుల్ ఇంజిన్ ఏం లేదు. సింగిల్ ఇంజిన్ మాత్రమే ఉంది. అది ఢిల్లీ నుంచి నడుస్తుంది. మీ మాట వినడానికి ఎవరు లేరు. మీ సిఎం మాట వినడానికి కూడా ఎవరు లేరు. నీతీశ్ కుమార్‌కు ఎలాంటి ఆధారం లేదు. అంతా కేంద్రం నుంచే నడిచే పరిస్థితి బిహార్‌లో నెలకొంది. విదేశాల్లోని పెద్దపెద్ద వ్యాపారులకు భూమిని కేటాయిస్తున్నారు. మీకేం అందుతోంది. ఇప్పుడు అవకాశం వచ్చింది. మేలుకోకపోతే మీ భవిష్యత్ మీ చేతిలో ఉండదు. ఏదీ మారదు' అని ప్రియాంక గాంధీ అన్నారు.



**'నిరుద్యోగ్య సమస్యను పరిష్కరించడంలో బిజెపి విఫలం**

బిహార్‌లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఎన్‌డిఎ ప్రభుత్వం విఫలమైందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. దాని ఫలితంగా ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని విమర్శించారు. 'ప్రధానమంత్రి, సిఎంలు, హోంమంత్రి, బిజెపి అగ్రనేతలు అందరూ బిహార్ వచ్చినప్పుడల్లా గతం లేదా భవిష్యత్తు గురించే మాట్లాడుతున్నారు. ఎప్పుడూ నెహ్రూ, ఇందిరా గాంధీ అది చెడగొట్టార, ఇది నాశనం చేశారు అనే మాట్లాడతారు. కానీ మీరు ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడుగుతున్నారా? నిరుద్యోగం, వలసల గురించి ప్రస్తావించారు ద్రవ్యోల్బణంలో మీరు ఎలా జీవిస్తున్నారో తెలుసుకుంటున్నారా? బిహార్‌లో ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశవ్యాప్తంగా ప్రజలు వలస వెళ్లాల్సి వస్తోంది. కేరళ నుంచి కశ్మీర్ వరకు ప్రజలు బిహార్‌ను వదిలి వెళ్తున్నట్లు నే చూశా. కశ్మీర్‌లో రోడ్డు నిర్మిస్తున్న కార్మికుడిని ఎక్కడి నుంచి వచ్చావ్ అని ప్రశ్నించగా బిహర్ అని సమాధానిమిచ్చాడు' అని ప్రియాంక గాంధీ తెలిపారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బిజెపి కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

## పరిణతితోనే హామీలు



**పట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ దూకుడు పెంచాయి. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రచార జోరు పెంచారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తేజస్వి హామీ ఇచ్చారు. ఈ హామీ అమలు చేయడంలో సాధ్యాలపై మీడియా ఆయనను ప్రశ్నించగా... అందుకు తేజస్వి బదులిస్తూ తనకు వయసు లేకపోవచ్చు కానీ... పరిణతి ఉందన్నారు. దాని ఆధారంగానే హామీ ఇచ్చానని చెప్పారు. ప్రతి కుటుంబానికో ప్రభుత్వ ఉద్యోగం, ఆర్థిక న్యాయం, సమ్మిళిత వద్ధితో బీహార్‌ను భారత్‌లోనే నంబర్ వన్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో తాను ముందుకువెళుతున్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలు ఉద్యోగాల కోసం, విద్యార్థులు కోచింగ్‌ల కోసం ఇళ్లు వదిలేసి ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని తేజస్వి స్పష్టంచేశారు. మూతబడిన జనపనార మిల్లుల పునరుద్ధరణ, ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఐటీ పార్కులు, సెజ్‌ల అభివద్ధి, బీహార్‌ను విద్యా కేంద్రంగా మార్చడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. అభివద్ధి బీహార్‌లోని ప్రతి ఇంటి గుమ్మం ముందుకు చేరుకునేలా చర్యలు తీసుకుంటూ... స్వయం సమద్ధిగల రాష్ట్రాన్ని సష్టిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పర్యాటక రంగాన్ని అభివద్ధి చేయలేకపోయాయని తేజస్వీ యాదవ్ విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే బీహార్‌ను పర్యాటకంగానూ అభివద్ధి చేసి... దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

## 'కన్నడ'పై కేంద్రానికి నిర్లక్ష్యం

### హిందీని బలవంతంగా రుద్దుతున్నారు
### సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు :** కేంద్ర ప్రభుత్వంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బిజెపి సర్కార్ కన్నడ భాషను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. బలవంతంగా హిందీని రుద్దుతున్నారని, కన్నడ వ్యతిరేకులను వ్యతిరేకించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఫెడరల్ ప్రభుత్వం కర్ణాటక పట్ల సవతి తల్లి వైఖరిని అనుసరిస్తోందని సిఎం సిద్ధరామయ్య రాష్ట్ర స్థాపన దినోత్సవం సందర్భంగా తన ప్రసంగంలో పేర్కొన్నారు. 70వ కన్నడ రాజ్యోత్సవ వేడుకలను శనివారం పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ నిర్వహించింది. కేంద్రానికి రాష్ట్రం రూ.4.5 లక్షల కోట్ల ఆదాయాన్ని అందిస్తుందని, కానీ దానికి రావాల్సిన హక్కును నిరాకరించిందని, బదులుగా చాలా తక్కువ మొత్తాన్ని ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. కన్నడ భాషకు అన్యాయం జరుగుతోందని పేర్కొంటూ హిందీని రుద్దడానికి నిరంతరం ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశంలోని ఇతర భాషలను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకకు నిధులను నిరాకరిస్తున్నారన్నారు. కన్నడ భాష అభివృద్ధికి తగిన నిధులు నిరాకరించడం ద్వారా దానికి రాష్ట్రానికి తీవ్ర జరుగుతోందని మండిపడ్డారు. కన్నడ వ్యతిరేకులందరినీ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కన్నడ భాషను, దాని సంస్కృతిని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వివరించకుండా, విద్యలో కన్నడ భాషను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తాయని సిద్ధరామయ్య అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల పిల్లలు తమ మాతృభాషలోనే ఆలోచిస్తారు, నేర్చుకుంటారు, కలలు కంటారని, కానీ ఇక్కడ పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందన్నారు. భాషాపరమైన కారణాల వల్లే ఇంగ్లీష్, హిందీ మన పిల్లల ప్రతిభను బలహీనపరుస్తున్నాయని సిద్ధరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాషలో బోధనా మాధ్యమం కోసం ఒక వ్యవస్థను ప్రవేశపెట్టడానికి చట్టాలను తీసుకురావాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కేంద్రం ఈ దిశలో శ్రద్ధ వహించాలన్నారు. కన్నడను సవాళ్లను ఎదుర్కోవడానికి, కృత్రిమ మేధస్సు వల్ల కలిగే ఉద్యోగ నష్టాలను నివారించడానికి, అందుకు తగనట్లుగా యువతను సిద్ధం చేయడానికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కన్నడను ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన భాషగా మార్చడానికి సహాయం చేయాలని ఆయన పండితులు, సాంకేతిక నిపుణులను కోరారు. ఐటి యుగం ఇప్పుడు కృత్రిమ మేధస్సు యుగంలా మారిపోయిందని, దీనివల్ల ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చనే ఆందోళన కూడా ఉందన్నారు. కన్నడ భాష, సంప్రదాయం, సంస్కృతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగా, ఉపాధి ప్రభావితం కాకుండా కృత్రిమ మేధస్సు సవాళ్లను ఎదుర్కోవడానికి తమ భాషను సిద్ధం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. విద్యా సంస్కరణలను నొక్కి చెబుతూ శతాబ్దానికి పైగా పురాతనమైన 800 ప్రభుత్వ పాఠశాలలను మోడల్ సంస్థలుగా అప్‌గ్రేడ్ చేస్తామని సిద్ధరామయ్య చెప్పారు. మైనారిటీ వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి, మదర్సా విద్యలో భాగంగా ప్రాథమిక కన్నడను బోధిస్తున్నారని, ప్రస్తుతం, 180 మదర్సాలలో కన్నడ బోధించబడుతోంది, దీనిని రాష్ట్రవ్యాప్తంగా 1,500 కు విస్తరిస్తామని చెప్పారు. ఏకీకరణ తర్వాత కర్ణాటక 69 సంవత్సరాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తూ, ముఖ్యమంత్రి ఆలూరు వెంకటరావు, అందనప్ప దొడ్డమేటి, గుడ్లెప్ప హల్లికేరి, సిద్ధప్ప కాంబ్లి, ఆర్ హెచ్ దేశ్‌పాండే, కౌజల్గి శ్రీనివాసరావు, కెంగల్ హనుమంతయ్య వంటి వ్యక్తులను గుర్తుచేసుకుంటూ, ఏకీకరణ ఉద్యమంలో అమరవీరులకు నివాళులర్పించారు. నేటి కర్ణాటక వారి పోరాట ఫలమన్నారు. కర్ణాటక అద్భుతమైన వృద్ధిని సాధించిందని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డిఐ) ఆకర్షించడంలో మరియు 2.5 శాతం నిరుద్యోగ రేటును జాతీయ సగటు కంటే చాలా తక్కువగా ఉంచిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'రాష్ట్రంలోకి రూ. 50,107 కోట్లకు పైగా ఎఫ్‌డిఐలు వచ్చాయి, ఇది భారతదేశ మొత్తం ఎఫ్‌డిఐలో 51 శాతం' అని ఆయన అన్నారు.



## ఆయుధాలు వీడండి

### ప్రజల్లోకి రండి : సహచరులకు మల్లోజుల విజ్ఞప్తి

**గడ్చిరోలి :** ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలని తన సహచరులకు మాజీ మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి విజ్ఞప్తి చేశారు. అడవులను వీడి ప్రజల మధ్యకు రావాలని కోరారు. అక్టోబర్ 14న మల్లోజున గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం విదితమే. కాగా, మల్లోజన వీడియోను శనివారం గడ్చిరోలి పోలీసులు మీడియాకు విడుదల చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) నేతృత్వంలోని నిషేధిత ఉద్యమం నుండి బయటపడాలని కోరుకుంటే తమ సహచరులు తన, లొంగిపోయిన మరో సహచరుడు రూపేష్ మొబైల్ ఫోన్ నంబర్లలో సంప్రదించాలని భూపతి తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ సభ్యుడు, సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శి సిపిఐ (మావోయిస్ట్) ప్రతినిధి అయిన భూపతి, అధికారం, భూమి కోసం సాయుధ పోరాటంలో పాల్గొన్న సహచరులు తమ చర్యలు తమను ప్రజల నుండి దూరం చేశాయని అర్థం చేసుకోవాలని ఇది 'మార్గ వైఫల్యాన్ని' చూపిస్తుందని అన్నారు. ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టులు హింస మార్గాన్ని విడిచిపెట్టి, లొంగిపోయి ప్రధాన స్రవంతిలో చేరి ప్రజలలో పనిచేయాలని మల్లోజుల సూచించారు. నిషేధిత సంస్థ కేంద్ర కమిటీ చుట్టూ జరుగుతున్న మార్పును గ్రహించినప్పటికీ సాయుధ పోరాటాన్ని విరమించుకోవడానికి ఇష్టపడకపోవడం వల్ల కఠినమైన వైఖరి అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు. తనను లొంగిపోయిన ఇతర నక్సలైట్లను 'గద్దర్' (దేశద్రోహులు) అని పి పిలుస్తూ కొందరు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆయన అన్నారు. అయితే ఎందుకు మావోయిస్టులు లొంగిపోవాలో రూపేష్ చాలా వివరంగా వివరించినట్లు భూపతి చెప్పారు. పరిస్థితి మారిపోయిందని, మావోయిస్టులు సాయుధ ఉద్యమాన్ని విడిచిపెట్టి చట్టం పరిధిలో పనిచేయాలన్నారు. దేశంలోని మేధావులందరూ, జనవాది ప్రేమియో (ప్రజాస్వామ్య ప్రేమికులు), ముఖ్యంగా గిరిజనుల శ్రేయోభిలాషులు తమ నిర్ణయాన్ని అర్థం చేసుకుని తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నానన్నారు. ఆయుధాలను నిషేధించాలనుకునేవారు, ప్రజలలో పనిచేయాలనుకునేవారు తనను, రూపేష్‌ను ఫోన్‌లో సంప్రదించవచ్చు అని ఆయన వీడియో సందేశంలో తెలిపారు. మహారాష్ట్ర–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టు ఉద్యమాన్ని వ్యాప్తి చేయడంలో ప్లాటూన్ కార్యకలాపాలను పర్యవేక్షించడం ద్వారా సహాయపడిన నిషేధిత పీపుల్స్ వార్ గ్రూప్ వ్యవస్థాపక సభ్యుడు భూపతి అధికారికంగా 60 మంది కేడర్లతో లొంగిపోయాడు. ఏడు ఎకె47 ఎస్, తొమ్మిది ఇన్సాస్ రైఫిల్స్‌తో సహా 54 ఆయుధాలను అప్పగించారు. అక్టోబర్ 17న ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో 200 మందికి పైగా కేడర్‌లతో పాటు రూపేష్ అలియాస్ సతీష్ ఆయుధాలు వదులుకున్నాడు. ఇది ఆ రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద సామూహిక లొంగుబాటుగా నిలిచింది.


**FORMAT C-1**

*(for candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India & Anr.)*

**Name and address of candidate** : **NAVEEN YADAV. V**
H.No.8-3-229/S/3/5, Rahmath Nagar,
Yousufguda Check post, Yousufguda,
Hyderabad – 500045.

**Name of Political Party** : **INDIAN NATIONAL CONGRESS**

**Name of Election** : **BYE ELECTION TO THE TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY**

**Name of Constituency** : **61-JUBILEE HILLS**

I, **NAVEEN YADAV. V,** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status Ofcase(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 575/2021 C.C No. 12608/2021 dt: 26-11-2021 | Examination of accused | U/S. 109, 505(2) & 506 of IPC. Abatement of any Offence, Conducting to public mischief and criminal intimidation |
| 2 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 95/2021 CC No. 11727/2021 dt: 27-10-2021 | Examination of accused | U/S. 506 of IPC. Criminal Intimidation |
| 3 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 93/2021 C.C No. 10432/2021 dt: 01-09-2021 | Examination of accused | U/S. 420 & 506 of IPC Cheating and Criminal Intimidation |
| 4 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 55/2021 C.C No. 8134/2021 dt: 30-06-2021 | Examination of accused | U/S. 341, 506, 509 r/w 143 of IPC Wrongful Restraint, Criminal Intimidation |
| 5 | III ACMM, Nampally, Hyderabad | FIR No. 395/2006, Jubilee Hills PS, Jubilee Hills, Hyderabad dt: 01-11-2006 | Summons to accused | Under section. 406, 420 & 506 of IPC. Criminal Breach of Trust, Cheating & Criminal Intimidation |
| 6 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 340/2021, Jubilee Hills PS, Jubilee Hills, Hyderabad Dt: 2-7-2021 | Under investigation | Under Section. 188, 419, 420, 427, 447, 467, 468 & 471 of IPC and under Section 3 of PDPP Act. Trespass and deliberate disobedience of Order. |
| 7 | XIV ACMM, Nampally, Hyderabad | FIR No. 655/2025, Madhura Nagar Police Station, Hyderabad Dt: 06-10-2025 | Under investigation | 123(1), 123(2) Representation of People Act, 1951, 170,171,174 of BNS. Bribery, undue influence, or illegal inducements during elections |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description ofoffence(s) & punishment imposed | MaximumPunishment Imposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |


## మాజీ మంత్రిపై దర్యాప్తునకు గవర్నర్ ఆమోదం



**చండీగఢ్:** శిరోమణి అకాలీ దళ్ మాజీ మంత్రి విక్రమ్ సింగ్ మజీతియాపై అక్రమాస్తులపై దర్యాప్తు చేపట్టేందుకు పంజాబ్ గవర్నర్ గులాబ్ చాంద్ కటారియా శనివారం అనుమతి ఇచ్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం ఆయన తన ఆమోదం తెలిపారు. సెప్టెంబరు ఎనిమిదో తేదీన పంజాబ్ క్యాబినెట్ చేసిన ప్రతిపాదన ఆధారంగా గవర్నర్ ఆ ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. మజీతియా వద్ద సుమారు 700 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. 2013లో డ్రగ్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్ ద్వారా సుమారు రూ.540 కోట్లు కుంభకోణానికి పాల్పడినట్లు కేసు నమోదైంది. మజీతియా నియోజకవర్గం నుంచి మజీతియా మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యారు. జూన్ 25న ఆయన్ను అమత్‌సర్‌లో అరెస్టు చేశా రు. అతడి ఇంటి నుంచి డిజిటల్ డివైస్‌లు, ప్రాపర్టీ డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రి కార్డులను విజిలెన్స్ బ్యూరో సీజ్ చేసింది. మొహాలీ కోర్టు ఆయనకు ఏడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. ఆ తర్వాత జూలై ఆరో తేదీన జుడిషియల్ కస్టడీలోకి తీసుకెళ్లారు. ఆగస్టు 22న విజిలెన్స్ బ్యూరో పూర్తి వివరాలతో అభియోగాలు నమోదు చేసింది. 200మంది సాక్షుల నుంచి 40వేల పేజీల ఆధారాలను సేకరించింది. 2013లో పంజాబ్‌లో సుమారు ఆరు వేల కోట్ల సింథటిక్ డ్రగ్ రాకెట్ చోటుచేసుకుంది. మాజీ డీఎస్పీ జగదీశ్ సింగ్ బోలాను ఈ కేసులో విచారించారు. డ్రగ్ కేసుతో మజీతియాకు సంబంధం ఉన్నట్లు జగదీశ్ విచారణలో వెల్లడించారు. అయితే డ్రగ్స్ కేసులను గతంలో కోర్టు కొ ట్టివేసింది. కానీ డబ్బు కుంభకోణం కేసులో మాత్రం విచారణ కొనసాగుతోంది.

## ఢిల్లీలో ప్రమాదకరస్థాయికి వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం...శనివారం ఉదయం ఓవరాల్ ఎయిర్ క్వాలిటీఇండెక్స్245గా నమోదైంది. మరోవైపు వాయు కాలుష్యం నివారించేందుకు దిల్లీ ప్రభుత్వం కీలక చర్యలకు దిగింది. బీఎస్ 6 నిబంధనలు పాటించని వాణిజ్య వాహనాలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. వాయుకాలుష్యం పెరిగిపోవడం దృష్ట్యాదిల్లీలోఎన్సీఆర్‌లో గ్రాప్1 కాలుష్య నియంత్రణ చర్యలు అమలవుతున్నాయి. తాజాగా గ్రాప్ 2 అమలు, నిర్మాణ పనులపై ఆంక్షలు విధించారు.బొగ్గు,కట్టెల వాడకం, డీజిల్ జనరేటర్ సెట్లపై నిషేధం విధించారు. వాయు కాలుష్యంతో దిల్లీ వాసులుఅనారోగ్యంబారిన పడుతున్నారు. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పిలతో బాధ పడుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీలు ఐక్యం

### శివసేన (యుబిటి)



**ముంబై:**ప్రతిపక్షాల'సత్యచా మోర్చా' భారత ఎన్నికల సంఘాన్ని కుదిపేస్తోందని శివసేన (యూబీటీ) శనివారం పేర్కొంది ఉద్ధవ్ ఠాక్రే నేతత్వంలోని పార్టీ, సామ్నాలో రాసిన ఒక సంపాదకీయంలో సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం తర్వాత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని పార్టీలు హదయపూర్వకంగా కలిసి వచ్చాయని పేర్కొంది. మహానగరం దక్షిణ భాగంలోని ఫ్యాషన్ స్ట్రీట్ నుంచి మధ్యాహ్నం ప్రారంభమై ఒక కిలోమీటరు దూరంలో ఉన్న బీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ముగియనున్న ఈ ర్యాలీలో శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్‌పీ), కాంగ్రెస్, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేనతో పాటు వామపక్షాలు, పీడబ్ల్యూపీ పాల్గొన్నాయి. ఓటర్ల జాబితాలో జరిగిన తప్పుడు తొలగింపులు, చేర్పులు వంటి అవకతవకలకునిరసనగా ఈ ప్రదర్శన జరిగింది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ విషయంపై కళ్లు మూసుకుందని ప్రతిపక్షం ఆరోపించింది. లోపాలను సరిదిద్దిన తర్వాతే మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని నొక్కి చెప్పింది. 'అన్ని పార్టీల మోర్చా దిల్లీలో ఎన్నికల సంఘాన్ని కుదిపేస్తుంది' అని సామ్నా సంపాదకీయం పేర్కొంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నుంచి ఓటర్ల జాబితా వరకు కుంభకోణం జరిగిందని ఆరోపించింది. ఓటర్ల జాబితాలోని అవకతవకల కారణంగా 2014 నుంచి బీజేపీ గెలుస్తోందని శివసేన (యూబీటీ) ఆరోపించింది. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలో 60 లక్షలకు పైగా ఓటర్లు జాబితాలో చేర్చబడ్డారని సంపాదకీయం పేర్కొం ది. నాసిక్‌లో 3.5 లక్షల మంది ద్వంద్వ ఓటర్లు ఉన్నారని, థానే మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో భాగమైన దివాలో 17 వేల మంది ద్వంద్వ ఓటర్లు ఉన్నారని పేర్కొంది. యాదచ్ఛికంగా, మహారాష్ట్ర ఎన్‌సీపీ (ఎస్‌పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో నకిలీ ఆధార్ కార్డును తయారు చేసి, బోగస్ ఓటర్లను నమోదు చేయడానికి దాని ఉపయోగాన్ని చూపించిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులపై ఇక్కడ ఎఫ్ఐఆర్ నమోదయింది. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, రోహిత్ పవార్‌పై కేసు నమోదు చేయబడితే, ఓటర్ల జాబితాలో వందలాది నకిలీ పేర్లను 'ప్రవేశపెట్టినందుకు' ఎన్నికల కమిషన్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని సేన (యూబీటీ) ప్రశ్నించింది.

# పాప్‌కార్న్


## దయాగుణం అత్యవసరం..

'పరోపకారార్థం ఇదం శరీరం' అంటాడు త్యాగమూర్తి దధీచి. ఆ స్థాయిలో కాకపోయినా, దయా గుణాన్ని ప్రదర్శించడం వల్ల.. ఎంతోకొంత ఉపకారం చేయడం వల్ల మానసిక ఉత్సాహం, అలౌకిత ప్రశాంతత సాధ్యమవుతాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, దయా గుణాన్ని ప్రదర్శించడం వల్ల మెదడులో డోపమైన్, ఆక్సిటోసిన్, సెరోటోనిన్, ఎండార్ఫిన్స్ లాంటి ఆనంద హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతాయి. ఇవి మనిషి ఆనందాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి. సామాజిక సంబంధాలను బలపరుస్తాయి. నిరంతరం ఆరు వారాలపాటు దయా ప్రవర్తనను సాధనగా చేస్తే, మెదడులోని ప్రీఫ్రాంటల్ కార్టెక్స్ అనే ప్రాంతంలో కొత్త నాడీ మార్గాలు ఏర్పడతాయి. ఇవి సహానుభూతి, నిర్ణయం, భావోద్వేగ నియంత్రణకు దోహదపడతాయి. రెండునెలలలోపే మెదడులో శాశ్వతమైన మార్పులు రావచ్చు. తద్వారా సానుకూల భావోద్వేగాలను సులభంగా అనుభవించవచ్చు. ఈ మార్పులు ఒత్తిడి, బాధను తగ్గించడమే కాక స్థిరమైన ఆనందం కోసం సహాయపడతాయి. మనం ప్రదర్శించే దయాగుణం వల్ల ఇతరులకు మాత్రమే మేలు జరుగుతుందని అనుకోవడానికి వీల్లేదు. ఎందుకంటే, ఇది మనకూ మంచిదే. మనోవైజ్ఞానికంగా, మానవ సంబంధాల్లో మెరుగుదల, ఒంటరితనంతో పోరాటం, సమాజంలో సానుకూలత పెరుగుతుంది. చిరునవ్వు, ప్రశంస,, నేను ఉన్నానంటూ ఓ చిన్న భరోసా వంటి చిన్న చిన్న చర్యలు మనుషులను దగ్గర చేస్తాయి. ఆనందాన్ని పెంచుతాయి. దయతో ప్రవర్తించాలన్న పెద్దలు మాటల వెనుక, ఇంతటి శాస్త్రం దాగి ఉందన్నమాట.



## గౌరవంగా చేపలు పట్టాలి!

గాలం వేసి చేపలు పట్టడం చాలా మందికి ఒక హాబీ. అందులో గౌరవం లేదా జీవుల పట్ల ప్రేమ అనే పదాలకు అర్థం లేదు. కానీ, జర్మనీలో మాత్రం చేపలు పట్టేవారు, వాటిని గౌరవంగా చూడాలి. బాధ ఎక్కువ లేకుండా జాగ్రత్త పడాలి. జంతుజాలంతోనూ మృదువుగా వ్యవహరించే ధర్మశాస్త్రం (ఎథిక్స్)లో ప్రత్యేక శిక్షణ పూర్తి చేసిన తర్వాతే ఫిషింగ్‌కు అర్హత పొందుతారు. ఈ శిక్షణ ద్వారా చేపలకు బాధ కలిగించకుండా, అవి ఆందోళన చెందకుండా జాగ్రత్తగా ఎలా పట్టు చేసుకోవాలి? అనేది నేర్చుకుంటారు. జర్మనీ పర్యావరణ, జంతు సంరక్షణ చట్టాల ప్రకారం, చేపలను అరుస్తూ వినోదం కోసం పట్టకవడం కంటే, జీవరాశులను గౌరవించడం ముఖ్యం. ఈ దృష్టికోణం ప్రకారం, చేపలు పట్టుకోవడంలో 'ఎథికల్ ఫిషింగ్' ప్రాముఖ్యత చాలా ఎక్కువ. కాలానుగుణంగా చేపలను వినమ్రతతోపాటు శాస్త్రీయంగా నిర్వహించడం, వాటి వేదనను తగ్గిస్తూ, ప్రయాణం సమయంలో క్షీణత రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జర్మనీలో చేపల పట్టే సంస్కృతిలోని ఒక ముఖ్య భాగమైంది. ఈ నియమాలు మనుషుల మనోవ్యవహారాన్ని కూడా పరిరక్షిస్తాయి. ప్రకృతిని వినోదంగా కాకుండా జీవిగా చూసుకునేందుకు, దాని గౌరవం కోల్పోకుండా, బాధ లేకుండా చేపల పట్టు జరుగుతుంది. ఈ విధానాలు జర్మనీ పర్యావరణ చట్టాలు, జంతు సంరక్షణ చట్టాల క్రింద అమలవుతున్నాయి. అందువలన, జర్మనీలో ఫిషింగ్ అనేది ఒక శిక్షణ, నైతికత పరమైన పని గా పేర్కోవాలి. ఇది ప్రకృతితో నిజమైన సంబంధాన్ని పెంచుతుంది.



## వందల ఏళ్లనాటి వైన్!



మద్యం ఎంత పాతబడితే అంత మంచిదని అంటారు. అది బహుశా కొన్ని నెలలు మాత్రమే వర్తిస్తుందని అనుకుంటాం. కొన్ని సందర్భాల్లో, కొద్ది సంవత్సరాల క్రితం నాటి వైన్ ల భించడం కూడా తెలుసు. కానీ, ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయ ఆసుపత్రుల క్రింద ఉన్న నేలమాళిగలో ప్రపంచంలోని అత్యంత పురాతన వైన్ నిల్వలో ఉంది. ఈ చారిత్రాత్మక వైన్ బారె ల్ క్రీస్తు శకం 1472లో తయారు చేశారు. ఇందులోని వైన్ ఇప్పటికీ తాగతగినదిగానే ఉందని పరిశోధకులు అంటున్నారు. శతాబ్దాల కాలంలో అగ్నిప్రమాదాలు, యుద్ధాలు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ ఇది ఇప్పటికీ చెదరని స్థితిలో ఉండడం విశేషం. ఆ నేలమాళిగను 1395లో నిర్మించారని, వైద్యం, ఆధ్యాత్మిక అవసరాల కోసం వైన్ ఉత్పత్తి చేసే సంప్రదాయాని కి కేంద్రంగా నిలిచిందని శాస్త్రకారులు నిర్ధారించారు. ఆసుపత్రిని మొదట 1100 దశకాల్లో ని ర్మించారు. అయితే నల్ల ప్లేగు వ్యాధి పట్టణాన్ని విధ్వంసం చేసిన తర్వాత, 14వ శతాబ్దంలో ఆ భవనాన్ని నేలమాళిగపైకి తరలించారు. 1472 తేదీ చెక్కిన ఆ బారెల్ నేడు ఆ ప్రాంతపు వైన్ త యారీ వారసత్వానికి, సహనానికి ప్రతీకగా నిలుస్తోంది. బారెల్‌లోని వైన్‌ను మొత్తం మూడు సా ర్లు మాత్రమే ఆస్వాదించారు. మొదటి స్విట్జర్లాండ్ ప్రతినిధులను గౌరవించేందుకు రుచి చూ శారు. రెండోసారి 1716లో – నేలమాళిగపై ఉన్న ఆసుపత్రి అగ్నిప్రమాదంలో దగ్ధమైనప్పుడు, కింద ఉన్న వైన్ నిల్వ మాత్రం సురక్షితంగా ఉండటంతో రుచి చూశారు. చివరిసారి 1944లో, రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జనరల్ లెక్లెర్క్ దళాలు స్ట్రాస్‌బర్గ్‌ను స్వాతంత్ర్యానికి నడిపించిన సందర్భంగా ఆ వైన్‌ను సర్వ్ చేశారు. తయారు చేసి శతాబ్దాలయినప్పటికీ, ఆ వైన్ నేటికీ నైపుణ్యానికి, వైన్ తయారీ కళాకారుల శ్రద్ధా నిబద్ధతకు నిదర్శనంగా ఉంది. ప్రస్తుతం ఆ నేలమాళిగను పునరుద్ధరించి, వైన్ తయారీని కొనసాగిస్తున్నారు. ప్రతిఫలాలుగా వచ్చిన లాభాలు ఆసుపత్రి మెడికల్ పరికరాల కొనుగోలు కోసం వినియోగిస్తున్నారు.

## మంచి ప్రయత్నం..



అమెరికా మాదిరి చలి ఎక్కువగా ఉండే పలు ఐరోపా దేశాల్లోనూ నిరాశ్రయులు, నిరుద్యోగులు శీతాకాలం పడే అవస్థలు అన్నీఇన్నీ కావు. కప్పుకోవడానికి చాలీచాలని దుప్పట్లు, రగ్గులతో నెట్టుకొస్తుంటారు. అలాంటి వారికి 'సర్వైవల్ బ్యాక్‌ప్యాక్' ఆలోచన వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది. వీటిని రోడ్డు పక్కల ఏర్పాటు చేస్తారు. ఈ ప్యాక్‌ను కేవలం రెండు నిమిషాల్లోనే పూర్తిగా విప్పగలుగుతారు. వాతావరణానికి నిరోధకత కలిగి ఉండే ఈ సురక్షిత ప్యాడ్‌ను నిద్రకు ఉపయోగించుకోవచ్చు. దీనిని తేలికగా మడిచిపెట్టుకునేలా, నీటిని తట్టుకునేలా రూపొందించారు. వీధుల్లో నివసించే వారికి తక్షణ ఆశ్రయం అందించడమే దీని ముఖ్య లక్ష్యం. ఇందులో సౌరశక్తితో నడిచే ప్యానెళ్ళు ఉంటాయి. ఫోన్లు ఛార్జ్ చేసుకోవడానికి, చిన్న ఎల్ఇడి లైట్లు వెలిగించడానికి అనువుగా ఉంటుంది. పైగా, ఇందులో స్థిర ఉష్ణ సంరక్షణ కోసం ప్రత్యేక పదార్థం, ప్రాణాపాయ సమయాల్లో రెస్క్యూ బృందాలు వాడే ప్రతిబింబిత థర్మల్ పొరలు ఉంటాయి. ఇవి కేవలం చలి నుంచి రక్షించడమేకాదు... మానవతకు నిదర్శనంగా విరాజిల్లుతున్నాయి. సమాజం మరిపోయిన బాధితులకు కూడా మానవతా దృష్టితో కూడిన సాంకేతికత ఎలా సేవ చేయగలదో ఈ సాంకేతికత చాటి చెప్పింది.

**– బిఎస్ఎస్ మైత్రేయి**

# అమెరికాతో రక్షణ బంధం

భారత్ నుంచి దిగుమతులపై సుంకాలను 50 శాతానికి, నాన్ జనరిక్ ఔషధాలపై సుంకాలను 100 శాతానికి పెంచి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వేధిస్తున్నారు. రష్యా నుంచి చౌకగా ఆయిలు కొనుగోలును నిషేధించి రేటు ఎక్కువైనా, దూరాభారం రవాణా ఖర్చులు ఎక్కువైనా తమ ఆయిలు కొనాలంటున్నారు. వాణిజ్య ఒప్పందం కోసం ఒత్తిడి చేస్తూ ఈ నెలాఖరులోపు ఒప్పందానికి రాకపోతే సుంకాలు మరింత పెంచుతానని బెదిరిస్తున్నారు. మరోవైపు హెచ్ 1బి తదితర వీసాలను కఠిన తరం చేస్తూ భారతీయ కంపెనీలకు, విద్యార్థులకు వారి కుటుంబాలకు కంటి మీద కునుకులేకుండా భయపెడుతున్నాడు ట్రంప్ మహానుభావుడు. ప్రధాని మోదీ కూడా తమ ప్రియమిత్రుడు ట్రంప్‌ను కలుసుకోవటాన్ని దాటవేస్తూ అంతర్జాతీయ సమావేశాలకు గైరుహాజరవుతున్నారు. భారత్, అమెరికా సంబంధాలు తీవ్రమైన ఉద్రిక్తతలో ఉన్నట్లు ఇవి సూచిస్తున్నాయి. కాని కౌలంపూర్‌లో ఏషియన్ భద్రత మహాసభ సందర్భంలో అమెరికాతో 10సంవత్సరాల రక్షణ ఒప్పంద చట్రం పత్రంపై భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం సంతకం చేయటం దేశ ప్ర జల మనోభావాలను నిస్సందేహంగా గాయపరుస్తుంది. 2015లో కుదిరిన ఒప్పందం కాలపరిమితి ముగిసినందున దాన్ని మరో పదేళ్లు పొడిగించటం తప్ప ఇందులో కొత్తేమిలేదని ప్రభుత్వం సమర్థించుకోవచ్చు. రక్షణ చట్రం ఒప్పందంపై సంతకం చేయటం జాగు చేయటం ద్వారా వాణిజ్య ఒప్పందం విషయంలో రాయితీలు సాధించుకోవలసిందిపోయి వాణిజ్యం సంగతెలా ఉన్నా తమకు రక్షణ సహకారమే ప్రాధాన్యం అన్నట్లు ప్రవర్తించటం మన దేశ ప్రయోజనాలకు భంగం కలుగజేస్తుంది. ఇండో–పసిఫిక్‌లో చైనా ఆధిపత్యానికి వ్యతిరేకంగా క్వాడ్ ఏర్పాటు చేసిన అమెరికా ఎత్తు గడల్లో భారత్‌ను బిగించటానికి కూడా ఈ రక్షణ చట్రం ఒప్పందం ఉద్దేశించబడింది. ఒక వైపు అమెరికా, మరోవైపు భారత్ చైనాతో మైత్రి, సహకారం పెంపుదల కోరుకుంటూనే, రెండో వైపున చైనాతో ఇండో– చైనాలో ఘర్షణకు సైతం సన్నద్ధంకావటం ఈ నాటి ప్రపంచ రాజకీయాల్లోని వైరుధ్యం. 'భారత్ – అమెరికా రక్షణ సహకార చట్రం 2025–2530' శీర్షికతో కూడిన ఈ ఒప్పందం పరిధి చాలా విస్తృతం అని రెండు దేశాల ప్రతినిధులు అభివర్ణించారు. దాని పరిధిలోని అంశాలు ఇలా ఉన్నాయి. సంయుక్త సైనిక విన్యాసాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇంటెలిజెన్స్ సమాచారం పంచుకోవటం, సముద్రయానంలో జాగృతి, రక్షణ టెక్నాలజీ సహఉత్పత్తి, సహ అభివృద్ధి : మిలటరీ లాజిస్టిక్స్, మెయింటినెన్స్ కోపరేషన్, ఇండో–పసిఫిక్ భద్రతపై సంప్రదింపు లు. భారత్, అమెరికాల మధ్య రక్షణరంగంలో గాఢమైన బంధం వేసిన 2016 (లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజి మెమొరాండం), 2018 (కమ్యూనికేషన్స్ కంపాటబిలిటీ, సెక్యూరిటీ అగ్రిమెంట్) ఒప్పందాలకు ఈ చట్రం పొడిగింపు. ఇది 'మనమధ్య పెరుగుతున్న వ్యూహాత్మక మమేకతకు సంకే తం. మన భాగస్వామ్యంలో నూతన దశాబ్దాన్ని ఆవిష్కరిస్తున్నది అని రాజ్‌నాథ్‌సింగ్ కొనియాడారు. 'మన ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ సహకారం ఒక స్తంభం. స్వేచ్ఛాయు త, బాహాట, నిబంధనల ప్రాతిపదిక ఇండో–పిసిఫిక్ రీజియన్ ఏర్పాటుకు మన భాగస్వా మ్యం కీలకం' అని కూడా ఆయన అన్నారు. అమెరికా రక్షణ లక్ష్యాల్లో మనదేశం ఎంతగా కూరుకుపోయిందో ఇది తెలియజేస్తున్నది. ప్రధాని నరేంద్రమోదీ ఫిబ్రవరిలో వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌ను కలుసుకున్నప్పుడు ఎఫ్ – 35 స్టీల్త్‌ఫైటర్ జెట్లు ఇస్తామని ఎర వేశాడు. అమెరికన్ మిలటరీ ప్లాట్‌ఫాంలతో పాటు తాజా టెక్నాలజీ లభిస్తుందని భారత్ ఆశపడుతున్నది. అమెరికా ఒక వైపు పాకిస్థాన్‌తో రక్షణ బంధం పెంపొందించుకుంటూ, దానిని దీటుగా ఎదుర్కోగల టెక్నాలజీ ఇస్తుందని భావించటం అత్యాశే అవుతుంది. పాకిస్థాన్, చైనాలను బూచిగా చూపి భారత్ రక్షణ వ్యవస్థను అది ఆకర్షించింది. మన రక్షణ వ్య వస్థకు సాంప్రదాయక సహాయకారి అయిన రష్యా నుండి దూరం చేస్తున్నది. మన దేశ ప్రయోజనాలు చూచుకోవటం ముఖ్యం. అదే సమయంలో అమెరికా ప్రపంచ సైనిక వ్యూహాలకు దూరంగా ఉండేటట్లు జాగ్రత్త పడటం అవసరం.

**ప్రజాపక్షం**
**02-11-2025, ఆదివారం**

# నవ బిహార్ నిర్మాణం : మహాఘట్ బంధన్ సంకల్పం

**డాక్టర్ గ్యాన్‌పాఠక్**

ఇండి కూటమి బిహార్ ఎన్నికలకు అక్టోబర్ 28న విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక ఎన్‌డిఏ పాలనలో ఉన్న దయనీయ స్థితి నుంచి రాష్ట్రాన్ని బయటకు తెస్తామని, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక న్యాయంతో కూడిన న్యాయమైన కొత్త బిహార్‌ను నిర్మిస్తామని వాగ్దానం చేసింది. ఇండియా ఘట్బంధన్ సంకల్ప పత్ర 2025 విశ్లేషణ ప్రకారం ఎన్‌డిఏ ప్రభుత్వం సామాన్య ప్రజల ఆశలను అడియాశలు చేసింది. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, శాంతి–భద్రతలు, ఉపాధి, వలసలు, అవినీతి అరికట్టటం, ధరల పెరుగుదల, వరదలు, లేదా కరువు ఇలా అన్ని రంగాల్లో పరిపాలన విఫలమైంది. ప్రజాస్వామిక సంస్థలు బలహీనమైనాయి. పారదర్శకత, బాధ్యత, జవాబుదారీతనం లేకుండా పోయాయి. అసమానతలు పెరిగాయి, దళితులు, ఒబిసిలు, ఇబిసిలు, మహిళలు, మైనారిటీలు అణచివేత, దోపిడీకి గురికావటం పెరిగింది. ఇదీ రాష్ట్ర దుస్థితిని మహాగట్బంధన్ విశ్లేషించిన తీరు. ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నాయకత్వంలోని ప్రభుత్వానికి రాష్ట్రాన్ని ప్రస్తుత దుస్థితి నుండి కాపాడేందుకు సమర్థవంతమైన ప్రణాళిక గాని, సంకల్పంగానీ లేదని పేర్కొన్నది. పేదలు, అట్టడుగు తరగతుల హక్కులు హరించేందుకు, వారి ఓటు హక్కు అపహరించేందుకు కుట్ర జరిగిందని విమర్శించింది. తమకు అధికారమిస్తే అందరికీ ఆర్థిక, సామాజిక న్యాయంతో సంతోషకరమైన నవ బిహార్‌ను నిర్మిస్తామని వాగ్దానం చేసింది. ఎన్నికల ప్రణాళిక ఎన్నికల పత్రం మాత్రమే కాదని, అది నిర్దిష్టమైన తమ చారిత్రక వాగ్దానమని వక్కాణించింది.

మహాగట్బంధన్ మ్యానిఫెస్టో సామాజిక న్యాయాన్ని వక్కాణించినప్పటికీ ఆర్థిక అంశాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 రోజులలోపల ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించే వాగ్దానంతో చట్టం తెస్తామని, 20 నెలల్లో నియామక ప్రక్రియ మొదలవుతుందని అది వాగ్దానం చేసింది. నిరుద్యోగ సమస్య బిహార్ ఎన్నికల్లో ప్రధాన సమస్యగా ముందుకు వచ్చినట్లు ఇది తెలియజేస్తున్నది. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫారాలు, పరీక్ష ఫీజు రద్దు, పరీక్షా కేంద్రాలకు రానుపోను ఉచిత ప్రయాణాన్ని ఇండి కూటమి వాగ్దానం చేసింది. పరీక్ష పేపర్ల లీకులు, నియామకాల్లో అవకతవకలు ఆపుతామంది. రాష్ట్రంలోని ఉద్యోగాల్లో స్థానికులు అధిక ప్రాధాన్యత పొందేటట్లు నివాస విధానాన్ని తీసుకువస్తామని తెలిపింది.

తమ సర్వీసుకు గుర్తింపు, ప్రభుత్వోద్యోగుల హోదా కోరుతున్న జీవిక దీదీల (సమాజ సమీకరణకర్తలు) దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చుతామని వాగ్దానం చేసింది. నెలకు రూ.30వేల వేతనాన్ని హామీ ఇచ్చింది. కాంట్రాక్టు కార్మికులు, పొరుగు సేవల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామంది. నూతన ఉద్యోగాల కల్పనకు పారిశ్రామికాభివృద్ధి, ప్రభుత్వోద్యోగులకు పాత పెన్షన్ పథకం అమలును గట్బంధన్ వాగ్దానం చేసింది. గ్రామీణ ఉపాధి కార్మికులకు రోజు వేతనాన్ని రూ.255 నుంచి రూ.300లకు పెంచుతామని, పనిదినాలను 100 నుంచి 200కు పెంచుతామని వాగ్దానం చేస్తూ, దిన వేతనాన్ని రూ.400లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మయి–బాహిన్ మాన్ యోజన పథకం కింద 2025 డిసెంబర్ 1 నుంచి మహిళలకు నెలకు రూ.2500 చొప్పున ఉచిత సహాయం వాగ్దానం చేసింది. తల్లులకు ఇల్లు, ఆహారధాన్యాలు, ఆదాయం, కుమార్తెలకు ఆర్థిక సదుపాయాలు, విద్య, శిక్షణ సమకూర్చుతామని, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు హామీ ఇచ్చింది.



రైతులకు తమ పంటలన్నింటికీ ఎంఎస్‌పికి లీగల్ గ్యారంటీ హామీ ఇచ్చింది. మండీ, మార్కెట్ కమిటీ వ్యవస్థను పునరుద్ధరిస్తామంది. 'ప్రతి పౌరునికి రూ.25లక్షల ఆరోగ్యబీమా వాగ్దానం చేసింది. అత్యంత వెనుకబడిన తరగతులపై అత్యాచారాలకు వ్యతిరేకంగా చట్టం తీసుకువస్తామంది. పంచాయతీ, మున్సిపల్ సంస్థల్లో బిసి రిజర్వేషన్‌ను 20 నుంచి 30 శాతానికి, ఎస్‌సి రిజర్వేషన్‌ను 16 నుంచి 20కి పెంచుతామని, ప్రస్తుతం 50శాతం రిజర్వేషన్‌లను పెంపు చేసే శాసనం చేసి కేంద్రానికి పంపుతామని మహాగట్బంధన్ హామీ ఇచ్చింది.

### ముస్లింకు చోటు లేని బిజెపి అభ్యర్థుల జాబితా

101 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న బిజెపి తమ ముస్లిం వ్యతిరేక విధానంలో భాగంగా ఒక్కరంటే ఒక్క ముస్లిం అభ్యర్థికీ టిక్కెట్టు ఇవ్వలేదు. కాంగ్రెస్ ఏడుగురు ముస్లింలకు టిక్కెట్టు ఇచ్చినప్పటికీ, డిప్యూటీ ముఖ్యమంత్రిగా ముస్లింని ప్రకటించలేదని బిజెపిలోని ముస్లిం పాత ముఖం షా నవా జ్ హుస్సేన్ ఇల్లెక్కి అరుస్తున్నాడు. ఇదొక వింత. పార్లమెంట్ ఎలక్టోరల్ రాజకీయాల్లో ఒక సముదాయం ప్రాతినిధ్యం దాని జనాభా పెరుగుదలకనుగుణంగా ఉండాలి. ప్రజాస్వామిక సూత్రం, రాజ్యాంగం హామీ ఇచ్చిన 'ఒక వ్యక్తి ఒక ఓటు' సరైన నిర్వచనం జనాభా పెరుగుదల దామాషాకు అనుగుణంగా ప్రజా ప్రాతినిధ్యం. అయితే దాని అ మలు ఫెడరలిజం స్వభావం, ప్రాంతీయ సమతౌ ల్యం, ఆయా సముదాయాల ప్రాబల్యం బట్టి ఉం టుంది. రాజకీయ పార్టీలు ఆ దృష్టి నుంచే ఎంపిక చేస్తాయి. అయితే మత ద్వేషంతో ఒక మతం మొ త్తానికి ప్రాతినిధ్య అవకాశాన్ని నిరాకరించటం, అది పాలక పార్టీ కావడం వివక్షకు పరాకాష్ట . బి హార్ అనేకాదు, బిజెపి పార్లమెంట్ , అన్ని అసెంబ్లీ ఎన్నికల్లో ఈ వివక్ష పాటిస్తున్నది .కాంగ్రెస్ ఎన్ని కల విజయాలు క్షీణించటం, హిందుత్వ రాజకీయాలు పైచేయి కావటం ముస్లింల ప్రాతినిధ్యం తగ్గటానికి ప్రధాన కారణం. 2024 లోకసభ ఎన్నికల్లో ముస్లింల ప్రాతినిధ్యం గత ఆరు దశాబ్దాల్లోకెల్లా అతితక్కువ స్థాయికి దిగజారింది. పాలక ఎన్‌డిఎకు ముస్లిం ఎంపి లేరు. మొత్తం ముస్లింల ప్రా తినిధ్యం 4 శాతానికి పడిపోయింది. 2025 బిహా ర్ ఎన్నికల్లో బిజెపి ఒక్క ముస్లిం అభ్యర్థిని నిలబెట్టలేదు. కాంగ్రెస్ 7,జనతాదళ్(యు) 4, ఎల్‌జెపి(ఆర్‌వి) ఒక టిక్కెట్ ఇచ్చాయి. ప్రశాంత్ కిశోర్ జన సురాజ్ పార్టీ 21 మందిని నిలబెట్టింది. కాగా ముస్లిం జనాభా 87 నియోజక వర్గాల్లో 20 శాతం పైగా ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 17.7 శాతంగా ఉన్న ముస్లింల్లో సుమారు 75 శాతం ఉత్తర బిహార్‌లో నివసిస్తున్నారు.

బిహార్‌లో ఒకేఒక్క ముస్లిం అబ్దుల్ గఫూర్ 1973లో ముఖ్యమంత్రి అయినారు. పేద , దళిత ,పస్‌మండ ముస్లింల ఎన్నికల ప్రాతినిధ్యం మరీ తక్కువ. రాష్ట్రంలోని ముస్లింల్లో వారి వాటా 73 శాతం. ముస్లిం ఎమ్మెల్యేల్లో వారి వాటా ఇప్పటి వరకు 18 శాతం మాత్రమే . 2020లో ఐదుగురు మాత్రమే ఈ కేటగిరీ నుంచి ఎన్నికైనారు. వారిలో నలుగురు (ఎఐ ఎంఐఎం) , ఇకరు ఆర్‌జెడి. ఎంఐఎం టిక్కెట్‌పై గెలిచిన నలుగురూ జెడి(యు)లో చేరిపోయారు. మహాగట్బంధన్ అధికారంలోకి వస్తే కాంగ్రెస్‌నుంచి ముస్లిం ఉప ముఖ్యమంత్రి ఉంటారని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి కృష్ణ అల్లవారు చెప్పారు.

### చిన్న పార్టీల హవా

బిహార్‌లో కులరాజకీయాల ప్రభావం మెండు. ఓటింగ్‌లో కుల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని జాతీయ పార్టీలు రెండూ రిజర్వుడు షెడ్యుల్డ కులం సీట్లను ప్రాంతీయపార్టీలకు కేటాయించాయి. బిహార్‌లో హిందూ ఓటులో ఐదు ఉపవిభజనలున్నాయి. అగ్రవర్ణాలు, యాదవ ఇతర వెనుకబడిన కులాలు, అత్యంత వెనుకబడిన కులం (ఇబిసి) , దళితులు, జనజాతి. ఓటర్లలో ఇబిసిల వాటా 36శాతం, హిందువుల్లో ఒబిసిల వాటా 27.12 శాతం. హిందూ ఓట్లలోఅగ్రవర్ణాలు 15.52 శాతం, దళితులు19 శాతం ,జనజాతి1.68 శాతం. 38 ఎస్‌సి రిజర్వు సీట్లలో బిజెపి 11 మాత్రమే పోటి చేస్తున్నది. జెడియు 15, ఎల్‌జెపి (ఆర్‌వి) 8 సీట్లలో పోటి చేస్తున్నాయి. హిందుస్థాన్ అవామీ మోర్చా సెక్యులర్ నాలుగుసీట్లలో పోటీ చేస్తున్నాయి. కాగా కాంగ్రెస్ 11, ఆర్‌జెడి 20, సిపిఐ ఎంఎల్ 6, సిపిఐ 2 ఎస్‌సి రిజర్వ్‌డ్ సీట్లలో పోటీలో ఉన్నాయి. విఐపి పార్టీ ఒక అభ్యర్థిని నిలబెట్టింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ 21, మహాగట్బంధన్ 17 ఎస్‌సి రిజర్వేషన్ సీట్లు గెలుచుకున్నాయి.

# అజారుద్దీన్ మంత్రి పదవితో కాంగ్రెస్ విజయం సాధిస్తుందా?

భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్, మాజీ ఎంపి మహ్మద్ అజారుద్దీన్‌కు ఆకస్మికంగా మంత్రి యోగం లభించింది. రాజ్‌భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన చేత గవర్నర్ జిష్ణు కాంత్ వర్మ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అజహరుద్దీన్‌కు హుటాహుటిన మంత్రిని చేయడం వెనుక పెద్ద రహస్యమేమీ లేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. గత శాసనసభ సాధారణ ఎన్నికల్లో ఆయన ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన కేవలం 16,337 ఓట్ల తేడాతో ఓడిపోయి, ద్వితీయ స్థానంలో .నిలిచారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శాసనసభ నియోజకవర్గాలలో కాంగ్రెస్ ద్వితీయ స్థానం నిలిచిన అతి కొద్ది స్థానాలలో జూబ్లీహిల్స్ ఒకటి. అక్క డ అంతకు ముందు కాంగ్రెస్ తరుపున ఎంఎల్‌ఏగా ప్రాతినిధ్యం వహించిన సిఎల్‌పి మాజీ నేత పి.జనార్ధన్‌రెడ్డి తనయుడు విష్ణువర్ధన్ రెడ్డిని కాదని మరీ కాంగ్రెస్ టిక్కెట్ అజార్‌కు కట్టబెట్టారు. దీంతో విష్ణు బిఆర్ఎస్‌లో చేరారు. అంతే కాకుండా ఆ నియోజకవర్గంలో గణనీయమైన ఓట్లు కలిగిన ఎంఐఎం బిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించింది. అ యినప్పటికీ కాంగ్రెస్ రెండవ స్థానంలో నిలవడం విశేషం. సిట్టింగ్ ఎంఎల్‌ఏ మాగంటి గోపీనాథ్ హఠన్మరణంతో ఉప ఎన్నికలు వచ్చాయి. ఈసారి అజారుద్దీన్‌కు కాకుండా నవీన్ యాదవ్‌కు కాం గ్రెస్ టిక్కెట్ దక్కింది. యువకుడైన నవీన్ యాదవ్ ఇదే నియోజకవర్గం నుంచి రెండు సార్లు పోటీ చే సిన అనుభవం ఉంది. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ టిక్కెట్ ఆశించినప్పటికీ, దక్కకపోడంతో కాంగ్రెస్ లో చేరారు. 2014లో ఎంఐఎం నుంచి పోటీ చేసి న నవీన్ యాదవ్ కేవలం 9వేల ఓట్ల తేడాతో ఓట మి పాలయ్యారు. ఈసారి ఎలాగైనా విజయం సా ధించాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా నవీన్ యాదవ్‌కు టిక్కెట్ ఇచ్చింది. అయితే, గత ఎన్నికల్లో ద్వి తీయ స్థానంలో నిలిచిన అజారుద్దీన్ సైతం టిక్కెట్ ఆశించినా దక్కకపోవడంతో అసంతృప్తి చెందారు. చివరకు ఆయనను గవర్నర్ కోటాలో ఎంఎల్‌సిగా మంత్రివర్గం సిఫార్సు చేసినప్పటికీ రాజ్‌భవన్ నెలలు తరబడి పెండింగ్‌లోనే ఉంచింది.

దీనిని ఆసరాగా చేసుకొని ముస్లిం మైనారిటీల ఓట్లకు గాలం వేసేందుకు బిఆర్ఎస్ సర్వశక్తులు ఒడ్డింది. ఎందుకుంటే నాలుగు లక్షల ఓటర్లు కలిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 1.75 లక్షల ముస్లిం ఓట్లు ఉన్నాయి. గతంలో ఎంఎల్‌సి జర్నలిస్టు అమేర్ అలీఖాన్‌ను గవర్నర్ కోటాలో కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్‌తో పాటు ఆయనను నామినేట్ చేసినప్పటికీ, అది సుప్రీం కోర్టులో కేసు కారణంగా రద్దు చేయబడింది. ప్రభుత్వం మరోసారి కోదండరామ్‌ను కొనసాగిస్తూ, అమేర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును గవర్నర్‌కు సిఫార్సు చేసినా అధికారిక ప్రకటన వెలువడేదు. బిఆర్ఎస్‌కు ఇదొక అస్త్రంగా మారింది. గతంలో అమేర్ అలీఖాన్‌కు ఒకసారి ఎంఎల్‌సి ఇచ్చి, రద్దవడంతో ఆయన పేరును మరోసారి పంపకుండా కాంగ్రెస్ మోసం చేసిందని బిఆర్ఎస్ మైనారిటీలలోకి తీసుకెళ్ళింది. ఆయన స్థానంలో అజారుద్దీన్ పేరును పంపినా పెండింగ్‌లో పడడంతో, ఇది కూడా జిమ్మిక్కేనని విస్తృత ప్రచారాన్ని చేసింది. మైనారిటీలలో ఒక వర్గం ఈ విషయంలో ఆలోచనలోపడింది. పైగా ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు కావొస్తున్నా ఇప్పటికీ ముస్లింల నుంచి ఒక మంత్రి లేకపోవడం పై కూడా చర్చకు వచ్చింది. జూబ్లీహిల్స్‌లో కీలకమైన మైనారిటీఓట్లలో కొన్ని బిఆర్ఎస్‌వైపు మొగ్గే అవకాశం లేకపోలేదనే నివదికలు కూడా వచ్చాయి.

### ఒక్క దెబ్బకు మూడు పిట్టలు

వీటన్నిటి నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం అప్రమత్తమైంది. అన్నిటికీ విరుగుడుగా అజారుద్దీన్‌ను వెంటనే మంత్రివర్గంలోకి తీసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు విపులీకరించారు. శాసనసభ లేదా శాసనమండలి లో ఏదో ఒక సభ నుంచి సభ్యుడు కాని వ్యక్తిని కూడా మంత్రిమండలిలోకి తీసుకోవచ్చు. అయితే, మ త్రివర్గంలో చేరిన ఆరు నెలల్లో ఉభయ సభల్లో ఏదో ఒక సభకు సభ్యుడు కావాల్సి ఉంటుంది. ఇదే వెసులుబాటును అనుకూలంగా మార్చుకొని అజారుద్దీన్‌ను మంతివర్గంలో తీసుకుంది కాంగ్రెస్ సర్కార్. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అనేది సామెత. కానీ, అజార్ వ్యవహారంలో ఒక్కదెబ్బకు మూడు పిట్టలు అన్నట్లుగా అయింది. ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ద్వా రా మంత్రివర్గంలో ముస్లిం వర్గానికి ప్రాతినిధ్యం లభించింది. రెండవది, ఆరు నెలల్లో ఏదో ఒక సభకు సభ్యుడిగా కావాల్సి ఉండడంతో, శాసనమండలి తదుపరి ఎన్నికల్లో ఆయనకు కచ్చితంగా శాసనమండలి సభ్యుడిగా ఆరు నెలల్లో అవకాశం దక్కుతుంది. కాబట్టి, ఆయనకు ఆ లోటూ తీరుతుంది. మూడవది, ఈ ప్రభావం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ ఓటర్లపై తప్పక ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలూ చెబుతున్నాయి. ఎందుకంటే, గత ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి పోటీలో ఉన్నప్పటికీ, అజారుద్దీన్‌కు మైనారిటీ వర్గాల నుంచి సింహభాగం ఓట్లు పడ్డాయనడంలో సందేహం లేదు. ఎంఐఎంకు గతంలో 41వేలకు పైగా ఓట్లు లభించిన ఈ నియోజకవర్గంలో 2023లో 7,848 ఓట్లే పోలయ్యాయంటే అజార్ వైపే ఓటర్ల మొగ్గారనేది స్పష్టం. ఏతావాత, ఈ పరిణామం కాంగ్రెస్‌కు లాభం చేకూర్చేదేనని విశ్లేషకులు భావిస్తున్నారు. అజార్‌ను క్యాబినెట్‌లోకి తీసుకోవడంపై బిజెపి అడ్డుపడేందుకు చేసిన ప్రయత్నాలు, ప్రచారాలు విఫలమయ్యాయి. అంతే కాకుండా ముస్లింలలో వివిధ వర్గాలతో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుస సమావేశాలు నిర్వహించి, తమ వైపే ఉండేలా పావులు కదిపారు.

**రాజధాని సందడి**
**– బొమ్మగాని కిరణ్‌కుమార్**

మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచార రంగంలోకి నేరుగా అడుగుపెట్టారు. ఆయన రోడ్‌షోలకు పెద్ద ఎత్తున జనాలు తరలివస్తున్నారు. ఏడాది క్రితం జరిగిన సికిందరాబాద్ కంటోన్మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక, ఆ నియోజకవర్గంలో రూ.4వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరగుతున్నాయనే సిఎం చెప్పిన మాట ఓటర్లను ఆలోచింపజేసింది. ఆరు గ్యారెంటీల అమలు కాలేదంటూ బిఆర్ఎస్ బాకీ కార్డుల పేరుతో ఓటర్లకు చేరువచ్చే ప్రయత్నం చేసింది. దానిని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రభావవంతంగా కౌంటర్ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో లక్ష కుటుంబాలకు సంక్షేమ పథకాలతో లబ్ది చేకూరుతుందని, సన్న బియ్యంతో పాటు పాతిక వేలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతోందని, 20వేల కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ ఇస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజవర్గ మహిళలకే ఇప్పటి వరకు రూ.120 కోట్లు ఆదా అయ్యాయని లెక్కలతో సహా వివరిస్తుండడంతో కాంగ్రెస్‌కు కలిసి వస్తుంది. అలాగే సెటిలర్లు కూడా పెద్ద సంఖ్యలో ఉండే ఈ స్థానంలో వారి ఓట్లను తమ వైపే పడేలా టిడిపి వ్యవస్థాపకుడు ఎన్.టి.రామారావు విగ్రహాన్ని అమీర్‌పేట్ మైత్రివనం కూడలిలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు కూడా. చర్చనీయాంశంగా మారిన బిసి అంశాన్ని సానుకూలంగా మలుచుకొని కాంగ్రెస్ అభ్యర్థి స్థానికుడే కాకుండా, ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులలో ఏకైక బిసి అనే అస్త్రాన్ని ఆ వర్గాల్లో చొచ్చుకుపోయేలా ప్రచారం చేస్తున్నారు. మొత్తమ్మీద జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బరిలో ముఖ్యమంత్రి ముందే దిగి పోటీని రసవత్తరంగా మార్చాడమే కాకుండా, మంచి మెజారిటీతో కాంగ్రెస్‌ను గెలిపించుకోవడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పావులు కదుపుతున్నారు.

## ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి: ఎఎంసి చైర్మన్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ రైతులకు సూచించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్)గొల్లపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమా సంతోష్ మాట్లాడుతూ... రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దన్నారు. మొంథా తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం తడిసిన ధాన్యన్ని కూడా కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. అలాగే తూకం వేసిన ధాన్యన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ డైరెక్టర్ జలందర్, రాపల్లి మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్, ఇబ్రాజపల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, పాక్స్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/సిద్దిపేట:** ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన వైద సేవలను అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సిబ్బందికి తెలిపారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అకస్మికంగా సందర్శించి అటెండెన్స్, ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. పిహెచ్‌సిలో శిక్షణ పొందుతున్న నర్సింగ్ విద్యార్థులతో మాట్లాడుతూ మీ కళాశాలలో నిర్దేశించిన మూల్యాంకనం ప్రకారం శిక్షణ తీసుకోవాలని సూచించారు. ఫీల్డ్ ఆఫీసర్లు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేశాకే ఫీల్డ్‌కి వెళ్ళాలని మెడికల్ ఆఫీసర్‌కి ఆదేశించారు. ఆసుపత్రిలో మందులు, సిబ్బంది కొరత ఉంటే డిఎంహెచ్‌వోను సంప్రదించాలని ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని లేని యెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం శాఖలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో నిధులు ఏమైనా ఉన్నాయా సరి చూసుకోవాలని, దీనికి సంబంధించి పెద్దపల్లి జిల్లా కు చెందిన 4.5 కోట్ల నిధులను ఉపయోగించని ఖాతాల నుంచి ఆర్.బి.ఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని, వాటిని మళ్ళీ మన బ్యాంకు ఖాతాలలో తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే శుక్రవారం నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉంటే వాటి వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వస్తువుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు.ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి: ఇన్‌చార్జి కలెక్టర్

**ప్రజాపక్షం/వేములవాడ:** ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.మెనూ ప్రకారం భోజనం అందించాలి. వేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## పోలీస్ యాక్ట్ అమలు: ఎస్‌పి

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లాలో శాంతిభద్రతల దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (నవంబర్ 1 నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బ్లాక్ మీటింగ్‌లు, సభలు సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## అంతర్గామ్‌లో పెండింగ్ కేసులపై సిపి ఆరా!



**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం పోలీస్‌స్టేషన్‌ను రామగుండం సీపీ అం బర్ కిషోర్ ఝూ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతోపాటు స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతోపాటు గ్రామాల వివరాలను తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీసినట్లు అధికారులు తెలిపారు.

## చినుకు పడితే రోడ్లన్నీ చెరువులే!



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా రోడ్లు, రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి సమీపంలోని రోడ్డంతా చెరువులను తలపిస్తుందని పేర్కొన్నారు. ఇల్లందకుంట నుంచి సిరిసేడు రోడ్డుపై నీరు చేరి బిజెపి శ్రేణులతో కలిసి రోడ్డుపై ధర్నా, రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు. తక్షణమే రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీని నిర్మించి రోడ్డుపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త శ్రీనివాస్, తడి గొప్పుల రమేస్, ఎండి షఫీ, అంతం ఎల్లారెడ్డి తదితరులున్నారు.

# వరదబాధితులు అధైర్యపడొద్దు

SSప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

సిద్దిపేట జిల్లాలో 4844 ఎకరాల్లో వరి, 588ఎకరాల్లో పత్తి నష్టం

రైతులకు ఎకరానికి రూ. 10వేల చొప్పున పరిహారం అందిస్తాం

మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** వరదబాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అవసరమగు చర్యలు చేపట్టిందని.. ఏవ్వరు ఆదైర్యపడవద్దని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈనెల 29న ఇంతకు ముందు ఎన్నడు లేని విధంగా జిల్లాలో కురిసన వర్షానికి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చర్యలు చేపట్టిందన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలతో 3491 రైతులకు సంబంధించి 4844 ఎకరాల్లో వరి, 393 రైతులకు సంబంధించిన 588 ఎకరాల్లో పత్తి, 32 రైతులకు సంబంధించి 51 ఎకరాల్లో పంట నష్టం మొక్కజొన్న పంటలకు నష్టం కలిగిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహెడ. హుస్నాబాద్, అక్కన్నపేట,మండలాల్లో 2565 రైతులకు సంబంధించి 3454 ఎకరాల్లో వరి, 37 ఎకరాల్లో మొక్కజొన్న, 454 ఎకరాల్లో పత్తి పంట నష్టంగా ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. నష్టపోయిన రైతంగానికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విధంగా ఎకరానికి 10వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించటం జరిగిందన్నారు. వాటితో పాటు అధిక వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి రోడ్లను, కల్వర్టలను గుర్తించి వాటి పునరుద్దరణకు పనులతో పాటు భవిష్యత్తులో ఏలాంటి ఇబ్బంది కలుగకుండ శాశ్వత నిర్మాణాలకు చేపట్టెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో వర్షానికి తడిసిన 230 మెట్రిక్ టన్నుల వరిధాన్యం తడువగా రైతులు నష్టపోవద్దని ఉద్దేశ్యంతో తడిచిన వరిధాన్యాన్ని మద్దతు ధరతో సేకరించి రైస్‌మిల్లులకు తరలించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అలాగే అక్కన్నపేట మండలం మొత్కుపల్లి వరదలో గల్లంతై మృత్యువాత పడ్డ ముగ్గురి కుటుంబాలు, అలాగే వర్షానికి మృతిచెందిన 8 పశువుల యజమానులకు ప్రభుత్వం పక్షాన ఆదుకుంటామన్నారు.హుస్నాబాద్ పట్టణంలో మురుగునీరు, వరదనీరు,డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణానికి 80 కోట్ల రూపాయలతో డిపిఆర్ నిర్మాణం రూపొందించినట్లు తెలిపారు. వరదబాదితులు ఆదైర్యపడవడవద్దని కాంగ్రెస్ సర్కార్ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా అర్బన్‌మండలం మిట్టపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి సందర్శించి.. కొనుగోలు ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతులను కొనుగోలు కేంద్రాల్లో ఏవైన సమస్యలు ఉన్నయా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 3 లారీల్లో 1106 క్వింటళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, శ్రీ బాలాజీ ఇండస్ట్రీ గాడిచర్లపల్లికి పంపించినట్లు తెలిపారు. మిల్లర్ ట్యాగింగ్ చేసుకొని జనరేట్ చేస్తే డబ్బులు రైతుల ఖాతాలో జమఅవుతాయని సెంటర్ సిబ్బంది కలెక్టర్ వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిసిఎస్‌ను ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులు తేమశాతం వచ్చేవరకు కేంద్రంలో ఆరబోసి వాళ్లు సాయంత్రం కుప్పలు చేసుకొని టార్పాలి రన్ కవర్లు కప్పితే అకాల వర్షాలు వచ్చిన ధాన్యం తడవకుండ ఉంటుందన్నారు. తేమశాతం వచ్చేవరకు పొలాల వద్ద ఆరబోయటం మంచిదని రైతులకు సూచించారు. 12 మంది రైతుల ధాన్యానికి తేమ వచ్చిందని. వరి శుభ్రం చేశాక ఎక్కువ మంది లెబర్‌ను పెట్టుకొని గన్నీల్లో నింపి రాత్రి వరకు లోడ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. తేమశాతం రాగానే క్లీనింగ్ చేసి గన్ని బ్యాగులో నింపి లోడ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## పట్టణ రూపు రేఖలు మార్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందులో భాగంగా పట్టణ అభివృద్ధికి గాను మరో రూ. 15 కోట్లు మంజూరు చేయించినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ శాఖ జారీ చేసిన జీవో (566) కాపీలను శనివారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సుల్తానాబాద్ పట్టణం పై సవతి తల్లి ప్రేమ చూపించారని అన్నారు. అభివృద్ధిలో పట్టణం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. తాను పక్కనే ఉన్న శివపల్లి గ్రామంలో పుట్టినప్పటికీ, సుల్తానాబాద్ ప్రజల్లో ఒకరిగా ఇక్కడే పెరిగి చదువుకున్నానని చెప్పారు. అందుకే పట్టణం రుణం తీర్చుకునేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. రూ. 15 కోట్లను పట్టణంలో ఇంటర్నల్ రోడ్లు, జెంక్షన్ లు,డ్రైనేజీలు, కల్వర్టులు, విలీన గ్రామాల అభివృద్ధికి వెచ్చించనున్నట్టు చెప్పారు. కోరగానే నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు తనకు అండగా నిలవాలని, మరిన్ని నిధులను సమీకరించి అభివృద్ధి పనులు చేపడతానని ఎమ్మెల్యే అన్నారు.

## ఆటోస్టాండ్ అడ్డాను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో ఆటో స్టాండ్ అడ్డాను జగిత్యాల ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆటో కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. అర్బన్ హౌసింగ్‌లో కాలనీలో ఆటోస్టాండ్ బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల లక్ష్మన్, చెట్‌పల్లి సుదాకర్, తౌలిప్రేమ శ్రీనివాస్, చింత సుధీర్, రామగిరి రమేష్, స్వామి, ఖలీల్, రాజు, ఫజల్, అక్మల్, సలీం, సోహెల్, లతీఫ్, ఫజల్, ఇమ్రాన్ శ్రీనివాస్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేను వాళ్ల.. వీళ్ల బాణాన్ని కాదు.. తెలంగాణ ప్రజల బాణాన్ని

కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనంబాట కార్యక్రమం రెండో రోజు జిల్లాలో కొనసాగింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మేధావులు, విద్యావేత్తలు, వివిధ సంఘాల నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ శూన్యత నెలకొని ఉందన్నారు. ప్రజల తరుపున కొట్లాడాల్సిన పార్టీలు ఆ పని చేయడం లేదన్నారు. కవిత ఎవరు విడిచిన బాణం అనే ప్రశ్నకు సమాధానమిస్తూ..తను ఎవరి బాణాన్ని కాదని.. తెలంగాణ ప్రజల బాణాన్ని అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల సమస్యల తీర్చడమే ప్రాధాన్యంగా ప్రజల గొంతుగా మారుతామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు పర్యటించి అన్ని వర్గాల ప్రజలను కలుస్తామని అన్నారు. అనంతరం తమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో బాగంగా ప్రజలను కలిసినప్పుడు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. మొంథా తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.తుపాన్ ప్రభావంతో పంటలు నష్టపోయి రైతులు గోస పడుతుంటే ప్రజాప్రతినిధులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజీగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు.బీసీ గురుకులంలో అనుమానస్పదంగా మృతి చెందిన శ్రీవర్షిత విషయంలో ఏం జరిగిందో తెలియాలని అన్నారు. గత ఏడాదిన్నర కాలంలో వెల్ఫేర్ హాస్టల్స్‌లో 110 మంది పిల్లలు చనిపోయారని అన్నారు. వెల్ఫేర్ హాస్టల్స్ కు పిల్లలను పంపించాలంటే పరిస్థితులు మారాలన్నారు. కల్వల ప్రాజెక్టు మత్తడి కొట్టుకుపోయి మూడెళ్లు గడుస్తుందని... మత్తడి నిర్మాణానికి మంజూరైన రూ.70 కోట్లను తక్షణమే ఇచ్చి శాశ్వతంగా మత్తడి నిర్మాణం చేపట్టాలన్నారు. చేపలు పట్టుకునే 180 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. రామడుగు శిల్పాకళకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వారికి 5 ఎకరాలు ప్రభుత్వ స్థలాన్ని ఇవ్వాలన్నారు. కరీంనగర్ ఎక్కడ స్మార్ట్ సిటిగా కనబడుత లేదన్నారు. పాత కరీంనగర్ లాగే కనబడుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తికాక డ్రైనేజీని డైరెక్టుగా మానేరులో డంప్ చేస్తున్నారని అన్నారు. స్మార్ట్ సిటి విషయంలో బీజేపీ చేసేది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి వర్కింగ్ ప్రసిడెంట్ ఎల్. రూప్ సింగ్, జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తదితరతులు పాల్గొన్నారు.

## మేకల మల్లయ్య అశయాలను కొనసాగిద్దాం

సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి గడిపె మల్లేశ్



**ప్రజాపక్షం/హుస్నాబాద్:** శ్రమజీవి తోపుడు బండ్ల సంఘం నాయకుడు మేకల మల్లయ్య యాదవ్ అశయాలను ప్రతి కార్మికుడు కొనసాగించాలని సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి గడిపే మల్లేశ్ పిలుపు నిచ్చారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని సిపిఐ భవనంలో మల్లయ్య 12వ వర్ధంతిని అయన చిత్రపటానికి పూల మాల వేసి సిపిఐ నాయకులు ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ శ్రమను నమ్ముకని కష్టజీవులకు అండగా నిలిచి అన్యాయంను ఎదిరించి కార్మికుల కోసం నిరంతం పోరటం చేసి అసువులుచబాసిన మేకల మల్లయ్య మన మధ్య లేక పోయిన అయన పేదల కొసం చేసిన ప్రతి పనిని మనం గుర్తుంచుకుని మల్లయ్య అశయాలను కొనసాగిద్దామని అప్పుడే అయన అశయం నేరవేరుతుందని అన్నారు. పేదవాడికి రాజ్యాధికారం రావాలని బాబా సాహేబ్ అంబేద్కర్ కన్న కళలు నేటికి నేరవేరలేదని , దేశంకు స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన నేటికి పేదవాడు పేదవాడిగానే తమ జీవితాన్ని కోనసాగించవలసి పరిస్థితి ఏర్పాడిందని అవేదన వ్యక్తం చేశారు. పేద వాడికి న్యాయం జరగాలన్నా సిపిఐ పార్టీ ఎర్ర జెండ అండ ఎంతో అవసరమని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న ప్రజాపోరాటాల్లో ప్రతి ఒక్కరు కలిసి రావాలని మల్లేశ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గూడ పద్మ, ఐలేని మల్లారెడ్డి, కాల్వ ఎల్లయ్య, డి రజిత, పెద్ది నిర్మలా, అంకుశవలి, దుండుగుల ఎల్లయ్య, చంద్రశేకర్ మేకల , శంకరాచారి, వేంకటేశ్వర్లుపాల్గోన్నారు.

## క్లెయిమ్ చేయని ఆస్తులపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్:** దీర్ఘకాలంగా క్లెయిమ్ చేయని ఆస్తులు (బ్యాంకు డిపాజిట్లు, బీమా, పిఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు)ను క్లెయిమ్ చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకు, బీమా, ఆర్థిక సంస్థల ప్రతినిధులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బ్యాంకు బీమా, నియంత్రణ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. బ్యాంకు ఖాతా ప్రారంభించేటప్పుడు అన్ని వివరాలు పూర్తిగా నింపి నామినీ వివరాలు తప్పనిసరిగా రాయాలన్నారు. పలువురు ఉద్యోగ, ఉపాధి రీత్యా వివిధ ప్రాంతాల్లో నివసించినప్పుడు వివిధ ఆర్థిక సంస్థల్లో చేసిన ఇన్వెస్ట్‌మెంట్లు, క్లెయిమ్ చేయకుండా వదిలేశారన్నారు. దీంతో వారి అడ్రస్, కుటుంబ సభ్యుల వివరాలు తెలియక ఖాతాల్లోనే సొమ్ము ఉండిపోయిందన్నారు. ఆధార్, ఫోన్ వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా క్లెయిమ్ చేయని ఆస్తులు రెండు లక్షల కోట్లు ఉందని, వీటిని అర్హులైన పౌరులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉద్గమ్ పోర్టల్‌ను ప్రవేశపెట్టిందన్నారు. గుజరాత్‌లో అక్టోబర్ 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీటతారామన్ మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో దీనిని ప్రారంభించారన్నారు. సంబంధిత బ్యాంకులు, సంస్థల వద్దుకు వెళ్లి తమ వద్ద ఉన్న సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని సూచించారు. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, గ్రామాల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఈ కార్యక్రమం గురించి వివరించాలన్నారు. పదేళ్లు ఖాతాను వినియోగించకుండా ఉంటే డెఫ్ ఫండ్‌లోకి వెళ్తుందన్నారు. ఎవరైనా వివరాలు సమర్పిస్తే డెఫ్ నుంచి యాక్టివేట్ చేసి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ప్రతినిధులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిజిఎం సోలంకి, యూబిఐ డిజిఎం అపర్ణ రెడ్డి, బ్యాంకు అధికారులు జి.ఆర్.శ్రీహరి, అపర్ణ రెడ్డి, యశ్వంత్ సాయి తదితరులున్నారు.

## తుపాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి: ఇన్‌చార్జి కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల తుఫాన్ తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షికంగా, పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు, రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నష్టంపై ఆర్అండ్ బీ, పీఆర్ అధికారులు, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ హాస్టళ్ల, ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ, డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటి పారుదల శాఖ అధికారులు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారంలోగా అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల పోలింగ్

44.29 శాతం నమోదైన పోలింగ్

ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ అర్బన్ బ్యాంకు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కరీంనగర్, జగిత్యాల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 44.29 పోలింగ్ శాతం నమోదయ్యింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ జరిగింది. మొత్తం ఓటర్లు 9287 మంది సభ్యులుండగా కేవలం 4114 మంది సభ్యులు ఓటు నమోదు చేసుకున్నారు. 12 డైరెక్టర్ స్థానాలకు గాను 54 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 12 మందిలో 9 జనరల్ కేటగిరీ నుంచి, ఇద్దరు మహిళలు, ఒకరు ఎస్సీ ఎస్టీ కేటగిరీ నుంచి ఎన్నికవుతారు. జనరల్ కేటగిరీలోని 9 డైరెక్టర్ స్థానాలకు 41 మంది పోటీ చేస్తుండగా మహిళా కేటగిరీలోని ఇద్దరు డైరెక్టర్ స్థానాలకు 5గురు పోటీ చేస్తున్నారు. ఎస్సీఎస్టీ కేటగిరీలోని ఒక స్థానానికి 8 మంది పోటీ చేస్తున్నారు. ఆయా కేటగిరీల వారీగా ముద్రించిన బ్యాలెట్ పత్రాలపై అర్బన్ బ్యాంకు మెంబర్లు వేర్వేరుగా ఓట్లు వేసారు. 12 మంది డైరెక్టర్లలో ఏడుగురు మద్దతు ఉన్న వారు చైర్మన్‌గా ఎన్నికవుతారు. అయితే కరీంనగర్ అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో మూడు ప్యానెళ్ల మద్య తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు మద్దతిస్తున్న ఒక ప్యానెల్, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్లు కర్ర రాజశేఖర్, గడ్డం విలాస్రెడ్డి ప్యానెళ్ల మద్య తీవ్ర పోటీ నెలకొన్నట్లు మద్దతుదారులు చెప్పుకొస్తున్నారు. సాయంత్రం నుంచి కరీంనగర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. కరీంనగర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. నాలుగు ఏర్పాటు చేసిన కౌంటింగ్ సిబ్బంది బాక్సులు తెరిచి బ్యాలెట్ పేపర్లను కట్టలుగా కట్టి అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. కాగా అర్ధరాత్రి వరకు ఫలితం తేలే అవకాశముంది.



## హంగర్గ గ్రామంలో ఎఐటియుసి జెండా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/బోధన్‌:** పోతంగల్ మండలం హంగర్గ గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఏఐటియుసి జెండాను రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వై.ఓమయ్య, నియోజక వర్గ కార్యదర్శి దుబాస్ రాములు మాట్లాడుతూ.. భారతదేశంలో ఏఐటియుసి 1920 అక్టోబర్ 31వ తేదిన ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఈ దేశంలో ఉన్న కార్మికులకు ఎనిమిది గంటల పని, పని భద్రతా పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సురెన్స్ గుర్తింపు కార్డు, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం కోసం ఏఐటియుసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 31న దేశంలో అమలవుతున్న చట్టాలు అన్నీ కూడా ఏఐటియుసి నాయకత్వాన ఈ దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాడి సాధించడం జరిగిందన్నారు. కాని బిజెపి మోడీ సర్కార్ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వేర్యం చేస్తూ, ప్రైవేట్ పరం చేస్తున్నారని విమర్శించారు.

## పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రమాదకరంగా ఉందన్నారు. పాఠశాల నూతన భవనం మంజూరు కోసం ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదన్నారు. అయితే డెక్కన్ రౌండ్ టేండ్ ట్రస్ట్ ఇండియా 189 ముందుకు వచ్చి 50 లక్షల వ్యాయంతో పాఠశాల నూతన భవనం, మరుగుదొడ్ల నిర్మాణానికి ట్రస్ట్ చైర్మన్ ఆదిత్య కేడియ కుటుంబ సమేతంగా భూమి పూజ చేశారన్నారు. ఈ పాఠశాల భవనం మూడు నెలల్లో పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు అన్నారు. పాఠశాల భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిన రౌండ్ టేండ్ ట్రస్ట్ ఇండియా 189 సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు లతా రమేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వీస్ తదితరులు పాల్గొన్నారు.

## 5 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు 5 వరద గేట్లు ఎత్తివేసి 43135 క్యూసెక్కుల నీటిని మాంజీరాలోకి వదిలిపెడుతున్నట్లు ప్రాజెక్టు ఏఈలు సాకేత్, అక్షయ్‌లు శనివారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎగువ ప్రాంతం నుండి ప్రాజెక్టులోకి భారీ మొత్తంలో వరదనీరు వస్తున్నందునానీటిని ప్రాజెక్టు 5 వరద గేట్లు ఎత్తివేసి నీటిని మాంజీరాలోకి వదులుతున్నామని పేర్కొన్నారు.

## అటవీ ఉల్లంఘనకు పాల్పడిన ఇద్దరికి బైండోవర్



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం డివిజన్ తాళ్లపేట రేంజ్ పరిధిలోని తపాలపూర్ బీట్‌లో అటవీ ఉల్లంఘన చర్యలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అధికారులు పట్టుకున్నారు. వారిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ రాజా మనోహర్ రెడ్డి ఎదుట హాజరుపరచగా, తహశీల్దార్ వారిని బైండోవర్ చేశారు. తపాలపూర్ గ్రామానికి చెందిన ఎదుల చంద్రయ్య, ఒడ్డెపెల్లి శ్రీనివాస్‌లు రంపం, జియా వైర్‌లతో అటవీ ప్రాంతంలో తిరుగుతుండగా, తపాలపూర్ అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ నహీదా, బేస్ క్యాంప్ వాచర్ల సాయంతో వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తాళ్లపేట రేంజ్ అధికారి సుష్మారావు ఆదేశాల మేరకు వారిని తహశీల్దార్ ఎదుట హాజరుపరిచారు. నిందితులు ఒక్కొక్కరు రూ.50,000 పూచీకత్తుతో ఆరు నెలల కాలానికి సత్ప్రవర్తనతో ఉంటామని బాండ్‌పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సాగరిక, బీట్ అధికారి సాయి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తేమతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

కొలం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిడం భీంరావ్ డిమాండ్




**ప్రజాపక్షం / కేరమేరి :** తేమతో సంబంధం లేకుండా రైతుల వద్ద నుండి పత్తిని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని కొలం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిడం భీంరావ్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శనివారం కేరమేరి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది అధిక వర్షాలు, నేటికీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అధికారులు తేమ పేరుతో కొనుగోళ్లలో కోత విధించడం సరికాదన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు గిట్టుబాటు ధర పెట్టకపోవడం రైతులపై చిన్న చూపు చూడటమే అని ఆయన ఆరోపించారు. ఇదే అదనుగా ప్రైవేటు వ్యాపారాలు రైతుల కష్టాలను సొమ్ము చేసుకొని, ఇష్టానుసారంగా తమకు తోచిన విధంగా పత్తి కొనుగోలు చేస్తున్నాయని విమర్శించారు. తేమతో సంబంధం లేకుండా పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మాడవి భరత్ భూషణ్, పంద్రం యశ్వంత్ రావు, అడా ఆనంద్, కుర్సెంగా యాదోరావ్, టెకం భీంరావ్ పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు స్వాధీనం ఒకరి అరెస్ట్



**ప్రజాపక్షం / కేరమేరి :** కేరమేరి మండలంలోని పద్మావతి గ్రామంలో నిషేధిత గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి, గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్, ఆసిఫాబాద్ ఎఎస్‌పి చిత్తరంజన్ ఆదేశాల మేరకు కేరమేరి ఎస్ఐ మధుకర్ తన సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. అంతాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పద్మావతి గ్రామ నివాసి అక్రే విశ్వనాథ్ (55), తండ్రి సంబాజీ వద్ద ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొక్కల అంచనా విలువ సుమారు రూ.50,000 ఉంటుందని ఎస్ఐ మధుకర్ తెలిపారు. నిందితుడిపై సంబంధిత చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు చర్యలు కొనసాగిస్తారని ఎస్ఐ హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పీచర మాజీ ఎంపిటిసి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** లక్ష్మణచాంద మండలం పీచర గ్రామ మాజీ ఎంపీటీసీ బుర్రి భూమన్న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కూచాడి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు చూసి అకర్షితులై పార్టీలో చేరుతున్నానని బుర్రి భూమన్న తెలిపారు.భూమన్నతో పాటు మరో 50 మంది యువకులు,గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి,ప్రతి పేద కుటుంబం వరకు పార్తీట పథకాలను చేరవేయాలన్నారు.పేద,మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు.

# రాష్ట్రానికి తలమానికం నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్



### దేవాదాయ శాఖ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్ టూరిస్ట్ హబ్ గా మారనుందని దేవాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని అటవీ ప్రాంతంలో ఏకో పార్క్ కాటేజీలను ఆమె ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు. ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని తెలిపారు. పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయనీ తెలిపారు. కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుపాలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహదపడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్, ప్రధాన అటవీ సంరక్షణ అధికారి, సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి, విష్ణు చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారి జోజీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

### కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్





**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** పెంబి మండలంలోని నాగపూర్ గ్రా మంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వరి ధాన్యం కొనుగోలుప ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**పాఠశాల,అంగన్వాడీ ఆకస్మిక తనిఖీ**

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ముందు,కలెక్టర్ అభిలాష అభినవ్ సమీపంలో గల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులతో కథలు చదివించడం,లెక్కలు చేయించడం ద్వారా వారి విద్యా స్థాయిని పరిశీలించారు.అనంతరం,పూర్వ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి,చిన్నారులకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు.

**గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన**

అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌తో కలిసి పెంబి మండలంలోని కోసగుట్ట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి,నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్,డీపీవో శ్రీనివాస్,తహసిల్దార్ లక్ష్మణ్,ఎంపీడీవో రమేష్,ఇతర అధికారులు,సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని అబ్దులాపూర్, కనకాపూర్,జోహార్ పూర్, వాస్తాపూర్, వట్టోలి,ధర్మోర, పంచగుడి, మొల, గడ్చందా,రాజుర,లోకేశ్వరం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకేపీ),ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం(పిఎసిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్,పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు మండల బిజెపి అధ్యక్షుడు సాయన్న,ఎమ్మార్వో భోజన్న లతో కలిసి ప్రారంభించారు. చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల ధాన్యానికి 2389 రూపాయలు, సాధా రణ రకం ధాన్యానికి 2369 రూపా యలని,నాణ్యమైన ధాన్యాన్ని కొను గోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మోసపోవద్దని కోరా రు.రైతలు శ్రమ దోపిడికి గురి కా కుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని సూచించారు.వరి ధా న్యానికి తే మ 17 శాతం వచ్చేలా చూసి కొను గోలు కేంద్రాలకు తరలించాలని ఎమ్మెల్యే రైతులకు తెలిపారు.మెండే శ్రీధర్ చిన్నారావు,బిజెపి జిల్లా ఉపా ధ్యక్షుడు నల్ల రమేష్ మాజీ సర్పంచ్ ముత్త గౌడ్ మాజీ ఎంపీటీసీ నరసవ్వ పోతన్న, సరస్వతి,ప్రవీణ్ ఐకెపి సిబ్బంది ఏఈఓ మౌనిక జిపిఓ శ్రీధర్ రైతులు పాల్గొన్నారు.

# తల నరికి, వేళ్లు తొలగించి మహిళ హత్య

### నవీపేట్ మండలంలో దారుణం సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిపి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం మిట్టాపూర్ శివారులో అత్యంత కిరాతకమైన ఘటన చేటుచోసుకుంది. గుర్తు తెలియని మహిళను దారుణంగా హత్య చేసిన దుండగులు, ఆమె మృతదేహాన్ని బాసర ప్రధాన రహదారి పక్కన పడేశారు. అంతేగాకుండా ఆమెను గుర్తు పట్టకుండా ఉండేందుకు దుండగులు చేతుల వేళ్లతో సహా మణికట్టు వరకు నరికివేశారు. బాసర ప్రధాన రహదారి పక్కన వివస్త్రగా పడి ఉన్న మహిళ మృతదేహాన్ని శనివారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 30 నుంచి 40ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహం వివస్త్రగా ఉండటం, అలాగే శరీర భాగాలను నరికివేయడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్న పోలీసులు, ఈ హత్యకు ముందు హత్యచారం జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తల, చేతి వేళ్లను నరికి వేయడం ద్వారా దుండగులు మహిళ గుర్తింపును చెరిపేయడానికి ప్రయత్నించారని, అలాగే ఇది వ్యక్తిగత కక్షల కారణంగా జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ హత్య వేరే ప్రాంతంలో చేసి, ఆ తరువాత మృతదేహాన్ని ఇక్కడ పడవేశారా.. లేక స్థలంలోనే ఈ హత్య చేశారా..? అని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య స్వయంగా సంఘటన స్థలాన్ని సందర్శించి దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. హుటాహుటిన 10స్పెషల్ టీమ్‌లను రంగంలోకి దించి, హత్యకు సంబంధించిన ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌లను ఘటన స్థలానికి రప్పించారు. ఈ దారుణ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలను, నిందితులను త్వరలో గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని సిపి సాయి చైతన్య తెలిపారు.

## ఉద్రిక్తతల నడుమ దుకాణాల కూల్చివేత

తండ్రి కొడుకుల ఆత్మహత్యా యత్నం



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల సమయంలో కూల్చివేతలు ఉద్రిక్తతలకు దారితీశాయి. మున్సిపాలిటీ జెసిబిల సాయంతో కోళ్ల దుకాణాలు, పండ్ల షాపులు, కూల్చివేస్తుండగా, తమ దుకాణాలు కూల్చవద్దని కోరిన ఎండి. గౌస్, అతని కొడుకు ఇమ్రాన్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. వెంటనే అక్కడికి చేరుకున్న వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పోలీసులు తండ్రీ కొడుకులను అదుపులోకి తీసుకొని పరిస్థితిని నియంత్రించారు. ఈ ఘటనతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బెల్లంపల్లి ఎఆర్ హెడ్‌క్వార్టర్స్ నుండి ప్రత్యేక బలగాలు చేరుకొని భారీ పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. రోడ్డు విస్తరణ పనులను సబ్ కలెక్టర్ మనోజ్ స్వయంగా పరిశీలించారు. తమ దుకాణాలు కూల్చవద్దని చిరు వ్యాపారులు ప్రధాన రహదారిపై రాస్తారోఖో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్‌పై నినాదాలు చేస్తూ పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యాపారులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ దుకాణాల్లోనే జీవనం సాగిస్తున్నామని, హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు కూల్చివేతలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## డాక్టర్ ఎస్. రవీందర్‌కు ఎపిజె అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** టియు సారంగాపూర్ బీఈడీ కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎస్.రవీందర్‌కు అక్టోబర్ 15న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం వారందించే ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్అవార్డు 2025 కు ఎంపిక చేశారు. ఇటీవల డాక్టర్ రవీందర్‌కు ఇంటర్నేషనల్ టీచర్ ఎక్సలెన్స్అవార్డు 2025 అందుకున్నారు. త్రేతయుగ్ ఫౌండేషన్, యుపి అయోధ్య వారు అందించే ఈ ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు 2025 కి ఎంపిక కావటం రెండు అవార్డులు ప్రతిష్టాత్మకమైన త్రేతాయుగ్ ఫౌండేషన్ నుండి రావటం ఎంతో అభినందనీయమని తెలిపారు. డాక్టర్ రవీందర్ టియు సారంగాపూర్ బిఇడి కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. టెట్, డిఎస్‌సి పరీక్షలకు ప్రిపేరయ్యేవారికి సైకాలజి పాఠాలను కూడా తమ ఛానల్ ద్వారా అందిస్తున్నారు. డాక్టర్ రవీందర్‌కు ఈ అవార్డు రావటం పట్ల తమ తల్లిదండ్రులు లక్ష్మయ్య, మణెమ్మ సతీమణి స్వరూపారాణి సోదరి ఉషశ్రీ సూర్యపేట మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ వెంకట్‌నారాయణ, సూర్యపేట జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సవీందర్‌కుమార్, సహోదరులు పృథ్వీకుమార్, దుర్గాప్రసాద్, రాజేశ్వరి అభినందనలు తెలియజేస్తూ ఇంకా ఎన్నో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

# లోక్‌అదాలత్ తక్కువ వ్యయంతో సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక

### జిల్లా న్యాయ సేవాధికారి కార్యదర్శి బి. సౌజన్య




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతోప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 15112025 న జరగబోయే ప్రత్యేక లోకఆదాలత్ నిర్వహణకు సంబందించిన ఏర్పాట్లు సమన్వయ చర్యలు ,కేసుల గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీ కమ్ చైర్‌పర్సన్ ,జిల్లా న్యాయ సేవాధికారి జి.భవాని చంద్ర అధ్యక్షత వహించగా జిల్లా న్యాయ సేవాఅధికారి కార్యదర్శి బి. సౌజన్య పాల్గొన్నారు. ఈసందర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ లోకఅదాలత్ ప్రజలకు వేగవంతమైన తక్కువ వ్యయంతో ,సమోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. కోర్టు పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత ప రిష్కారం లబించడం లోకఆదాలత్ ప్రదాన ఉద్దేశ్యమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి వివాదాలు స యోధ్య పద్ధతిలో పరిష్కారం పొందుతాయని గమనించారు. పోలీసు అధికారు లు ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సమోధ్య సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తి ంచి వాటి జాబితాలు సిద్ధం చేయాలని కాంపోండబుల్ ,క్రిమినల్ కేసులు, చెక్కు టౌన్స్ కేసులు చిన్నపాటి వివాధాలు కుటుంబ సంబందిత ,మోబార్ యాక్సిడెంట్ క్లైయిమ్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలన్నారు. మహిళా కుటుంబ పొరుగు సామాజిక వివాధాల విషయంలో ముందుగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం సాధ్యమయ్యేల చర్యలు తీసుకోవాలన్నారు. కల్పించడం పోలీసు శాఖ బాద్యత అని ఆమె గుర్తు చేశారు. పోలీసు శాఖ సహకారం లేకుండా లోకఆదాలత్ విజయవంతం కాదని స్పష్టం చేశారు. ప్రజలు తమ కేసులు లోకాదాలత్‌లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే జిల్లా న్యాయ సేవాఅధికార సంగారెడ్డి కార్యాలయాన్ని ,సంబందిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చునన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ప్రతినిదులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు కోర్టు లైజన్ అధికారులు ,జిల్లా న్యాయ సేవాధికారి సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడ

## న్యూజిలాండ్ జోరు

### వరుసగా 10 సిరీస్‌లు క్లీన్‌స్వీప్..




వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్ జోరు కొనసాగుతోంది. ఈ ఫార్మాట్‌లో వరుసగా ప్రత్యర్థులను మట్టికరిపిస్తున్న కివీస్ ఈసారి ఇంగ్లాండ్‌ను వైట్‌వాష్ చేసింది. మూడో వన్డేలో 2 వికెట్లతో గెలుపొందిన బ్లాక్‌క్యాప్స్ 42 ఏళ్ల తర్వాత ఇంగ్లాండ్‌పై క్లీన్‌స్వీప్ చేసింది. మొత్తంగా ఆ జట్టుకు వరుసగా ఇది పదో సిరీస్ విజయం. 2019లో టీమిండియా చేతిలో ఓటమి తర్వాత నుంచి ఒక్క సిరీస్‌లోనూ కివీస్ ఓడిపోలేదు. అంతేకాదు ఈ పదింటా క్లీన్‌స్వీప్ చేయడం విశేషం. వన్డే ఫార్మాట్‌లో న్యూజిలాండ్ జట్టు తిరుగులేని శక్తిగా అవతరిస్తోంది. ఐసిసి టోర్నీల్లో అద్భుతంగా ఆడే కివీస్ ద్వైపాక్షిక సిరీస్‌లలో చెలరేగిపోతోంది. ఆరేళ్ల క్రితం భారత జట్టు చేతిలో సిరీస్‌ను కోల్పోయిన న్యూజిలాండ్ ఆపై అన్నింటా విజయభేరి మోగిస్తోంది. ఇటీవలే పాకిస్థాన్‌పై సిరీస్ పట్టేసిన కివీస్ ఇప్పుడు ఇంగ్లాండ్ భరతం పట్టింది. మూడో వన్డేలో బ్లెయిర్ టిక్నర్ విజృంభణతో ఇంగ్లండ 222 పరుగులకే ఆలౌటయ్యింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని 44.4 ఓవర్లలో ఛేదించిన సాంట్నర్ సేన పర్యాటక జట్టును వైట్‌వాష్ చేసింది. తద్వారా రికార్డు స్థాయిలో 10వ సారి ట్రోఫీని ఒడిసిపట్టుకుంది. యాభై ఓవర్ల ఫార్మాట్‌లో ఆ జట్టు ఎంత బలంగా ఉందో అర్థమవుతోంది. మూడు మ్యాచుల్లో దంచేసిన డారిల్ మిచెల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా, నాలుగు వికెట్లతో ఇంగ్లాండ్ నడ్డివిరిచిన బ్లెయిర్ టిక్నర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యారు.
ఇంగ్లాండ్ విషయానికొస్తే.. గత కొంతకాలంగా ఆ జట్టు ఆట అధ్వాన్నంగా మారింది. 2019లో తొలిసారి వన్డే ఛాంపియన్‌గా అవతరించిన ఆ జట్టు పతనం కొనసాగుతోంది. వెస్టిండీస్, ఆస్ట్రేలియా, భారత్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ చేతిలో సిరీస్ కోల్పోయిన ఇంగ్లాండ్. దుబాయ్ వేదికగా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఇప్పుడు కివీస్ బౌలర్లను ఎదుర్కోలేక 42 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది.

## ప్రపంచకప్ గెలిస్తే..
## అమ్మాయిలకు బిసిసిఐ భారీ బొనాంజా!




మహిళల వన్డే ప్రపంచ కప్ తుది అంకానికి చేరుకుంది. నేడు ముంబయి వేదికగా జరగనున్న ఫైనల్‌లో భారత్‌తో దక్షిణాఫ్రికా తలపడనుంది. ఈ రెండు జట్లు ఇప్పటివరకు టైటిల్ సాధించకపోవడంతో ఈ సారి కొత్త ఛాంపియన్‌ను చూడబోతున్నాం. ఇప్పటివరకు రెండుసార్లు (2005, 2017) ఫైనల్ చేరినా భారత్ విశ్వవిజేతగా నిలవలేకపోయింది. ఇప్పుడు మూడోసారి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతోంది. సెమీస్‌లో బలమైన ఆస్ట్రేలియాను ఓడించి ఊపుమీదున్న హర్మన్‌ప్రీత్ సేన.. తుది పోరులోనూ అదే జోరును కొనసాగించి కప్‌ను ఎగరేసుకుపోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. భారత అమ్మాయిలు ప్రపంచ కప్ సాధిస్తే.. వారికి భారీ బొనాంజా ఇవ్వాలని బిసిసిఐ యోచిస్తోందని సమాచారం. భారత పురుషుల జట్టు 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచినప్పుడు ఆటగాళ్లు, సహాయక సిబ్బందికి కలిపి బిసిసిఐ రూ.125 కోట్ల ప్రైజ్‌మనీని అందించింది. ఒకవేళ హర్మన్‌ప్రీత్ సేన విశ్వవిజేతగా నిలిస్తే అంతే మొత్తంలో నజరానా ప్రకటించాలని బోర్డు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. 'పురుషులు, మహిళా క్రికెటర్లకు బిసిసిఐ సమానంగా వేతనాలు చెల్లిస్తోంది. అందువల్ల భారత మహిళల జట్టు ప్రపంచ కప్ గెలిస్తే పురుషుల టీమ్ టీ20 ప్రపంచ కప్ సాధించినప్పుడు ఎంత మొత్తంలో నజరానా ప్రకటించారో ఇప్పుడు కూడా అంతే స్థాయిలో బొనాంజా ప్రకటించడం కోసం చర్చలు జరుగుతున్నాయి. కానీ, భారత్ వరల్డ్ కప్ గెలవక ముందే ప్రకటన చేయడం మంచిది కాదు' అని బిసిసిఐ వర్గాలు పిటిఐకి తెలిపాయి. లార్డ్స్‌లో జరిగిన 2017 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇంగ్లాండ్ చేతిలో భారత్ 9 పరుగుల తేడాతో ఓడిపోయింది. అప్పుడు భారత జట్టులోని ప్రతి ప్లేయర్‌కు బిసిసిఐ రూ.50 లక్షల చొప్పున ప్రైజ్‌మనీ ఇచ్చింది. సహాయక సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.25 లక్షలు అందించింది. 2024 టీ20 ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా సాధించిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు బార్బడోస్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో 7 పరుగుల తేడాతో గెలిచి విశ్వ విజేతగా నిలిచింది. 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత భారత్ పొట్టి కప్పును సాధించడం విశేషం. ఈ మ్యాచ్ ముగిసిన అనంతరం రోహిత్, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20 కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు.

## టెన్నిస్‌కు గుడ్‌బై

### రిటైర్మెంట్ ప్రకటించిన రోహన్ బొప్పన్న



ఇండియన్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బొప్పన్న.. అంతర్జాతీయ టెన్నిస్‌కు అధికారికంగా గుడ్‌బై చెప్పాడు. గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన నలుగురు భారతీయ ఆటగాళ్లలో అతనొక్కడు. ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు శనివారం రోహన్ బొప్పన్న పేర్కొన్నాడు. టెన్నిస్‌కు వీడ్కోలు పలికిన విషయాన్ని అతను తన ఎక్స్‌లో పోస్టు చేశాడు. దాదాపు రెండు దశాబ్ధాల పాటు అతను టెన్నిస్ కెరీర్‌ను కొనసాగించాడు. 45 ఏళ్ల ఉన్న బొప్పన్న చివరి సారి పారిస్ మాస్టర్స్ ఆడాడు. ఆ టోర్నీలో కజక్ ప్లేయర్‌తో జోడి కట్టాడు. కానీ ఓపెనింగ్ రౌండ్‌లోనే ఆ జంట ఇంటిబాటపట్టింది. రిటైర్మెంట్ సందర్భంగా ఎక్స్ అకౌంట్‌లో భావోద్వేగ పోస్టు పెట్టాడు. ఎ గుడ్‌బై.. బట్ నాట్ ద ఎండ్ అని బొప్పన్న తన జ్ఞాపకాలను రాసుకొచ్చాడు. అఫీషియల్‌గా తన రాకెట్‌ను హ్యాంగ్ చేస్తున్నట్లు ఆ ట్వీట్‌లో పేర్కొన్నాడు. కూర్గ్ నుంచి వచ్చిన తాను ప్రపంచ దేశాల్లో అనేక టోర్నీల్లో ఆడినట్లు తెలిపాడు. ఓల్డేజ్‌లో గ్రాండ్‌స్లామ్ గెలిచిన ఆటగాడిగా బొప్పన్న రికార్డు క్రియేట్ చేశాడు. డబుల్స్ లోనూ వరల్డ్ నెంబర్ వన్ ర్యాంక్ సాధించిన ఓల్డెస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. ఫేర్‌వెల్ పోస్టులో పేరెంట్స్, ఫ్యామిలీ, కోచ్, ట్రైనర్స్‌కు థ్యాంక్స్ తెలిపారు.

# ఫోకస్




## ఎఐ స్టాక్స్‌దే భవిష్యత్తు!

ఇది కృత్రిమ మేధస్సు (ఎఐ) యుగం. ఎవరి ఊహకు అందని రీతిలో విస్తరిస్తున్న ఎఐ పట్ల చాలా కంపెనీలు దృష్టి సారిస్తున్నాయి. కొన్ని ఇప్పటికే ఎఐ సాంకేతికతను అందిపుచ్చుకొని, మరింత విస్తరిస్తుండగా, మరికొన్ని కంపెనీలు అత్యధిక ప్రాధాన్యమిచ్చి, విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రపంచ వ్యాప్తంగా ఎఐ కంపెనీల స్టాక్స్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మంచి లాభాలు ఆర్జించి పెడతాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



నిపుణుల అంచనా..
ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని సూచన

అయితే, తొందరడి నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదని, ఆచితూచి వ్యవహరించాలని సూచిస్తున్నారు. ఎన్‌విడియా వంటి కంపెనీలు గత కొద్ది నెలల్లో అద్భుతమైన పెరుగుదలను నమోదు చేశాయి. ఎన్‌విడియా ఐదు ట్రిలియన్ల మార్కెట్ క్యాప్‌తో ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. బంగారం తర్వాత ఈ కంపెనీ షేర్లను విలువైన ఆస్తిగా గుర్తిస్తున్నారు. స్టాక్ ధరలు పెరుగుతున్నందున, మార్కెట్లో కొంత భయం, సందేహాలు కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సెమీకండక్టర్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఇప్పటికే చాలా కంపెనీలు తమ ఎఐ ప్రోడక్ట్ ప్లాన్స్ ప్రకటించాయి. ఆపిల్, మైక్రోసాఫ్ట్, గూగుల్ అల్ఫాబెట్ వంటి గ్లోబల్ దిగ్గజాలు ఎన్‌విడియా తరువాత ఎఐ రంగంలో బలమైన పోటీనిస్తున్నాయి. ఈ మూడు కంపెనీల కలిపి మార్కెట్ క్యాప్ 11.33 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. ప్రపంచంలో అగ్ర ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా ఎఐ అభివృద్ధిలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఇటీవల డొనాల్డ్ ట్రంప్, క్జీ జిన్‌పింగ్ సమావేశంలో కూడా ఈ విషయం చర్చకు వచ్చిందని అంటున్నారు. ఎఐ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న కాబట్టి, ఈ రెండు దేశాల నుంచి పెద్ద మొత్తంలో పెట్టుబడులు వస్తున్నాయి. ఎఐ స్టాక్‌లు ఇన్వెస్టర్లకు భారీ లాభాలను ఇచ్చాయి. ఎన్‌విడియా మాత్రమే గత ఆరు నెలల్లో 100 శాతానికి విలువను పెంచుకుంది. వెస్టెడ్ ఫైనాన్స్ సిఇఒ విరం షా అభిప్రాయం ప్రకారం, 2026 వరకు గ్లోబల్ ఎఐ మార్కెట్ ఖర్చులు 300 బిలియన్ డాలర్లు దాటే అవకాశం ఉంది. ఎఐ చిప్స్, క్లౌడ్ సామర్థ్యం, ఎంటర్‌ప్రైజ్ టూల్స్ డిమాండ్స్ పెరుగుతున్నందున, లాభాలు ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అందుకే ఇన్వెస్టర్లు కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నారు. 2030 నాటికి ఎఐ రంగం వల్ల ప్రపంచ జిడిపికు 15 ట్రిలియన్ల డాలర్లు జతకలుస్తాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ వాదనకు బలాన్ని చేకూర్చే విధంగా ఎఐ స్టాక్ విలువలు అభివృద్ధిని కనబరుస్తున్నాయి. మరిన్ని కంపెనీలు రంగంలోకి వస్తున్నప్పుడు, నియంత్రణలు మారినప్పుడు, మార్కెట్ ఒడిదుడుకులు ఎక్కువ కావచ్చు. అందుకే, డిమాండ్ పెరుగుతుందనే సూచనలు కనిపిస్తున్నప్పటికీ, జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బంగారం ధరలు తగ్గే అవకాశం!




బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలకు రెక్కలు రావడంతో, సామాన్యుడు డీలాపడిపోతున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో, పసిడి ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయన్న వార్త కొంత ఊరటనిస్తున్నది. బంగారం ధరలు ఈ వారం చివరిలో కూడా అస్థిరంగానే ఉండడం ఈ వాదనను బలపరుస్తున్నది. జాతీయ మీడియాలో వస్తున్న నివేదికలు, నిపుణుల అంచనాలు, విశ్లేషకుల అభిప్రాయాలను అనుసరించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు క్జీ జిన్‌పింగ్ మధ్య వాణిజ్య చర్చలు సఫలం కావడం హర్షణీయ పరిణామం. చైనా నుంచి దిగుమతయ్యే వివిధ వస్తువులపై సుంకాన్ని 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడం సానుకూల వాతావరణాన్ని సూచిస్తున్నది. ఈ సమావేశం అనంతరం, ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. మరోవైపు అమెరికా ఫెడరల్ రిజర్వ్ అధిక వడ్డీ రేట్లపై బలమైన సంకేతాలు ఇస్తున్నది. ఈ పరిణామాల ప్రభావంతో బంగారం ధరలు దిశ తెలియని స్థితిలో ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్సుకు 4,004 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, డాలర్ ఇండెక్స్ మూడు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ డిసెంబర్‌లో వడ్డీ రేట్లు తగ్గించే అవకాశాల ఉన్నట్టు సూచనప్రాయంగా తెలపడంతో, డాలర్ బలపడి, బంగారం కొంత ఒత్తిడిని ఎదుర్కొంది. అయినప్పటికీ, బంగారం వరుసగా మూడవ నెలవారీ లాభం దిశగా సాగుతోంది. దీనికి ప్రధాన కారణం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకుల భారీ కొనుగోళ్లను పేర్కోవచ్చు. ముఖ్యంగా కజకిస్తాన్, బ్రెజిల్ వంటి దేశాలు ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో బంగారం కొనుగోలు చేయడంతో డిమాండ్ ఏర్పడింది. అయితే, ఈ పరిస్థితి త్వరలోనే సద్దుమణుగుతుందని, బంగారం ధరలు తగ్గుతాయని పరిశీలకులు అంటున్నారు. బులియన్ మార్కెట్లలో ఏదైనా సాధ్యమే కాబట్టి, వారి అంచనాలు నిజమవుతాయా? లేక ధరలు మరింత పెరుగుతాయా? అన్నది చూడాలి.

## స్టాక్ మార్కెట్లకు స్వల్ప నష్టాలు

గతవారం తీవ్రమైన ఒడిదుడుకులకు లోనైన భారత స్టాక్ మార్కెట్లు ఈవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ)లో ఈవారం మొదటి రోజు (అక్టోబర్ 27) 84,211.88 పాయింట్లతో మొదలైన సెన్సెక్స్, లావాదేవీల చివరి రోజు (అక్టోబర్ 31)న 83,938.71 పాయింట్ల వద్ద ముగిసింది. మొత్తం మీద ఈ వారం 273.17 పాయింట్ల పతనం నమోదైంది. అదే విధంగా జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ)లో 25,795.15 పాయింట్లతో మొదలైన నిఫ్టీ, 73.05 పాయింట్లు నష్టపోయి, 25,722.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధానికి తెరపడే అవకాశాలు కనిపిస్తున్న తరుణంలో, వచ్చే వారం స్టాక్ మార్కెట్లలో మెరుగైన ర్యాలీలు కొనసాగే అవకాశం ఉందని అంటున్నారు. అయితే, మిగతా అంశాలు కూడా ప్రభావం చూపుతాయి కాబట్టి, నిరంతర పరిశీలనతోనే నిర్ణయాలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

'బిజినెస్' శీర్షికన ఇస్తున్న సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. పెట్టుబడులు లేదా లాభనష్టాలపై 'ప్రజాపక్షం' ఎలాంటి బాధ్యత వహించదు. నిపుణులను సంప్రదించి, మార్కెట్ తీరును సమీక్షించుకొని, వ్యక్తిగత బాధ్యతపై నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నాం.

## ఫీజు బకాయి విడుదలలో జాప్యమేల?

### ఎఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి సంతోష్




ప్రజాపక్షం/కెయుక్యాంపస్: ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నయీం నగర్ లో తక్షణం ఫీజు బకాయిలు విడుదల కోరుతూ భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ రూ.8,300 కోట్లకు పైగా స్కాలర్‌షిప్, ఫీజు బకాయి చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ఇద్దరు మంత్రులు ఉన్నా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కనీసం విద్యార్థుల సమస్యలు తీర్చేందుకు ఆలోచన చేసే పరిస్థితి లేదని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఎఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని, నిధులు విడుదల చేయాలని, లేనియెడల ఎమ్మెల్యే,మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒట్యూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్. జక్కుల భానుప్రసాద్. జిల్లా సహాయ కార్యదర్శి బుజ్జి జ్యోతి. జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్, చరణ్ గౌడ్, రాజు, రమేష్, రమ్య, సృజన, సౌమ్య లతోపాటు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం

### ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : రాష్ట్ర ప్రభుత్వవిధానాలను నిరశిస్తూ ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు పురవీధుల్లో బిక్షాటన చేస్తూ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటున్న కాలేజీల్లో రూ.83 వేల కోట్లకు పైగా ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు ఉన్నప్పటికీ వాటిని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు. గత నాలుగేళ్లుగా విడుదల కాక కాలేజీ యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని, లేదంటే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కనీసం పట్టడం లేదన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకుందని అన్నారు. బకాయిలు ఇవ్వాలంటూ యాజమాన్యాలు సైతం కాలేజీలు బంద్ చేస్తుంటే విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించడం విడ్డూరంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నప్పటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని, తక్షణమే బకాయిలు విడుదల చేయకుంటే అధికార ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు పవన్, మహేష్, కళ్యాణ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలి

### తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు భూమిని సేకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం భూనిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు. శనివారం భూమిని కోల్పోతున్న భూనిర్వాసితులుఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ఆర్‌డిఓతో మాట్లాడి భూమిని సేకరిస్తున్న వివరాలపై, నష్టపరిహారంపై, ఇతరత్రా విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తరతరాలుగా సాగు చేసుకుంటూ లావుని పట్టాలు పొందిన నిరుపేద రైతులు సాగు చేసుకుంటూ జీవినాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ భూమినే వారి జీవనాధారంగా ఉందని, భూమిని కోల్పోవడంతో వారి జీవనాధారం ప్రశ్నార్థకంగా మారుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వారికి మరో చోట భూమి, ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో భూనిర్వాసితుల కమిటి ఏర్పాటు చేయగా, కాకి అమృతారెడ్డి కన్వీనర్‌గా, పోలగాని సైదులు, చెన్నగాని సైదులు కోకన్వీనర్లుగా, మరో 12 మందితో కమిటి ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొప్పుజు సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, పొనుగుపాటి వాసుదేవరావు, రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తేమ పేరుతో పత్తికి ధర తగ్గించొద్దు

### సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మొంథా తుఫాన్ వల్ల రైతుల నడ్డి విరిగిందని చేతిచ్చే దశలో ఉన్న పంటలు నేలమట్టమయ్యాయని, దీంతో పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోని ఎకరాకు రూ.50వేల పరిహారం చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తుఫాన్‌తో పంటలు నేలమట్టమయ్యాయని, వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ఎకరానికి రూ.10వేల పరిహారం చెల్లిస్తామనడం భావ్యం కాదని, దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి పరిహారం అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విపత్తుగా పరిగణించి రూ.50వేల పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. వ్యవసాయం చేసే పరిస్థితులో రైతులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. తేమశాతం తక్కువ ఉందని పత్తికి ధర తగ్గించడం సరికాదని, క్వింటాకు రూ.70వేలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామచంద్రు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిల్లా కనకయ్య, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయిాద్, మండల కార్యదర్శులు జిల్లా యాదగిరి, అంజనపల్లి రామలింగం, పోలేపల్లి ఉదయ్‌కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, దళిత హక్కు పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల వెంకన్న, మద్దిరాల రంగారెడ్డి, వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సమస్యలపై సమ్మెకు సిద్ధం..




### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

ప్రజాపక్షం/భూపాలపల్లి: స్ట్రక్చర్ మీటింగ్ సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడారు. సింగరేణిలో 2014నుండి 2023 వరకు కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగులు జరగలేదన్నారు. ఎఐటియుసి గుర్తింపు సంఘంగాగెలిచిన అనంతరం వివిధ స్థాయిలో స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించిందని, కొన్ని యాజమాన్యం పరిష్కరించినా పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు.కార్మికులసొంతింటిపథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి దానికి కమిటీ వేసి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. కోల్ ఇండియా మాదిరిగానే పెరిక్స్‌పై ఇన్‌కంటాక్స్ యాజమాన్యం చెల్లించాలని కోరామన్నారు. 9 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 6న మెమోరాండాలు నిరసన, ధర్నా నిర్వహించనున్నామన్నారు.8న జిఎం కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. 8తర్వాతసిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలుస్తామన్నారు. బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి గురుజపల్లి సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి సతీష్ ఉన్నారు.

## 'మధ్యాహ్న భోజన' కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి


### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్




ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ : తెలంగాణరాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనకార్మికులకు ఉద్యోగభద్రత, గుర్తింపుకార్డులు, కనీసబీమా సౌకర్యం, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజనపథకంవర్కర్స్ యూనియన్ ఎఐటియూసి రాష్ట్రసమితి పిలుపులోభాగంగా భోజన కార్మికుల సమస్యల వినతిపత్రాన్ని జిల్లావిద్యాకార్యాలయంలో అందజేశారు.ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో మధ్యాహ్న బోజనకార్మికులకు గతపదినెలలుగా కోడిగుడ్ల బిల్లులు చెల్లించడంలేదని, మెనూ చార్జీలు చెల్లించకుంటే వంటకార్మికులు ఎలా పనిచేస్తారన్నారు.ఈ నెల 12న రాష్ట్రవిద్యాశాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.ఎఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటస్వామి, ఎఐటియూసి జిల్లానాయకులు చిన్నపాగ శ్రీనివాసులు, సత్యం, కుమార్, చంద్రయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

## పాలకుల విధానాలతో కార్మికులు సతమతం

### ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి.సురేష్




ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ : పాలకుల విధానాలే కార్మికుల జీవితాలకు మరణ శాసనాలుగా మారుతున్నాయని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి. సురేష్ ఆరోపించారు. ఎఐటియుసి 106 వ వ్యవస్థాపక దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ఎదుట ఎఐటియుసి పతాకం ఆవిష్కరించారు. సురేష్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లు తెచ్చారని, కార్మిక వర్గం సర్వహక్కులు కోల్పోయి యాజమాన్యాల దోపిడీ పరంపర మరింత తీవ్రమయ్యేలా ఆజ్యం పోస్తున్నాయని మండిపడ్డారు. ఎఐవైఎఫ్‌జిల్లాకన్వీనర్ డి.రాము,కోకన్వీనర్ మహేష్, ఏఐటియుసి మెడికల్, ఆర్టిసికార్గో, బీడీ సంఘం, ఆటో యూనియన్ రంగాల నాయకులు భీమయ్య, జగ్గనాయక్,యాదయ్య,రాములు,ఆంజనేయులు,నరేష్, యాదయ్యఉన్నారు.



# స్థానికం
REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జీలు



ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం హై కోర్టు జడ్జీలు ఇవి వేణుగోపాల్, నామవరపు రాజేశ్వర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు వారిని సాదరంగా ఆహ్వానించి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి, వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం టూరిజం గైడ్ గో రంటాల విజయ్ కుమార్ రామప్ప శిల్ప సంపద చరిత్ర గురించి వివరించారు.వెంట ములుగు భూపాలపల్లి జడ్జిలు ఆర్డిఓవెంకటేష్, తహసీల్దార్ గిరి బాబు,సిఐలు,ఎస్ఐ చల్ల రాజు, ఇఒ శ్రీనివాస్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి;అదనపు కలెక్టర్



ప్రజాపక్షం/భూపాలపల్లి :ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం భూపాలపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రాంపూర్ గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి అర్హుడికి సొంత గృహం అందించే కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు సమన్వయంతో పని చేయాలని విజయలక్ష్మి సూచించారు. అంతేకాక ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్లను కూడా తనిఖీ చేసి లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సిందిగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒతరుణి ప్రసాద్, ఎంపిఒ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, అధికారులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్లు, ధాన్యం కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్



ప్రజాపక్షం/తొర్రూరు : మోంథా తుఫానుతో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మండలంలోని గుర్తూరు గ్రామ పరిధిలోని మిరపకుంట, కొమ్మనపల్లి తండా పంచాయతీరాజ్ రోడ్డు, అమ్మాపురం రోడ్డు, వెలికట్ట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధికారులతో కలిసి పరిశీలించారు. మోంథా తుఫాను ప్రభావానికి మండలంలో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులు తెలపగా ఆ నివేదికలను పరిశీలించారు. ప్రజా రవాణాకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని వెలికట్ట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రిజిస్ట్రర్లను తనిఖీ చేశారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు మౌలిక సదుపాయాలను, అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దెబ్బతిన్న పంటలపై పకడ్బందీగా సర్వే

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాయింట్ కలెక్టర్



ప్రజాపక్షం/ఖానాపూర్:నష్టపోయిన పంటలను వ్యవసాయ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పకడ్బందీగా సర్వే చేయాలని వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. శనివారం ఖానాపురం మండలంలో నష్టపోయిన పంటలను స్థానిక రెవెన్యూ, వ్యవసాయాధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ఎఫెక్ట్‌తో నష్టపోయిన పంటలను సమన్వయంతో పకడ్బందీగా సర్వే చేపట్టాలని, రైతులకు జరిగిన నష్టాన్ని ప్రాథమిక అంచనా వేసి నివేదిక రూపంలో అందించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దారు నంగునూరి రమేష్, ఆర్ఐలు చెన్నమాల స్వామి, గాయత్రి, బిపిఓ స్వప్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఎస్ఐ ఆత్మహత్య



ప్రజాపక్షం/ నర్సంపేట : కుటుంబ కలహాలతోఎస్ఐ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సంపేట పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడుకు చెందిన ఎండీ హాఫీజ్ (57) ఖానాపురం, చెన్నారావుపేట మండలాలకు స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బి) ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. కుటుంబ కలహాలతో శుక్రవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోగా స్థానికులు గమనించి నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించగా ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నర్సంపేట పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : కే యూ పోలీస్ స్టేషన్లో పరిధిలోని రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని కేయూ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని కేయూ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సండే అరుణ్ కుమార్ వయసు 25, డిగ్రీ వరకు ప్రవేట్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసి హనుమకొండలో ఒక ప్రైవేటు రూములో ఉంటూ ఆన్లైన్ బెట్టింగ్ గేములు అలవాటు పడి తక్కువ టైం లో ఎక్కువ డబ్బు సంపాదించాలని దురుద్దేశంతో గోపాల్ పూర్, భీమారం ఏరియాల్లో ఇండ్లకు తాళం వేసిన గుర్తించి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడడం జరిగింది. పోలీసుల విచారణలో నేరస్తుడు 40 గ్రాముల బంగారం, 50 గ్రాముల వెండి, పాటు 56 వేల నగదు రికవరీ చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని. కెయు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలపడం జరిగింది. ఈ కేసులో తొందరగా చేదించి సాధించడంలో ఎస్సై పి. శ్రీకాంత్, కె.నవీన్ కుమార్, కేయూసీ క్రైమ్ అహ్మద్ పాషా, రాజశేఖర్, జితేంద్ర లను, వీరికి సహకరించిన సిసిఎస్ వరంగల్ సిబ్బంది. టి మధు, బి.చందులను ప్రత్యేకంగా కేయూ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అభినందించారు.

## సేంద్రియ వ్యవసాయ, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి



### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజాపక్షం/హనుమకొండ : ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు.తరువాత, ఎమ్మెల్యే, కలెక్టర్ గారు సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకుని,వారుప్రదర్శించినసేంద్రియపంటలు,చేనేత వస్త్రాలు,గిరిజనహస్తకళాఉత్పత్తులను అభినందించారు.



**వరద నష్టం పై త్వరగా సర్వేను పూర్తి చేయాలి మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టంపై సర్వే త్వరగా పూర్తిచేసి ఆ నివేదికను త్వరగా అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం తీవ్ర వరద ప్రభావంతో హనుమకొండలోని సమ్మయ్య నగర్ పరిధిలోని కాలనీల్లో జరిగిన నష్టం పై అధికారులు ప్రాథమిక అంచనా కో సం సర్వే నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించా రు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి అధికారులు, బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా అమరావతి నగర్ లో దెబ్బతిన్న రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నే హ శబరీష్ మాట్లాడుతూ వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఇంటికి వెళ్లి నష్టం జరిగిన వివరాలను నమో దు చేయాలని అధికారులకు సూచించారు. నష్టపరిహారాన్ని అందించేందుకు ప్రాథమిక అంచనా కోసం చేపట్టిన ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన ఏ ఒక్క ఇల్లు కూడా విడిచి పెట్టొద్దని పేర్కొన్నారు. నీట మునిగిన ప్రాంతాల్లోని ఇండ్లు, రోడ్లు, పాఠశాల లు, అంగన్వాడి కేంద్రాలలో పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించాలని అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించగా ఆరు అగ్నిమాపక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దెబ్బతిన్న రోడ్లను సత్వరమే తాత్కాలిక మరమ్మతులు చేయించి రాకపోకలు సాగే విధంగా పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముంపు భారీ నుండి తప్పించేందుకు సమ్మయ్య నగర్ , వివేక్ నగర్, అమరావతి నగర్, టీవీ టవర్ కాలనీలలో శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు కోసం అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ముంపు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణను వేగవంతం చేయాలన్నారు. అక్కడ ఉన్న బాధిత కుటుంబాలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద నష్టం వల్ల కలిగిన వివరాల నివేదికను ప్రభుత్వానికి అందించి పరిహారం అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా దెబ్బతిన్న రోడ్లను త్వరగా మరమ్మతు పనులు చేయించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సిఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఆర్ అండ్ బి డిఇలు ఉదయ్,గోపికృష్ణ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నా రు.

## చేనేత కార్మిక పరపతి సంఘం కృషి అభినందనీయం

### రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెంకట్రాములు



ప్రజాపక్షం/ వరంగల్ : తెలంగాణ చేనేత కార్మిక పరపతి సంఘం కొత్త వాడ వరంగల్ పాలకమండలి సభ్యుల సంక్షేమ కోసం చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. పరపతి సంఘం 13వ వార్షిక సమావేశం కూచన సారయ్య అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వటం, పెళ్లిళ్లు, మరణించిన సందర్భంగా ఆర్థిక సహాయం అందించి సభ్యుల సంక్షేమానికి పాటుపడడం, క్రమశిక్షణతో సంఘ కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు రెండు సంవత్సరాలు కావస్తున్నా అమలుకు నోచుకోలేదన్నారు. నేతన్నల రుణమాఫీ ఇంతవరకు ఏ ఒక్కరికి కాలేదన్నారు. నేతన్న బీమా పథకం సక్రమంగా అమలు పరచి మరణించిన కార్మికుని కుటుంబానికి 10 రోజులలో బీమా మొత్తాన్ని అందించాలన్నారు. చేనేత సహకార సంఘాలకు 12 ఏళ్లుగా ఎన్నికలు లేవని తక్షణమే ఎన్నికలు నిర్వహించి టెస్కోకు పాలక మండలి నియమించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లుతో పాటు వర్క్ షెడ్ నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కూలీ రేట్లు పెంచేందుకు చర్యలు చేపట్టాలని, చేనేత కార్మికుల పెన్షన్ రూ.5వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. నూలుపై చేనేత వస్త్రాలపై జిఎస్టి తొలగించి చేనేతను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షులు లింగబత్తిని యాదగిరి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కందగట్ల రమేష్, గుండ రమేష్, కూచన భద్రయ్య, ఆడెపు రవి, ఎలుగం వెంకటేశ్వర్లు, వేముల రవీందర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## నెక్కొండలో పర్యటించిన కలెక్టర్ సత్యశారద

### తుపాన్ ప్రభావిత ప్రాంతాల పరిశీలన



ప్రజాపక్షం/నెక్కొండ: మండలంలో ముంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద పర్యటించారు. వర్షాల ప్రభావంతో నష్టపోయిన పంటలను, కూలిపోయిన ఇళ్లను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెడ్లవాడ, పెట్టకాలుబొడుతండా, నాజీతండా, గ్రామాల్లో పంటలను కలెక్టర్‌కు చూపించిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కొమురయ్య తదితరులు వెంకటాపురం, తోపనపల్లి గ్రామాల మధ్య తెగిపోయిన కల్వర్టులను పరిశీలిచించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కల్వర్టు గత సంవత్సరం ప్రమాదానికి గురైందని ఆ సమయంలో తాను అదే ప్రాంతాన్ని సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. పంట నష్టం సర్వేను వేగంగా పూర్తి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రెండు రోజుల్లోగా సర్వే ముగించాలని ఆమె ఆదేశించారు. పంట కోతకు సిద్ధంగా ఉండి వర్షంతో నీట మునిగిన వరి పంటను ప్రభుత్వం మిల్లుల ద్వారా కొనుగోలు చేయడానికి అనుమతించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో కూలిపోయిన గృహాలు, కూలిపోయిన ఇంటి గోడలపై రెవెన్యూ శాఖ సర్వే నిర్వహిస్తుందన్నారు. ఈ పర్యటనలో తహసీల్దారు వేముల రాజ్‌కుమార్, ఎంపీడీఓ యసం లావణ్య, ఎంపీడీఓ సూరింటెండెంట్ దయాకర్, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా బాధితుల్ని ఆదుకోకుంటే కలెక్టరేట్ ముందు ఆందోళన

### మొంథా తుపాన్ నష్టంపై కలెక్టర్‌కు ఎర్రబెల్లి, పల్లా వినతి



ప్రజాపక్షం/జనగామ :మొంథా తుఫాన్ బాధితులను ఆదుకోకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు హెచ్చరించారు. శనివారం జనగామ కలెక్టరేట్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్‌ను కలిసి పాలకుర్తి, జనగామ నియోజకవర్గాల్లో జరిగిన నష్టంపై వినతి పత్రం సమర్పించారు. తడిసిన ధాన్యాం. నీటిలో ముగి మొలకెత్తిన వరి కంకుల్ని చూపించారు. అనంతరం కలెక్టరేట్ ముందు మాట్లాడారు. తుఫాన్ వలన నష్టం జరుగుతుందని తెలిసి కూడా ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా హీరోలతో డ్యాన్సులు వే స్తుంటే మంత్రులు తమ జన్మదిన వేడుకల్లో బిజిగా ఉన్నారన్నారు. కొందరు మంత్రులు రౌడీలను వేసుకొని బెదిరింపులు దిగారని మండిపడ్డారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తమ నాయకుడు కెసిఆర్ ఆదేశాల మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాలు, మండలాల్లో ఉండి తుఫాన్ నష్టాల్ని నివారించామని, మంత్రి ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్‌లు ములుగు, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో పర్యటించి రైతాంగాన్ని ఓదార్చారన్నారు. రైతుల, ఇండ్లు కూలిపోయిన పేదల కంటే జూబ్లీహిల్స్ ఎన్నికలే రేవంత్‌రెడ్డికి ఎక్కువనా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలోనే పంట నష్టం కింద 10వేల రూపాయలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న 10వేలు ఏ విధంగా సరిపోవన్నారు. 1200 కోట్ల బోనస్ ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆ డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అపార నష్టం జరిగిందన్నారు. తరిగొప్పుల, హుస్నాబాద్ వెల్లె రోడ్డు గానుగుపహాడ్ వద్ద ఎప్పటికి తెగిపోతుందని, ఈ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రులు, చివరకు డిప్యూటీ సిఎంకు కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయినా రోడ్డు మరమ్మత్తుకు నిధులు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. తుపాన్ నష్టం పూర్తిగా రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం పాపమే అన్నారు. పత్తి కొనుగోళ్లకు ఒక్కసారైనా సిసిఐలో మీటింగ్ పెట్టారా అని ప్రశ్నించారు. మొక్క జొన్న కొనుగోళ్లలో 24 క్వింటాళ్లకు మించి కొనుగోలు చేయమని చెప్పడం సరియైంది కాదన్నారు. దిగుబడి అయిన మొత్తం మొక్కజొన్న, పత్తిని కొనుగోలు చేయాలని, తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, రోడ్లు మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు కలిసిన వారిలో పాలకుర్తి, జనగామ నాయకులు మున్సిపల్ మాజీ ఛైర్మన్లు పోకల జమున, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, పుసుకూరి శ్రీనివాసరావు, పేరం రాము, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేయించిన యశస్విని



ప్రజా పక్షం/రాయపర్తి: మండలంలోని గణేష్ కుంట తండా గ్రామానికి వెళ్లే రహదారి ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావానికి పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, స్థానికులతో రోడ్డు మార్గాన్ని జెసిబిసాయంతో ట్రాక్టర్లతో మొరం పోయించి రోడ్డు మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, పెరికేడు గ్రామాధ్యక్షుడు తీగల సాయిలు, బండి కుమార్, మునావత్ రవి, సేనాధిపతి, గణేష్‌కుంట తండా గ్రామాధ్యక్షుడు శ్రీను, రఘు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలోఎమ్మెల్యే నాగరాజు పర్యటన

### చెరువు కోత కారణంగా నీరు చేరిన ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలు అధికారులను ఆదేశించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు





ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురం చెరువు కోతకు గురై నీట మునిగిన టిఎన్‌జిఓస్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, జవహర్ నగర్ కాలనీలలో శనివారం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని, చెరువు కోత కారణంగా నీరు చేరిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నీటిని వీలైనంత త్వరగా తొలగించి, ప్రజలు ఇళ్లకు తిరిగి వెళ్లే పరిస్థితులు కల్పించాలని ఆదేశించారు.అనంతరం జవహర్ కాలనీ కి చెందిన మహమ్మద్ రజియా ఇల్లు నీట మునిగి ఇంట్లో ఆహార వస్తువులన్నీ నాశనం అయ్యాయని ఎమ్మెల్యేకు చెప్పగా తన వంతుగా ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు.అదే విధంగా జవహర్ కాలనీ లో మైలాయి విజయ, సమ్మక్క, ఇందిరమ్మ ఇల్లు శాంక్షన్ చేయించి తక్షణమే అధికారులతో మాట్లాడి మంజూరు చేయించిశంకుస్థాపన కార్యక్రమం చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వరద ప్రభావంతో నీటి మునిగినప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి 15వేల రూపాయలు మరియు రేషన్ బియ్యం అందజేస్తున్నామని ప్రజలకు తెలిపారు.ఈ స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**భీమారం చెరువు కట్ట చుట్టుపక్కల ఉన్న కాలనీల సందర్శన**

అనంతరం, మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా భీమారం చెరువు కట్ట చుట్టుపక్కల ఉన్న కాలనీలు నీట మునిగిన నేపథ్యంలో, ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చే శారు.అలాగే, వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు ప్ర భుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా సిఎం రేవ ంత్ రెడ్డికి నివేదిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. స్థా ని క నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నా రు.

**నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.10,000 ఆర్థిక సహాయం**

పర్వతగిరి : మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు, ప్రజలకు అండగా ఉంటామని, ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు.పర్వతగిరి మండల పరిధిలోని సోమారం,వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, కట్ర్యాల గ్రామాల్లో తుఫాన్ ధాటికి ఇండ్లు, పంటలు నష్టం వాటిల్లిన పొలాలను నేడు క్షేత్రస్థాయిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన ఎకరాకు రూ. 10,000 ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, పోశాల వెంకన్న గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## ఇవిఎం గోదాంను కలెక్టర్ తనిఖీ




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఈవిఎం గోదామును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిసి కెమేరాలను గదికి వెళ్లిన ఆయన సిసి కెమేరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదాము పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి రానివ్వొద్దని సెక్యూరిటి గార్డును ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిష్టర్లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ సైన్స్‌పై న్యాయవాదులకు అవగాహన అవసరం




జిల్లా న్యాయమూర్తి పి.వసంత్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కోర్టు కేసుల విషయంలో ఫోరెన్సిక్ సాక్ష్యం కీలకపాత్ర పోషిస్తుందని, న్యాయవాదులు దానిపై అవగాహన పెంచుకోవడం ఎంతైనా అవసరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి పి వసంత్ అన్నారు. శనివారం జిల్లా న్యాయవాదుల లైబ్రరీహాల్లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు కేసుల్లో ఫోరెన్సిక్ సాక్ష్యం ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోబ్లాక్ డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ భారత సాక్ష్యం చట్టంలో ఫోరెన్సిక్ సైన్స్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఇలాంటి పరిశోధనలు నేటి రోజుల్లో ఎంతైనా అవసరమన్నారు. న్యాయవాదులు ఈ రంగంపై పూర్తి అవగాహనపెంచుకుని నేర్చుకోవాలని చెప్పారు. జిల్లా న్యాయమూర్తి సరిత, న్యాయమూర్తులు ఎం.రాజేందర్, కె.కిరణ్ కుమార్, కే.కవిత, సాయి శ్రీ, రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణతోపాటున్యాయవాదులు పాల్గొన్నారు.

## వాస్తవ పరిస్థితి ప్రతిబింబించేలా నివేదికలు

మొంథా తుఫాన్ నష్టం అంచనాలపై టెలికాన్ఫరెన్స్




**ప్రజాపక్షం/ఖమ్మం :** మొంథా తుఫాన్ కారణంగా నష్టం అంచనా వేసే విషయంలో క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిభింభించేలా నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయం నుంచి శనివారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, ఎక్కడ తప్పులకు అవకాశం లేకుండా నివేదికలు తయారు చేయాలన్నారు. మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందేవిధంగా చూడాలన్నారు. నష్టం అంచనా తయారీలో ఎటువంటి అక్రమాలకు పాల్పడరాదని పూర్తి పారదర్శకంగా నివేదిక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా నివేదికల్లో తప్పులు ఉన్న తగు చర్యలు తీసుకుంటామని, నివేదికలపై పున: పరిశీలన జరుగుతుందని ఆయన తెలిపారు.

## కంప్యూటర్ మరమ్మతులకు టెండర్ దాఖలు చేయండి

అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/ఖమ్మం :** కంప్యూటర్ల మరమ్మతులకు సంబంధించి ఆసక్తి కలిగిన వారు నవంబర్ ఆరు లోపు టెండర్లు దాఖలు చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి కోరారు. జిల్లాలోని 84 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్ల మరమ్మతుల కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. కంప్యూటర్ మరమ్మతుల నిమిత్తం 69 ఉన్నత పాఠశాలలకు రూ.15వేల చొప్పున, 15 ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.5వేల చొప్పున మొత్తం రూ.11 లక్షలు కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు విద్యాశాఖాధికారి కార్యాలయంలో నాలుగు వేల రూపాయలు చెల్లించి దరఖాస్తు తీసుకుని రూ.50వేలు జిల్లా కలెక్టర్, ఛైర్మన్ సమగ్ర శిక్ష ఖమ్మం పేరిట డిడి తీసి నవంబర్ మూడు నుంచి ఆరవ తేదీ లోపు సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేయాలని గడువు దాటిన పిదప వచ్చిన దరఖాస్తులు తీసుకోనబడవని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎనిమిదిన ఉదయం సీల్డ్ టెండర్ కవర్లను పరిశీలించి టెండర్లు ఖరారు చేయడం జరుగుతుందన్నారు.

## గంజాయి నూనె పట్టివేత



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలోని ఆపిల్ సెంటర్‌లో రూ.30 లక్షల విలువ గల హషిష్ ఆయిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం ఏసిపి పర్యవేక్షణలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వాహనంలో అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనిపించడంతో పోలీసులు వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇందులో రూ. 30 లక్షల విలువ గల గంజాయి ఆయిల్ ఉండడంతో వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించారు. ఒకరు ఖమ్మం వైఎస్ఆర్ కాలనీకి చెందిన కొత్తా రాము కాగా మరొకరు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి సమీపంలో తొర్రెడుకు చెందిన శరత్ జానకిరామయ్య. ఈ సందర్భంగా రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూగంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి అమ్మకాలను ప్రోత్సహించవద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌కు డాక్టరేట్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మంలోని ఎస్‌బిఐటి కళాశాలలో సిఎస్ఈ విభాగాపు ఆచార్యుడు జి. ప్రభాకర్ ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ విషయాన్ని శనివారం ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణఒక ప్రకటనలో తెలిపారు. యెనహాన్స్‌డ్ మెథాడాలజీస్ ఫర్ డేటా సెక్యూరిటీ ఇన్ క్లౌడ్ ఎన్విరాన్‌మెంట్ యుజింగ్ డిప్ లెర్నింగ్ మోడల్స్ అనే అంశంపై డా॥ బొబ్బ బసవేశ్వరరావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ పట్టా పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ రంగంపై పరిశోధన చేయడం ద్వారా కళాశాల విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందని సిఎస్ఈ విభాగ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రభాకర్ చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన వారు. ప్రభాకర్‌ను కళాశాల కరస్పాండెంట్ జి. ధాత్రి, డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, డా॥ జే. రవీంద్రబాబు తదితరులు అభినందించారు.

# ఖాదర్‌బాబు ఆశయ సాధనకు శ్రమించాలి

తుది శ్వాసవరకూ పార్టీ విస్తరణకు కృషి

ఘనంగా ఉప్పుశెట్టి ఖాదర్‌బాబు వర్ధంతి



**ప్రజాపక్షం/పాల్వంచ :** పేద ప్రజలు, కార్మికులతో మమేకమై తన తుదిశ్వాశ వరకు వారి అభ్యున్నతి కోసం శ్రమించిన ఉప్పుశెట్టి ఖాదర్ బాబు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్‌పాషా అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమితి సభ్యులు, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉప్పుశెట్టి ఖాదర్‌బాబు 8వ, వర్ధంతి వేడుకలను పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్‌లోని ఖాదర్‌బాబు స్మారక స్థూపం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్మారక స్థూపానికి కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ నేతగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఖాదర్‌బాబు అంచలంచలుగా జిల్లా స్థాయి నేతగా, పేదల నాయకుడిగా ఎదిగారన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడేవారని అన్నారు. పాల్వంచ ప్రాంత ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్ళించి పార్టీ విస్తరణలో ప్రముఖ పాత్ర వహించాడని కొనియాడారు. ఖాదర్‌బాబు లేనిలోటు వ్యక్తిగతంగా తనకు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్యన ఉన్న స్మృతులను గుర్తుకు చేసుకొన్నారు. పాల్వంచ మున్సిపాలిటి ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా పాల్వంచ ప్రాంతంలో చెరగని ముద్రవేశాడని, ఆయన ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులన్నారు. ఈ బాధ్యతలను స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించి తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపిఐని అగ్రస్థానంలో నిలబెటడదానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, వి.పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకటరావు, ఉప్పుశెట్టి సునిల్, లాయర్ యాస యుగేందర్, మౌనిక, ప్రజా సంఘాల నాయకులు శనగారపు శ్రీనివాసరావు, డి.చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, నాగమల్ల సత్యానారాయణ, చేరాలు, అరవింద్, సంజీవరావు, గోపాల్, రవి, కిరణ్, వెంకట్‌రెడ్డి, అల్లి వెంకటేశ్వర్లు, రాము, శ్రీను, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 33 శాతానికి పైగా దెబ్బతిన్న పంటలకే పరిహారం



జిల్లాలో 62 వేల ఎకరాలలో పంట నష్టం

జిల్లా వ్యాప్తంగా 327 ధాన్యం కేంద్రాలు ఏర్పాటు

జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలో వరి, మిర్చి, పత్తి పంటలు మొత్తం 62 వేల ఎకరాలలో ప్రాథమిక నష్టాన్ని అంచనా వేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య తెలిపారు. మండలంలోని బోదులబండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ను శనివారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. యూరియా విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు అన్ని రకాల పంటలు మొత్తం 62 వేల ఎకరాలలో నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా తయారుచేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ఎకరానికి రూ.10 వేల పరిహారం కనీసం 33 శాతంకు పైగా పంటలు దెబ్బతింటేనే వస్తుందని అన్నారు. తడిసిన పంటలను అధికారుల సూచనల మేరకు మెళుకువలు పాటించి రైతులు పంటలను కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 327 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించకుండా మద్దతు ధరను పొందాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాకు ఇటీవలనే దాదాపు 4 వేల మెట్రిక్టన్నుల యూరియా వచ్చినట్లు తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు అవినాష్, అరవింద్, సోసైటీ సీఈవో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీడని హత్య మిస్టరీ

కొనసాగుతున్న పోలీస్ దర్యాప్తు




**ప్రజాపక్షం/ఖమ్మం :** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావు హత్య కేసులో మిస్టరీ వీడలేదు. సంచలనం సృష్టించిన ఈ హత్య కేసుకు సంబంధించిచర్చోప చర్చలు సాగుతున్నాయి. మొత్తంగా ఎవరు చేశారనేది పక్కన పెడితే దీనిని రాజకీయ హత్యగానే భావిస్తున్నారు. సిపిఎం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేహత్య చేశారని ఆరోపిస్తుండగా కాంగ్రెస్ మాత్రం తమకు హత్యలో సంబంధం లేదని ప్రకటిస్తుంది. స్థానికులు హత్యలో పాల్గొన్నారా లేక సుఫారీ ఇచ్చి రామారావును హత్య చేయించారా అనే దానిపై కూడా రకరకాల వాదనలు వినపడుతున్నాయి. రామారావు ఇంటిపైన ఒక చెప్పుల జత ఉండటాన్ని కనుగొన్న తర్వాత ఒక్కరే ఈ హత్యలో పాల్గొన్నారనిభావించారు. కానీ రామారావు శరీరంపై గల ఏడు కత్తి పోట్లను పరిశీలించిన తర్వాత మూడు రకాల పదునైన ఆయుధాలతో దాడి చేసినట్లు కనపడుతుంది. ఒక వ్యక్తి మూడు రకాల ఆయుధాలతో దాడి చేయడం సాధ్యం కాదు కాబట్టి రామారావు హత్యలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పాల్గొన్నట్లు తెలుస్తుంది. స్థానికులా లేక సుఫారీ గ్యాంగులా అనే విషయం తేలాల్సి ఉంది.ఇందు కొరకు పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. క్లూస్‌టీం, ఫోరెన్సిక్ టీంలు దర్యాప్తును వేగవంతం చేశాయి. ఖమ్మం సిపి సునీల్ దత్ గ్రామాన్ని సందర్శించడమే కాకుండా హత్య మిస్టరీని చేధించేందుకు అన్ని కోణాలను స్వయంగా పరిశీలిస్తున్నారు. రామారావుకు పాతర్లపాడు గ్రామంపై తిరుగులేని పట్టుంది. ఈ ప్రాంతంలో సిపిఎంను బలమైన రాజకీయ పార్టీగా నిలబెట్టడంలో రామారావు కృషి చేశారు. సర్పంచ్‌గా రెండు సార్లు పని చేయగా ఆయన సతీమణి ఒకసారి సర్పంచ్‌గా పని చేశారు. అటువంటి బలమైన రాజకీయ నాయకున్ని హత్య చేయడం ఈ ప్రాంతంలో సంచలనం కలిగించింది. సిపిఎం ఆరోపిస్తున్నట్లు గ్రామంలో పట్టుకోసమే రామారావును హత్య చేశారాలేక ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా అన్నది కూడా తేలియాల్సి ఉంది. ఇటీవల గ్రామానికి చెందిన ఒక కుటుంబ పంచాయతీలో రెండు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నట్లు తెలుస్తుంది. మొత్తంగా రామారావు హత్యకు సంబంధించి దోషులను పట్టుకుంటే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# నిర్లక్ష్యానికి ఏడుగురు ఉద్యోగుల తొలగింపు

మరొక ఇన్‌చార్జ్ బాధ్యతలు రద్దు






**ప్రజాపక్షం/పెనుబల్లి :** విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఏడుగురు ఉద్యోగులకు ఉద్యోగ బాధ్యతల నుంచి తొలగిస్తూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకెళితే.. మండల పరిధిలోని మోడల్ స్కూల్లో బాలికల హాస్టల్ నిర్వహణ జరుగుతుంది. అందులో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అల్పాహారం అందించడం లేదని అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని విద్యార్థులు అక్టోబర్ 23న హాస్టల్ ప్రాంగణంలో భారీ ఎత్తున నిరసన చేపట్టారు. ఈ విషయంపై ప్రజా పక్షం దినపత్రికలో వారి బాధలు వర్ణనాతీతం శీర్షికన కథనం వెలువడింది. మరుసటి రోజు జిల్లా స్థాయి కల్లూరు సబ్ కలెక్టర్, తహశీల్దార్, యంఇఓ అధికారులు హాస్టల్లో సందర్శించి విచారణ చేపట్టారు. అనంతరం నివేదికను సిద్ధం చేసి జిల్లా విద్యాశాఖ అధికారిక అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్‌కు నివేదిక పంపించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఏడుగురు ఉద్యోగులు కేర్ అరుణ కుమారి, ఏఎన్ఎం ఇస్తేరు, హెడ్ కుక్ టి.పుల్లమ్మ, అసిస్టెంట్ కుక్‌లు రమాదేవి, జి.రాధ, వాచ్‌మెన్ నాగశిరోమణి, స్కావెంజర్ కృష్ణవేణిలను విధుల నుండి పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఓ వెంకటరమణ ఇంచార్జ్ భాధ్యతల నుండి తప్పించి కేవలం కెజిబివిలో పూర్తిస్థాయి విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై స్థానిక తహశీల్దార్, యంఇఓ మాట్లాడుతూ తెలిపారు. సిబ్బంది వచ్చేవరకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ వంట సైతం తాత్కాలికంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాస్టల్ సిబ్బందిపై తీసుకున్న చర్యల పట్ల విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎవరి పైన అయినా చర్యలు ఉంటాయనే సంకేతకం పట్ల పలువురు నిర్లక్ష్యం వహించే ఉద్యగుల గుండెల్లో భయం నెలకొంది. ఉద్యోగులపై చర్యలతో సరిపెట్టకుండా హాస్టల్‌లో సమస్యలు తీర్చాలని విద్యార్థునుల తల్లి తండ్రులు కోరుతున్నారు.

# కల్లూరులో కల్లాల కష్టాలు



**ప్రజాపక్షం/కల్లూరు :** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ధాన్యం ఆరబోసేందుకు కల్లాలు లేక రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ఖరీఫ్ రబీలో పత్తి, మిర్చి, వరి ధాన్యం ఆరబోసేందుకు గ్రామాలలో కల్లాలు లేనందున రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని చిన్న కోరుకొండి, మర్లపాడు, తాళ్లూరు వెంకటాపురం, పోచవరం, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ముచ్చవరం, లింగాల ,బత్తులపల్లి, వెన్నవల్లి, పేరువంచ తదితర గ్రామాలలోపత్తి, మిర్చి, వరి పంటలను సాగు చేసే రైతులకు పంటలను ఆరబోసేందుకు కల్లాలు లేక కష్టాలు పడుతున్నారు. మండలంలో 44 వేల ఎకరాలు ఆయకట్టు ఉండగా 22 వేల మంది రైతులు పలు రకాల పంటలను సాగు చేస్తూ ఉన్నారు. ఈ పంటలు ఖరీఫ్ రబీలో వచ్చిన వాటినితేమశాతం తగ్గేవరకు పంటలను అమ్ముకునేందుకు నాణ్యత ప్రమాణాలను పాటించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకుపోవాలంటే తప్పనిసరిగా పంటలను ఆరబోయాల్సిందే. దీనికిగాను ప్రధాన గ్రామాలైన గ్రామీణ ప్రాంతాలలో కల్లాలు తప్పనిసరిగా ఉండాలి కానీ గత్యంతరం లేనందునప్రధాన రహదారులపైనే వరి ధాన్యం ఆరబోస్తున్నారు. మండల పరిధిలోని కల్లూరు నుంచి దారుక బంజర వరకు 20 కిలోమీటర్ల మేర రోడ్డు ఇరు వైపులా ధాన్యం ఆరబోసుకుంటున్నారు. లింగాల టుఎర్రబోయినపల్లి, పేరువంచ, బత్తులపల్లి, లక్ష్మీపురం, పుల్లయ్య బంజర రహదారులు ఈ నెల నుంచి జనవరి వరకు రోడ్లు ఇరువైపులా ఆరబోసుకుంటూ ఉంటారు. రైతులు సౌకర్యార్థం నాణ్యత ప్రమాణాలు కొరకు ఆరబోసుకుంటూ ఉంటారు. కానీ రోడ్లు ఇరువైపులా ధాన్యం ఉండుటవలన ప్రయాణికులకు, వాహనదారులకు, బాటసారులకు ఈ మూడు నెలలు పాటు పలు జాగ్రత్తలు తో తప్పనిసరిగా రోడ్లపై ప్రయాణంతో పాట్లు తప్పవని వారు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై ఇజిఎస్ ఎపిఓను వివరణ కోరగా గతంలో కల్లాలు 11 ఉండేవని ఇప్పుడు అవి వినియోగంలో లేవని తెలిపారు.



## సిపిఐలో చేరిన రామ లక్ష్మణ్

**ప్రజాపక్షం/చర్ల :** కమ్యూనిస్టు పార్టీలోకి యువత రావడం శుభ పరిణామం అని, చర్లకు చెందిన రామలక్ష్మణ్ చేరడం అభినందనీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా కల్లూరి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కల్లూరి మాట్లాడుతూ సిపిఐకి ఆకర్షితుడై పార్టీలో చేరేందుకు స్వచ్ఛందంగా రావడం గర్వకారణం అన్నారు. సిపిఐ కార్యకర్తలకు, ప్రజలకు అండదండగా ఉంటుందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అడ్డగర్ల తాతాజీ, చల్లా లక్ష్మినారాయణ సమక్ష్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాయం సీతారామమ్మ, కాకర్ల అనసూయ, జానికిరావు, లక్ష్మి, రేసు రమణమ్మ, సీతారాం, రమణ, కాకర్ల రాధ, జయమ్మ, ధనలక్ష్మి, వైష్ణవి, చుక్కయ్య, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 15న మెగా లోక్ అదాలత్:ఎస్‌పి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయాధికారులను సమన్వయం పాటిస్తూ పోలీస్ అధికారులు సత్వరమే కృషి చేయాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. ఈమేరకు శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజీపడదగ కేసులు ఇరు వర్గాల వారి నిర్ణయాలతో కొన్ని కేసులు ఈనెల 15న జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగడం కన్నా రాజీపడటమే ఉత్తమమైన మార్గమని వివరిస్తూ పరిష్కారం దిశగా తీసుకెళ్లాలన్నారు. క్రిమినల్ కేసుల్లో కేసుల తీవ్రతను బట్టి త్వరితగతిన శిక్షలు పడేలా కన్విక్షన్ రేటును పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారుల సలహాతో ముందుకు సాగాలన్నారు. బాధితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కేసుల పరిష్కారం విషయాల్లో ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, డిఎస్‌పిలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

**ప్రజాపక్షం/కొణిజర్ల :** మైనర్ బాలికపై ఇద్దరు మైనర్ బాలురు ఒక మేజర్ యువకుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై సూరజ్ తెలిపిన వివరాలు ప్రకారం ఇద్దరు మైనర్ బాలురు మేజర్ అరవింద్ ముగ్గురు కలిసి మైనర్ బాలిక ఇంటికి వెళ్లి మీ తమ్ముడికి ఏదో జరిగిందని చెప్పి మైనర్ బాలుడు ఇంటికి తీసుకెళ్లారు. అక్కడు ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారు. వీరిపై ఫోక్సో, గ్యాంగ్ రేప్ సెక్షన్లతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ధాన్యం కాంటాలో తేడాలు....!

వే బ్రిడ్జి నిర్వాహకులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** ఓ రైతు ధాన్యంను వే బ్రిడ్జి వద్ద కాంటా వేయగా తేడా వచ్చింది. రైతులను మోసం చేస్తున్న నిర్వాహాకుల పై బాధిత రైతు స్థానిక పోలీసే స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగొండ మండలంలోని మాధాపురం గ్రామానికి చెందిన కె.గోపిరెడ్డి అనే రైతు తను పండించిన ధాన్యంను నేలకొండపల్లి మండలంలోని ఓ వ్యాపారికి విక్రయించాడు. మొత్తం 253 బస్తాలు విక్రయించాడు. వాటిని కాంటా వేయించేందుకు మండలంలోని ఓ వేబ్రిడ్జి వద్ద కాంటా వేయించారు. అక్కడ 23,440 కేజీలు తూకం వచ్చింది. దీంతో రైతుకు కాంటాలో తేడాలు అనిపించింది. అనుమానంతో సిబ్బందిని నిలదీయగా.... నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటంతో మరో చోట కాంటా వేయించుకోమని చెప్పటంతో చేసేది లేక మండలంలోని ఓ రైస్ మిల్లు వద్ద కాంటా వేయించాడు. మిల్లు వద్ద 26,370 కేజీలు కాంటా వచ్చింది. అంటే రైతుకు 2,930 కేజీలు తేడా వచ్చింది. దీంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేసి వే బ్రిడ్జి నిర్వాహకులు మోసంపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై సంతోష్‌ను వివరణ కోరగా.... ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు.

## ఉల్లాసంగా 'స్మార్ట్‌కిడ్జ్' వన సమారాధన

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల విద్యార్థులు శనివారం అత్యంత ఉల్లాసంగా కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఖమ్మం సమీపంలోని చెరుకూరి వారి మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమం జరిగింది. విద్యార్థుల్లో ఉల్లాసాన్ని నింపింది. నృత్యాలతో వన ప్రాంగణం హోరెత్తగా చిన్నారులు నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రోజంతా వనంలోనే గడిపారు. మ్యాజిక్ కళాకారులు నిర్వహించిన ప్రదర్శన విద్యార్థులను అబ్బురపరిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వనాలు మనం జీవించడానికి ప్రాణవాయువును అందిస్తున్నాయని అందుకే పూర్వీకులు చెట్లను దేవతలుగా భావించి పూజలు నిర్వహించేవారన్నారు. వన సమారాధన స్నేహబంధాన్ని పెంపొందిస్తుందని, ఆచార వ్యవహారాలను కాపాడుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, సిబ్బంది వన సమారాధాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యం

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యం కావాలని ఇండస్ హాస్పిటల్ వైద్యులు రమేష్‌రెడ్డి తెలిపారు. శనివారం మంచికంటి భవన్‌లో సిపిఎం ఖమ్మం టూటౌన్ కమిటీ బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నెలనెలా ఉచిత మెడికల్ బిపి, షుగర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపుకు హాజరైన రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా ఉండడం వల్ల చిన్న వయస్సులోనే పెద్ద పెద్ద అనారోగ్య సమస్యల బారీన పడుతున్నారని ఆయన తెలిపారు. ఒక్కోసారి ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టిన ప్రాణం దక్కదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని డాక్టర్ రమేష్‌రెడ్డి సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని బిపి, షుగర్ తగ్గడానికి ఆయిల్ ఫుడ్, జింక్ ఫుడ్ తగ్గించాలన్నారు. ఆహారం కూడా బాగా నమిలి తినాలని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై. విక్రం తదితరులు ప్రసంగించగా ప్రముఖ వైద్యులు బారవి, జయశ్రీ, వరుణ్, రంజిత్, వెంకటరెడ్డి, వినిల్, దినేష్, అభినయ్ తదితరులు వైద్య సేవలను అందించారు.

# రీల్

## 'నేను రెడీ'కి మిక్కీ జె మేయర్ సంగీతం



నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ఆకట్టుకున్న యంగ్ హీరో హవీష్, సినిమా చూపిస్తా మామా, నేను లోకల్, ధమాకా, మజాకా వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన త్రినాధ రావు నక్కిన కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'నేను రెడీ'. హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి బ్యాన్ప నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. మెలోడీ స్పెషలిస్ట్ మిక్కీ జె మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. మాస్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కిన, మెలోడీ కంపోజర్ మిక్కీ జె మేయర్ కలిసి పని చేస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే విడుదలైన నేను రెడీ అనే టైటిల్ మంచి రెస్పాన్స్‌తో ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది.

## 'వసుదేవసుతం' టైటిల్ సాంగ్ రిలీజ్



మాస్టర్ మహేంద్రన్ హీరోగా బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మాతగా వైకుంఠ్ బోను తెరకెక్కించిన చిత్రం 'వసుదేవసుతం'. రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ సాంగ్‌ను హీరో ఆకాష్ జగన్నాథ్ రిలీజ్ చేశారు. వసుదేవసుతం దేవం' అంటూ సాగే ఈ పాటను ఆకాష్ జగన్నాథ్ విడుదల చేశారు. చైతన్య ప్రసాద్ అందించిన సాహిత్యం, పవన్‌శృతిక సముద్రాల గాత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇక మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరో చార్ట్ బస్టర్ సాంగ్ ఇచ్చినట్టుగా కనిపిస్తోంది. ఈ లిరికల్ వీడియోలో హీరో హీరోయిన్ జంట చూడముచ్చటగా ఉంది. ఊరి వాతావరణం, గుడిలో చిత్రీకరించిన ఈ పాట అందరినీ కట్టి పడేసేలా ఉంది. ఇక తెర అంతా కూడా కలర్ ఫుల్గా కనిపిస్తోంది. కొరియోగ్రాఫీ కూడా ఎంతో చక్కగా కుదిరినట్టు కనిపిస్తోంది.పాటను రిలీజ్ చేసిన అనంతరం ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ.. 'వసుదేవసుతం' మూవీలోని 'వసుదేవసుతం దేవం' అనే పాట చాలా బాగుంది. టీం అంతా వచ్చి నన్ను కలిసింది. ఈ పాటను నేను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. చైతన్య ప్రసాద్ గారి సాహిత్యం, మణిశర్మ గారి సంగీతం బాగుంది. మహేంద్రన్ అద్భుతమైన నటుడు. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

## జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హై లీ యాంటిసిపేటెడ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది' చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మకంగా సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం నుండి ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ , వర్కింగ్ స్టిల్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈరోజు, మేకర్స్ రెండు డిఫరెంట్ పోస్టర్ల ద్వారా అచ్చియ్యమ్మగా జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్లో జాన్వీ కపూర్ అద్భుతంగా కనిపించింది. రస్టిక్ ప్రింటెడ్ చీర, సంప్రదాయ నగలు, సన్నాసెస్తో స్టైలిష్గా మైక్ ముందు ధైర్యంగా నిలబడి ఉన్న ఆమె లుక్ చూసి ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. పోస్టర్ పండుగ వాతావరణాన్ని క్రియేట్ చేసింది. రెండో పోస్టర్ బ్లూ చీరలో జీప్పై నిలబడి, ధైర్యంగా అభివాదం చేస్తూ కనిపిస్తుంది. ఇది ఆమె పాత్రలోని సోషల్ ఇంపాక్ట్, ఆత్మవిశ్వాసాన్ని చక్కగా ప్రజెంట్ చేసింది. ఫియర్స్ అండ్ ఫియర్లెస్ అనే టైటిల్‌కి తగినట్లుగా ఈ పోస్టర్లలో జాన్వీ పూర్తిగా మాసీ లుక్‌తో ఆకట్టుకుంటోంది. శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ ఈ చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు.

పెద్దిలో..



## 'ఛాంపియన్' టీజర్ రిలీజ్



యంంగ్ హీరో రోషన్ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలమ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్గా, క్యారెక్టర్కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. ఇద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి ప్రీఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతంగా రీక్రియేట్ చేశారు.

## సుడిగాలి సుధీర్ షూటింగ్ పూర్తి

జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్‌లో అద్భుతం, వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ గారి నిర్మాణంలో... క్రికెట్ నేపథ్యంలోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా గోట్ మూవీ షూటింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకి చేరుకున్నాయని చంద్రశేఖర్ తెలియజేశారు. త్వరలోనే టీజర్, పాటలు రిలీజ్ చేయనున్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, మొట్ట రాజేంద్రన్, సర్వదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, అడుకులం నరైన్, ఆనందరామరాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని నటిస్తున్నారు.




## 'చిన్ని గుండెలో' పాట విడుదల



రామ్ పోతినేని హీరోగా, భాగ్యశ్రీ భోర్సే హీరోయిన్‌గా నటించిన చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా'. నవంబర్ 28న థియేటర్లలో విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర సూపర్‌సార్‌గా కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. వివేక్ , మెర్విన్ స్వరపరిచిన మొదటి రెండు పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ అయ్యాయి. మేకర్స్ థర్డ్ సింగిల్ 'చిన్ని గుండెలో'ను విడుదల చేశారు. ఒక సినిమాలోని ప్రతి పాటకు ప్రత్యేకమైన కథ ఉంటుంది. రామ్ అద్భుతంగా పాడిన మొదటి పాట ఒక గ్రామం నేపథ్యంలో సెట్ చేయబడిన ప్రేమకథను వివరిస్తుంది. రెండో పాటలో రామ్ తన వాయిస్‌తో అభిమానుల క్రేజ్, ఫ్యాన్ వార్స్, ఫస్ట్ ఫస్ట్ షో ఉత్సాహాన్ని అద్భుతంగా చూపించారు. ఇప్పుడు విడుదలైన మూడో పాట కూడా అంతే మ్యాజికల్‌గా వుంది.


## హరీష్ శంకర్‌కు పార్థిపన్ బహుమతి


తెలుగు సినిమా దర్శకుడు హరీష్ శంకర్‌కు తమిళ నటుడు పార్థిపన్ బహుమతి ఇచ్చారు. పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఉస్తాద్ గబ్బర్ సింగ్ సినిమాలో పార్థిపన్ నటించారు. ఈ సినిమాలో పార్థిపన్ అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. తనకు ఇంతమంచి క్యారెక్టర్ ఇచ్చినందుకు గానూ హరీష్ శంకర్‌పై ఉన్న అభిమానంతో మంచి బహుమతి ఇచ్చారు. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ చివరి రోజున ఈ బహుమతి ఇచ్చారు. కెమెరా, రీల్ ఉన్న బహుమతి అందజేశారు.



# స్టాలిన్ బాబు సేవలు చిరస్మరణీయం

ఆయన నిబద్ధత, క్రమశిక్షణ స్ఫూర్తిదాయకం
ఆత్మీయ నివాళి సభలో పలువురు వ్యక్తులు



**గుంటూరు కలెక్టరేట్ :** కమ్యూనిస్టుగా, విద్యార్థి, యువజనోద్యమ నేతగా, ఆల్ ఇండియా ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ నాయకుడిగా స్టాలిన్ బాబు అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకష్ణ అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు, ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ బొప్పూడి స్టాలిన్ బాబు ఆత్మీయ నివాళి సభ గుంటూరు శ్యామలనగర్‌లోని మెట్టు మల్లారెడ్డి కన్వెన్షన్ హాలులో శనివారం జరిగింది. అవగాహన సంస్థ కార్యదర్శి కొండ శివరామిరెడ్డి అతిథులను వేదిక పైకి ఆహ్వానించగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన రామకష్ణ మాట్లాడుతూ స్టాలిన్ బాబు ఉపన్యాసం సుదీర్ఘంగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. మరికొంతకాలం ఆయన కమ్యూనిస్టు ఉద్యమంలో కొనసాగి ఉంటే సురవరం సుధాకర్ రెడ్డి తర్వాత అంతటి స్థాయికి ఎదిగి ఉండేవారని అన్నారు. విలువలు అనేవే లేకుండాపోతున్న ప్రస్తుత సమాజంలో ఇంతమంది శ్రేయోభిలాషులు, మిత్రులను సంపాదించుకున్న స్టాలిన్ బాబు మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన యుక్త వయస్సులో ఉండగా ఏసి ద్ధాంతం... ఏ విలువలు కోసం పని చేశారో వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ క మ్యూనిజం భావాలు చెరిపివేయడం ఎవ్వరి తరం కాదని, అభ్యుదయ, కమ్యూనిజం భావాలు కలిగిన వారికి స్టాలిన్ బాబు ప్రేరణగా నిలుస్తారని అన్నారు. క్రియాశీల రాజకీయాల నుంచి స్టాలిన్ బాబు రిటైర్ అయి 50 సంవత్సరాలు అయినప్పటికీ నేటికి ఆయన గురించి చెప్పుకోవడం ఆయన వీరోచిత పోరాట మనస్తత్వాన్ని, భావజాలాన్ని తెలియజేస్తోందన్నారు. సిపిఐ తెలంగాణ పార్టీ తరపున స్టాలిన్ బాబుకు నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 'స్టాలిన్' అనే పేరు ఒక స్ఫూర్తి అని, అటువంటి పేరు పెట్టుకున్న స్టాలిన్ బాబు వందలాది మంది ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ కార్యకర్తలు తయారుకావడానికి కారకుడయ్యారని అన్నారు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అనే ఒ క మహత్తర పోరాటంలో స్టాలిన్ బాబు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశా రు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ స్టాలిన్ బాబుది ఆదర్శవంతమైన జీవితమని అన్నారు. గుంటూరు చరిత్రలో ఆయనది కూడా ఒక శకమని తెలిపారు. ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య మాట్లాడుతూ స్టాలిన్ బాబుతో తనకు ఏర్పడిన పరిచయాన్ని వివరించారు. కమ్యూనిస్టు కార్యకర్తలను తయారు చేయడంలో స్టాలిన్ బాబు కషి ఎనలేనిదన్నారు. నేటితరం కమ్యూనిస్టులు ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.

సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్టాలిన్ బాబు పార్టీ పట్ల అంకితభావం కలిగిన నాయకుడని, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్లడంలో విశేష కషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు జంగాల అజయ్ కుమార్, ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ సుంకర రామచంద్ర ప్రసాద్, స్టాలిన్ బాబు సతీమణి మరుధ్వతి, కుటుంబ సభ్యులు మద్దుకూరి శివశంకరరావు, మధుభారతి, నల్లూరి వెంకట సుబ్బయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.











## నివేదికలు పంపండి

(మొదటి పేజీ తరువాయి)

అరవింద్ కుమార్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్‌కు ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టంతో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో ఏ విధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీ మీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సిఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో వివిధ జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సిఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాలని కోరారు. ఎలాంటి అలసత్వం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.

## మానవ హక్కుల ఉల్లంఘనలు ఆపండి

పాక్‌కు భారత్ హితవు

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ వేదికగా పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు ఎదురైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజల బహిరంగ తిరుగుబాటును అక్కడి దళాలు అణచివేస్తున్నాయని, అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనను వెంటనే ఆపాలని భారత్ డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో చర్చ సందర్భంగా భారత్ దౌత్యవేత్త భవిక మంగళానందన్ మాట్లాడుతూ పాక్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పీవోకేలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలుకొనసాగుతున్నాయన్నారు. వీటిని ఆపాలని ఆమె డిమాండ్ చేశారు.






Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com